స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన అగ్రశ్రేణి దినపత్రిక

ఆంధ్రపత్రిక

ANDHRA PATRIKA
Regd H/VJ NO 49
ఉదయం

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

విజయవాడ సోమవారం 28-8-89 సంపుటం:76 సంచిక:148 పుటలు:8 వెల:రు 1 30పైసలు

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & HYDERABAD

ఆనందశై 'శవ' నిలయాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 27. కేండల్ గార్డెన్ స్కూళ్ళు పిల్లలు అడుగునే 'గార్డెన్లు' కావని 'ఆనందాన్ని చంపే' సంస్థలని కర్నాటకకు చెందిన డాక్టర్ శివరామ్ కారంత్ తెలిపారు. ఆయన విద్యా సలహా సంఘం సభ్యుడు పిల్లలు విద్యా సంస్కరణల సుడిగుండంలో చిక్కుకున్నారని ఆయన పేర్కొన్నారు.

పిల్లల అవగాహన చేసుకోగల విద్యనే ప్రవేశపెట్టాలని అంటున్నారు, వారిని 'బుద్ధి సంపన్నులు'గా భావించి, అధికభారాన్ని మోపుతున్నారని కారంత్ అంటున్నారు. పిల్లల భుజాలపై పుస్తకాల భారాన్ని మోపడమేకాక వారి మెదడులో కూడా వారి జ్ఞానానికిమించిన బరువును నింపి బాల్యాన్ని వారికి కాకుండా చేస్తున్నారని శ్రీ కారంత్ విచారం వ్యక్తం చేశారు. ఇంటిదగ్గర అదుకోవడానికి సమయం ఉండదు హోంవర్క్ చేసుకోవడమే పిల్లల పనిగా ఉంది వారి శక్తికి మించి అర్థం కాని విషయాలను నేర్చుకోవాలి బట్టీపట్టడం, దానికి తల్లిదండ్రులు సహాయం కూడా చేయాలి. ఇది నేటి స్కూళ్ళు పిల్లల దుస్థితి అనిచ శ్రీ కారంత్ పేర్కొన్నారు. అసక్తి లేని విద్యనభ్యసించే తీ అనర్థాలు అని ఆయన విద్యా విధానాన్ని తిప్పివేయాలని.

డిటిటి అంటే ఏమిటి అని అడిగితే పిల్లలు ఏం చెప్తారు? అది వారి వయస్సుకు తగిన ప్రశ్నేనా అని ఆయన ప్రశ్నించారు. అందుకే పిల్లలకు సులభంగా అర్థమయ్యే విద్యనే ప్రవేశపెట్టాలి అని శ్రీ కారంత్ కోరారు.

తెలుగుదేశంప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసి చూడండి!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

కర్నూలు, ఆగస్టు 27 రాష్ట్రాన్ని పాలించే హక్కు తెలుగుదేశం ప్రభుత్వానికి లేదని, రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ మహబూబ్‌నగర్‌లో అన్నారనీ, హక్కు లేకుంటే తమ ప్రభుత్వంపై చర్య తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీ నారా చంద్రబాబునాయుడు సవాలు విసిరారు.

ఆదివారం ఉదయం ఇక్కడ జరిగిన పత్రికావిలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పై విధంగా అన్నారు ఈ సమావేశంలో బి.జె.పి. నాయకుడు శ్రీ వెంకయ్యనాయుడు, తెలుగుదేశం నాయకుడు శ్రీ అయ్యపురెడ్డి, శ్రీ మాధవరెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్రప్రభుత్వాన్ని రద్దు పరగొట్టేందుకు కేంద్రం కుట్ర పన్నుతున్నదని ఆయన ఆరోపించారు పాలించే హక్కు లేనిపక్షంలో దమ్ముంటే, ధైర్యముంటే తమ ప్రభుత్వంపై ఎందుకు చర్య తీసుకోకూడదని ఆయన అన్నారు

రాష్ట్రప్రభుత్వాన్ని రద్దు చేయాలని ప్రజలు డిమాండ్ చేయలేదని, కేవలం ఢిల్లీ వత్తిడి మాత్రమేనని శ్రీ నాయుడు అన్నారు ఏ ప్రజలు చెప్పారని ఆయన ప్రశ్నించారు.

మహబూబ్‌నగర్‌లో రాజీవ్ సభకంటే మా సభకు రెండింతల జనం వచ్చారని, దీనికి మదన్‌మోహన్ ఏమి జవాబు చెబుతారని ఆయన ప్రశ్నించారు

పంజాబ్, బీహార్, ఉత్తరప్రదేశ్, జమ్మూకాశ్మీర్‌లలో క్షీణించిన శాంతి భద్రతల గురించి ఏమిటని ఆయన ప్రశ్నించారు శ్రీ ఆర్ కె ధావన్‌కు క్యాబినెట్ సెక్రటరీ పోదా యివ్వడంలో అంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు.

ప్రధానమంత్రి ఇంట్లో హత్య జరిగి అయిదు సంవత్సరాలు గడచినా ఏం చర్య తీసుకున్నారని ఆయన ప్రశ్నించారు. నక్సలైట్ల సమస్య దేశానికి సంబంధించిన సమస్య అని శ్రీ నాయుడు అంటూ, అన్ని రాష్ట్రాలు కలిసి పరిష్కరించుకోవాలని అన్నారు ఈ సమస్య పరిష్కారానికి టి.డి.పి

ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నదని ఆయన చెప్పారు

శ్రీ వి పి సింగ్ కుమారుడు శ్రీ అజయ్ సింగ్‌కు విదేశాలలో ఖాతాలు ఉన్నాయనే ఆరోపణలపై చర్య తీసుకోవాలని శ్రీ చంద్రబాబునాయుడు ప్రధానిపై సవాల్ చేశారు. చర్య తీసుకోకపోతే అది కేవలం బోగస్ అని అర్థమవుతుందని ఆయన అన్నారు

మిత్రపక్షాలపై బురద చల్లేందుకే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆయన అరోపించారు శ్రీ ఎన్ టి ఆర్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసేందుకు కోటి సంతకాలు సేకరించినట్లు శ్రీ మదన్ మోహన్ చెప్పడాన్ని బి జె పి. నాయకుడు శ్రీ ఎం. వెంకయ్యనాయుడు అవహేళనం చేశారు కర్నూలు జిల్లాలో ఎవరు ఈ సంతకాలను సేకరిస్తారని ఆయన ప్రశ్నించారు. హైదరాబాద్‌లో ఒక హోటల్‌లో కూర్చుని కాళ్ళగోటితోను, చేతిగోళ్ళతోను, ముక్కుతోను, వెదవులతోను, నోటితోను వెయ్యి సంతకాలు సృష్టించగలని శ్రీ వెంకయ్యనాయుడు అవహేళన చేశారు

అవినీతి కేంద్ర ప్రభుత్వానికి ప్రజలకు జరుగుతున్న పోరాటమే బోఫోర్స్ సమస్య అని మాజీ పార్లమెంటు సభ్యుడు శ్రీ అయ్యపురెడ్డి అన్నారు బోఫోర్స్ కుంభకోణంలో శ్రీ రాజీవ్‌కు 64 కోట్లు ముట్టాయని ఆయన ఆరోపించారు. నాణ్యతగల ఆస్ట్రియా, ఫ్రెంచి తుపాకులను వదిలి, నాసిరకమైన తుపాకులను ఇచ్చి వీరజవానుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆయన అన్నారు

రాష్ట్రంలో అభివృద్ధి చురుకుగా సాగుతున్నదని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అశోక గజపతిరాజు పేర్కొన్నారు

నాన్‌మడోల్ (ఫెడరేటెడ్ స్టేట్స్ ఆఫ్ మైక్రోనేషియా), ఆగస్టు 27: నాన్‌మడోల్ నగరానికి పెద్ద శవమే ఉందని అంటున్నారు. అక్కడి ద్వీపవాసులు శతాబ్దాల వయస్సు ఉన్న ఈ నగరం పాడుబడిపోయి, రహస్యాలు దాచుకున్న ప్రాంతంగా కన్పిస్తున్నది. దానిని స్వర్గ అళాతంగా పిలుస్తున్నారు.

ఇంతకూ శవమేమిటంటే ఎవరూ ఒక్కరాత్రి కూడా అక్కడ ఉండలేరట. వందేళ్ళ క్రితం ఒక జర్మన్ గవర్నర్ ఒకరాత్రి ఈ నగరంలో బస చేశాడని పోన్‌పై టూరిజం అధికారి శ్రీ బెర్నిస్ చెప్పారు. ఫెడరేటెడ్ స్టేట్స్ ఆఫ్ మైక్రోనేషియాలోని నాలుగు రాష్ట్రాల్లో పోన్‌పై ఒకటి. జర్మన్ గవర్నర్ విచిత్రంగా మరణించి ఉండడం మర్నాడు కనుగొన్నారని శ్రీ బెర్నిస్ చెప్పారు.

హవాయికి 5000 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ మారుమూల ద్వీపానికి నాన్‌మడోల్ పెద్ద టూరిస్ట్ కేంద్రం. నాన్‌మడోల్ గురించి

శాపగ్రస్త నగరం

అక్కడి ప్రజల్లో కొద్ది మందికే తెలుసు. పసిఫిక్ ద్వీపాల్లో రాతియుగం లేదు. అయితే నాన్‌మడోల్‌లో రాళ్ళతో నిర్మించిన గోడలు ఉన్నాయి. వీటిని వేరే ద్వీపాలనుండి పడవల్లో తెచ్చి ఉండవచ్చని పురాతత్వ శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. అయితే వీటిని ఎలా శేవగలిగారనేది అంతుపట్టని రహస్యంగా ఉంది. పోన్‌పై రాజధానికి 24 కిలోమీటర్ల దురంలో నాన్‌మడోల్ ఉంది. అక్కడి భాషలో నాన్‌మడోల్ అంటే రెండు ప్రదేశాలమధ్య అని అర్థం. నిర్జనంగా ఉండే నాన్‌మడోల్‌లో సమాధులు, పెద్ద పెద్ద రాళ్ళతో గోడలు నిర్మించిన కట్టడాలు ఉన్నాయి.

అక్కడ నాగరికత బాగా అభివృద్ధి చెందినదిగా శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఈ నగరంలో సుమారు వెయ్యిమందిదాకా నివశించి ఉండవచ్చని, అంచనా వేస్తున్నారు. ఇది 18వ శతాబ్దంలో నిర్జనంగా మారి ఉండవచ్చని అనుకుంటున్నారు. కారణాలు మాత్రం అంతుచిక్కడంలేదు. అయితే ఒక కథ మాత్రం ప్రచారంలో ఉంది. నాన్‌మడోల్‌ను మాంత్రికులు నిర్మించారని, వాళ్లు ఆకాశంలోకి ఎగిరిపోవడంతో అది నిర్మానుష్యంగా మారిందని చెపుతారు.

ఇక ఈ మాయా నగరంపై వివాదం కూడా వచ్చింది. పోన్‌పై స్థానిక నాయకుడు ఈ నగరం తనదని, అంటుంటే ప్రభుత్వం తనదని అంటోంది. ఇది ప్రజల ఆస్తి అని, స్థానిక నాయకుడు తనదనడం తమ సాంప్రదాయాలకు వ్యతిరేకమని టూరిజం అధికారి చెప్పారు.

సేనకుపిరికిమందుపోసే ఎన్టీఆర్ జాతివ్యతిరేకి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 27 : ముఖ్యమంత్రి శ్రీఎన్.టి. రామారావు "జాతివ్యతిరేకి"అని పి.సి.సి (ఐ) అధ్యక్షులు డాక్టర్ మర్రి చెన్నారెడ్డి అభివర్ణించారు.

గాంధీభవన్‌లో ఆదివారం నాడు రాష్ట్ర విద్యార్థి సంఘం (ఎన్.ఎస్.యు.ఐ.) కార్యవర్గ సమావేశాన్ని డాక్టర్ చెన్నారెడ్డి ప్రారంభిస్తూ పైవిధంగా అన్నారు

స్వాతంత్ర్య దినోత్సవం నాడు పరేడ్ గ్రౌండ్స్‌లో ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి రామారావు చేసిన ప్రసంగం దేశ సమగ్రత, సమైక్యతలను విచ్ఛిత్తి చేసే విధంగా ఉన్నదని, అటువంటి ప్రసంగాలను పదే పదే చేస్తూంటే శ్రీ ఎన్ టి ఆర్ ను 'జాతి వ్యతిరేక' అని అనుకోవలసివుంటుందని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ ఎన్ టి రామారావు ఒకసారి ఆ విధంగా అంటే యాదృచ్ఛికంగా అనుకోవచ్చు పదే పదే ఆ విధంగా ప్రసంగించడం మాత్రం ఉద్దేశపూర్వకంగా చేస్తున్న పని మాత్రమేనని ఆయన అన్నారు.

గతంలో శ్రీ ఎన్.టి ఆర్. స్వర్ణదేవాలయంలో సైనిక చర్యను వ్యతిరేకించారు. ఇప్పుడు సైనికులలో బూఆత్మస్థైర్యం దెబ్బతినే విధంగా మాట్లాడటం జాతి వ్యతిరేక చర్యకాక మరేమిటని ఆయన ప్రశ్నించారు

రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభు

త్వాన్ని బర్తరఫ్ చేయాలని రాష్ట్రపతికి సమర్పించనున్న కోటి సంతకాల వినతిపత్రం ముఖ్యమంత్రి శ్రీ ఎన్ టి రామారావుకు, ఆయన ప్రభుత్వానికి రాజకీయ పెచ్చరికకు నాంది మాత్రమేనని, ముందుంది ముసళ్ల పండుగ అని ఆయన అన్నారు.

కాంగ్రెస్ (ఐ) పార్టీ కోటి సంతకాల సేకరణ ఉద్యమంతో చేతులు ముడుచుకుని కూర్చోదని ఆ తరువాత కూడా తన ఉద్యమ కార్యక్రమాలను కొనసాగిస్తుందని, ఈ ఉద్యమాల రథ చక్రాలక్రింద తెలుగుదేశం ప్రభుత్వం నలిగిపోవడం ఖాయమని డాక్టర్ చెన్నారెడ్డి అన్నారు.

తెలుగుదేశం ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని ప్రజాభీష్టం మేరకు కాంగ్రెస్ (ఐ) పార్టీ చేపట్టిన సంతకాల ఉద్యమం కాంగ్రెస్ (ఐ) పార్టీ దాని అనుబంధ సంస్థలు ఒక సవాలుగా తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.రామారావుకు ప్రజాస్వామ్యంపైన నమ్మకం లేదని తన ఇంట్లోకూర్చుని విధానాలను రూపొందించడం, నిర్ణయాలు తీసుకోవడం జరుగుతోందని, మెజారిటీ ఉన్నదని శ్రీ ఎన్.టి ఆర్. రాజ్యం చేస్తారని అనుకుంటే పొరపాటే అవుతుందని ఆయన అన్నారు.

ప్రతిపక్షాలు ఈనెల 30 వ తేదీన తలపెట్టిన సర్కారీ బంద్‌కు వ్యతిరేకంగా జిల్లాల్లో ఎన్.ఎస్.యు.ఐ., జిల్లా కాంగ్రెస్ (ఐ) కమిటీలు, యువజన కాంగ్రెస్ (ఐ) సంయుక్తంగా బహిరంగ సభలను నిర్వహించి ప్రజలను చైతన్యవంతులను చేయవలసిందిగా డాక్టర్ చెన్నారెడ్డి విజ్ఞప్తి చేశారు.

ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.ఆర్. ప్రసంగాలకు వ్యతిరేకంగా రాష్ట్ర ఎన్.ఎస్.యు.ఐ వచ్చే నెల 18వ తేదీన తలపెట్టిన విద్యార్థుల ఊరేగింపును కాంగ్రెస్ (ఐ) దాని అనుబంధ సంస్థలు మద్దతు నిస్తాయని ఆయన తెలిపారు

శ్రీ ఎన్.టి.ఆర్. తిడుతున్నాడని మనం తిడుతుంటే ప్రజలు చప్పట్లు కొడుతున్నారు. ఈ తిట్ల పంచాంగం అసత్యంగా ఉంది కనుక మానుకోవాలని ఆయన అన్నారు.

ఈనాడు విద్యా ప్రమాణాలు పడిపోతున్నాయని, విశ్వవిద్యాలయాల న్యాయం ప్రతివత్తి మంటగలిసే విధంగా విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులు తెలుగుదేశం పార్టీకి లొంగిపోతున్నారని ఆయన అన్నారు.

పి.సి.సి.(ఐ) ప్రధాన కార్యదర్శి శ్రీ పి. మల్లికార్జున మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియచెప్పాలని అన్నారు.

రాష్ట్ర ఎన్.ఎస్.యు.ఐ. అధ్య

(మిగతా 8వ పేజీలో)

రాజీవ్ జీ, ప్రజలవద్దకు వెళ్ళాలంరండి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 27 · 'అవినీతిచక్రవర్తిగా', 'లంచాలరాజుగా' ఘనకీర్తి సంపాదించుకుని దేశాన్నివిలిన మరే యితర ప్రధాని యిరుక్కోనంతటి కుంభకోణాల ఊబిలో కూరుకుపోయిన శ్రీ రాజీవ్‌గాంధీకి నిజంగానే దమ్ముంటే పార్లమెంట్‌ను రద్దుచేసి ప్రజల తీర్పు కోసం తక్షణం ఎన్నికలు నిర్వహించమని డిమాండ్ చేస్తూ జంటనగరాల మిత్రపక్షాల నాయకులు ఆదివారం నాటి విలేఖరుల సమావేశంలో ప్రధానికి సవాల్ విసిరారు

ప్రధాని వైఖరికి నిరసనగా దేశవ్యాప్తంగా ఈ నెల 30వ తేదీన ప్రతిపక్షాలవారు నిర్వహించనున్న 'భారత్ బంద్'ను ఏదో ఒక రకంగా భగ్నం చేయాలని కాంగ్రెస్ నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారనీ అవసరమైతే హింసాత్మక కార్యకలాపాలకు కూడా వెనుకాడరని మిత్రపక్షాల నాయకులు పేర్కొన్నారు

భారతీయ జనతాపార్టీకి చెందిన శాసనసభ్యుడు శ్రీ బద్దం బాల్ రెడ్డి, డాక్టర్ కె కృష్ణజ్, జనతాదల్‌కు చెందిన ఎమ్.ఎల్.ఎ. శ్రీ నాయిని నరసింహారెడ్డి, శ్రీ ఆనంద సూర్యలు విలేఖరుల సమావేశంలో పాల్గొన్నారు కాగా అధికార తెలుగుదేశం పార్టీకి చెందిన డాక్టర్ బి. ప్రతాప్‌రెడ్డి, శ్రీ గుంటి కృష్ణ, తెలుగుదేశం కార్యక్రమం వల్ల ఈ సమావేశంలో పాల్గొన లేకపోయారని శ్రీ నాయిని నరశింహారెడ్డి తెలిపారు

జనార్దన్ ఇక అపు

'భారత్ బంద్'నాడు కార్మికులు 'బంద్' పాటించవద్దంటూ కాంగ్రెస్ శాసనసభ్యుడు శ్రీ పి. జనార్దనరెడ్డి చెదిరిస్తూ పిలుపునిస్తున్నారనీ, ఇది కాంగ్రెస్ కుట్రలో ఒక భాగమనీ, వారి దిగజారుడు తనానికి నిదర్శనమనీ మిత్రపక్షాల నాయకులన్నారు

భారతీయ జనతాపార్టీ నాయకుడు శ్రీ బద్దం బాల్ రెడ్డి మాట్లాడుతూ బంద్‌ను ఏదో విధంగా భగ్నం చేయాలని కేంద్రం నుండి జిల్లా స్థాయి వరకు కూడా కాంగ్రెస్ వారు కుయుక్తులు పన్నుతున్నారని ఆరోపించారు

కాగా జంటనగరాలలోని అన్ని నియోజకవర్గాలలో తాము పర్యటించి విద్యార్థి, కార్మిక, కర్షక, ఉద్యోగ,వ్యాపారులను కలుసుకొని బంద్ గురించి చెబితే వారంతా బంద్ పాటించేందుకు తమ సుముఖతను వ్యక్తం చేశారన్నారు బంద్ రోజున రాష్ట్రంలో అన్నింటినీ స్తంభింప జేస్తామన్నారు. విమానాలు, రైళ్ళు, బస్సులు ప్రైవేటు వాహనాలను ఇచ్చితంగా స్తంభింపజేస్తామన్నారు. ఆ రోజున మాత్రం ప్రయాణం చేయవలసి వున్న ప్రజలు తమ ప్రయాణాలను దయచేసి రద్దు చేసుకోవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

జనతాదల్ ఎమ్.ఎల్.ఎ. శ్రీ నాయిని నరసింహారెడ్డి మాట్లాడుతూ చరిత్రాత్మకమైన బంద్‌పిలుపును జంటనగర వాసులంతా పాటించవలసిందిగా కోరారు. బంద్ పిలుపు విని కాంగ్రెస్ ఇప్పటికే 'ఇంగు' తిన్నదనీ, 29వ తేదీ రాత్రి ఆయా కార్యాలయాలలో వున్న ఉద్యోగులకు సకల సదుపాయాలు సమకూరుస్తామనీ, నూరు రూపాయలు అదనపు భత్యం చెల్లిస్తామనీ లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని చెబుతూ కేంద్రం ఉద్యోగులను బెదిరిస్తుందని అన్నారు

అత్యున్నతస్థానంలోవున్న ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ అవినీతికి ఒడిగట్టడంవల్ల తాము నిరసనగా బంద్ చేస్తున్నామనీ, అయితే ప్రతిపక్షాల ప్రధాన డిమాండ్ శ్రీ రాజీవ్ రాజీనామా మాత్రమేననీ, మిగతా కేంద్ర ప్రభుత్వాన్ని తాము వైదొలగమనటం లేదని అన్నారు. కావాలంటే ఆయన తన నిజాయితీని నిరూపించుకోవాలంటేవున్నికలు పెట్టుమనండి అని వ్యాఖ్యానించారు.

నిజానికి కాంగ్రెస్ వారే బంద్ గురించి దీవులో తిరుగుతూ మాకు అభండమైన ప్రచారం యిస్తున్నారు ఒక ప్రక్క దూరదర్శన్‌లో బంద్ వల్ల నష్టాలు యివి అంటూ చూపెడుతున్నారు. అందుకు కాంగ్రెస్‌కు మా థాంక్స్ అని ఆయన ఎద్దేవా చేశారు. శ్రీ జనార్దనరెడ్డి ఈ బంద్‌ను ప్రభుత్వ బంద్‌గా అభివర్ణించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.

బంద్ రోజున కుటిల వరులైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు హింసను తేవాలని చూస్తున్నారనీ, మనలను రెచ్చగొట్టే తగాదాలకు దారితీసే మార్గాల కోసం అన్వేషిస్తున్నారనీ, అయితే మిత్రపక్షాల వారంతా ఓర్పు, సహనంతో శాంతియుతంగా బంద్‌ను నిర్వహించాలని కోరారు.

ప్రజలకు మేలు లోక్ అదాలత్

న్యూఢిల్లీ, ఆగస్టు 27. సాంఘిక, పారిశ్రామిక సామరస్యతను పెంపొందించడంలో లోక్ అదాలత్‌లు ప్రముఖమైన పాత్ర వహించగలవని సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ ఇ.ఎస్ వెంకట్రామయ్య అన్నారు దేశంలోని కోర్టులలో పెండింగ్ కేసుల సమస్యను సమర్థవంతంగా లోక్‌అదాలత్ పరిష్కరించగలదని ఆయన అభిప్రాయపడ్డారు

సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన తొలి లోక్ అదాలత్‌పై తాను నవంబర్ 19న సమీక్షించి, ఈ ప్రజాకోర్టులను క్రమపద్ధతిలో నిర్వహించడానికి ఒక కార్యక్రమాన్ని రూపొందిస్తానని యు ఎస్ ఐ విలేఖరికి ఇక్కడ ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో శ్రీ వెంకట్రామయ్య అన్నారు

లోక్‌అదాలత్‌ను ఆయన మహాభారత్ గాథలోని శ్రీకృష్ణుడి సంధిగా అభివర్ణించారు దీనివల్ల సంబంధిత పార్టీలు సామరస్యంగా వ్రతిస్పందించని పక్షంలో విజ్ఞులు, పూజ్యులుగా వారు పరాజయపడవలసివుంటుందని ఆయన అన్నారు లోక్‌అదాలత్‌లలో పరిష్కరించగలిగే కేసులను గుర్తించవలసిందిగా పలువురు సుప్రీంకోర్టు న్యాయవాదులకు తాను లేఖలు వ్రాశానని ఆయన పేర్కొన్నారు

ప్రభుత్వ రంగ సంస్థలపై సుప్రీంకోర్టులో తరువాతి లోక్‌అదాలత్ నిర్వహించాలని తాను యోచిస్తున్నట్లు ఆయన వెల్లడించారు ప్రస్తుతం పారిశ్రామిక, పాలనా ట్రిబ్యునల్స్ ముందు పెండింగ్‌లో ఉన్న కేసులలో కనీసం 50 శాతం కేసులు ఒక ఏడాది లోగా పరిష్కరించవలసిందిగా తాను ముఖ్యమంత్రులు, గవర్నర్లు, లెఫ్టినెంట్ గవర్నర్లందరికీ ఇంతకు ముందే లేఖలు వ్రాశానని ఆయన చెప్పారు గత ఏడెనిమిదేళ్లుగా ఈట్రిబ్యునళ్ల ముందు వలు కేసులు పెండింగ్‌లో ఉన్నాయని ఆయన చెప్పారు ప్రమాదాలకు సంబంధించిన కేసులు సహితం అన్నేళ్లుగా సాగుతున్నాయన్నారు

లోక్‌అదాలత్‌ల ద్వారా ఆ కేసులన్నీ సామరస్యంగా పరిష్కరింపబడవచ్చునని ఆయన అన్నారు పోరాడుకోవడం చెడ్డతనం, వివాదం పరిష్కరించుకోనడానికి లభించిన అవకాశం వినియోగించుకోనకపోవడం కూడా ఘోరం అని ఆయన అన్నారు

రాష్ట్రపతి హైదరాబాద్ పయనం

తిరువతి, ఆగస్టు 27 . తిరువతిలో ఒకరోజు గడిపిన అనంతరం రాష్ట్రపతి శ్రీ ఆర్ వెంకట్రామన్, ఆయన సతీమణి శ్రీమతి జానకి వెంకట్రామన్ ఆదివారం మధ్యాహ్నం హైదరాబాద్ వెళ్ళారు వీరు ప్రైవేటు విమానంలో భాగ్యనగరానికి వెళ్ళారు

ఆదివారం ఉదయం రాష్ట్రపతి ఆయన సతీమణి తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించి, పూజలు నిర్వహించారు వారు నేచురల్ ఆర్ట్స్ 'శివాతారణాన్ని' చూశారు

కేంద్రప్రభుత్వం కుటిల పన్నాగం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 27 . ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏదో ఒక వంకతో కుట్రపన్ని కూల్చి వెయ్యాలని కేంద్రం కుటిల పన్నాగాలు పన్నుతోందనీ, విజ్ఞులైన ప్రజలు, పార్టీ కార్యకర్తలు, అప్రమత్తులై వుండాలనీ, అటవీ, పశు సంవర్ధక, పాడిపరిశ్రమలశాఖ మంత్రి శ్రీ కొమ్మారెడ్డి సురేంద్రరెడ్డి విజ్ఞప్తి చేశారు

చర్లపల్లి ప్రాంతంలోని భారతి నగర్ కాలనీలో వీధి దీపాలను ప్రారంభించిన సందర్భంగా ఏర్పాటు చేసిన ఒక బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు దేశ ప్రజల సంక్షేమం కోసం రూపొందించిన 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమాలను పక్కకు పెట్టి ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి రామారావు

రైలుమార్గం ప్రేల్చివేత

చండీగఢ్, ఆగస్టు 27 పంజాబ్‌లో శనివారం రాత్రి కొంతమేర రైలుమార్గాన్ని ఉగ్రవాదులు ప్రేల్చివేశారు ఇద్దరు ఉగ్రవాదులను పోలీసులు నిర్బంధించారు

అమృత్‌సర్ జిల్లాలోని బూచారాణీ గ్రామం సమీపంలో ఉగ్రవాదులు బాంబు పేలడంతో రైలు మార్గం దెబ్బతిన్నది రాత్రిపూట రైళ్లు నడవరాదని ప్రాంతపుటీ ఏమీ జరగలేదని పోలీసులను ఉటంకిస్తూ అమృతసర్ నుంచి అందిన వార్త తెలుపుతున్నది

వున్ను ఆంధ్ర రాష్ట్రం వర్యటించిన పుడ్లలా తిట్టడమే ఏక సూత్ర కార్యక్రమంగా పెట్టుకున్నారనీ, ఇది దురదృష్టకరమైన సంఘటన అని మంత్రి పేర్కొన్నారు

వరదల వెల్లువలో రాష్ట్రంలోని ప్రజలు నతమతమవుతుంటే, వందలాది కోట్ల రూపాయల నష్టాన్ని పూడ్చలేక రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బంది పడుతుంటే ఇవేమీ పట్టని ప్రధాని శ్రీ రాజీవ్ రాజకీయ మీటింగులు పెట్టుకొని ముఖ్యమంత్రిపై లేనిపోని అభాండాలు వేసి వెళ్ళారని విమర్శించారు

కీలకమైన దేశ రక్షణకు సంబంధించిన తుపాకుల కొనుగోళ్ళ వ్యవహారంలో లంచాలు గుండిన 'బోఫోర్స్ గాంధీ' వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు

'కాగ్' నివేదిక ఆధారంగానైనా ప్రధాని రాజీనామా చేయాల్సి వుందన్నారు ప్రజల చేత ఎన్నుకోబడిన లోక్‌సభ సభ్యులు 'దొంగ ప్రధాని' మొహం చూడలేక త్యాగబుద్ధితో తమ పదవులకు రాజీనామా చేశారని ఆయన వ్యాఖ్యానించారు.

రాష్ట్రంలోశాంతిభద్రతలు క్షీణించాయంటూ కాంగ్రెస్‌వారు ప్రధాని కూడా పదవిచే ఆరడం ఎంతటి సిగ్గుమాలిన మాట అని ఆయన అన్నారు.

ప్రజాస్వామ్య పరిక్షణ కోసం ఆగస్టు 30వ తేదీన దేశ వ్యాప్తంగా ప్రతిపక్షాలు నిర్వహించనున్న భారత్ బంద్‌ను పెద్ద ఎత్తున జయ ప్రదం చేయాలని ఆయన కార్యకర్తలను కోరారు.

వివాహ వేడుకలో విషాదతాండవం
ఐదుగురు దుర్మరణం

బందరు, ఆగస్టు 27 (నవ వార్త): వివాహానంతరం ఎంతో ఆనందంతో జరిగే "శోభనం" రోజున ఇక్కడ విషాదాంతం ఏర్పడింది.

24న బందరులో వివాహం జరుపుకొని విజయవాడలో వరుని ఇంట మూడు నిద్రలు జరిపి, సత్యనారాయణవ్రతం చేసుకొని ఆర్.టి.సి.బస్సులో ఇక్కడకు వచ్చి సిటీబస్సు ఎక్కి చిలకలపూడిలో దిగి, ఇంటికి వెళ్లేందుకు రోడ్డు దాటుతూండగా మరో సిటీ బస్సు వేగంగా వచ్చి ఆగిన బస్సును ఢీకొని, ఆ తరువాత వెంట్లో బృందం మీదుగా దూసుకొనిపోవడంతో వరుడు నవ ఐదుగురు అక్కడికక్కడే చనిపోయారు. ఈ దృశ్యం చూసే వారిని కలచివేసింది. రెండు వాహనాల త్రివువర్లు పారిపోయారు.

చనిపోయిన వారి పేర్లు పట్నాల రత్నచారి (వరుడు) పట్నాల చిట్టిబాబు (38), హేమలత (ఏడాది పాప) ఆ పాపతల్లి వి. నరోజ (25) కోటేశ్వరరావు అనే మరో యువకుడు.గాయపడినవారిలో ఒకడిని ఇక్కడ అనువత్రిలో చేర్చారు. ఆ దారిన వెళ్లే వారు వెంట్లో కుమార్తెను వెనక్కులాగడంతో ఆమె రక్షింపబడింది.

డి.ఎస్.పి. శ్రీ కె. చంచయ్య, ఇన్‌స్పెక్టర్ ఎం. రామారావు వచ్చి దర్యాప్తు ప్రారంభించారు.

సిటీబస్సులు ఒకదానికంటే మరొకటి ముందు పోవాలన్న ఉద్దేశ్యంతో వేగంగా వెళ్లడంవలన ఈ దురంటన జరిగిందని చెబుతున్నారు.

ఆర్టీసీయాజమాన్యం 'మోసం'

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 27 అప్రజాస్వామిక విధానాలను అవలంభించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఇక్కమంది ఉద్యోగుల భవిష్యత్తు నిర్ణయించే ఒప్పందంలోని విషయాలను అతి రహస్యంగా ఉంచిందనీ, యాజమాన్యం ఇటీవల ఆమోదించిన తప్పుడు తడకల 1989 సవరించిన వేతన స్కేళ్లు కార్మికుల తడిగొంతులు కోసేవిధంగా వుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్యాలయ సిబ్బంది రాష్ట్ర సమావేశం తీవ్రంగా విమర్శించింది

ఈ సందర్భంగా నేడిక్కడ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్రం నలుమూలల నుండి వలు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు

వేతనాల సవరణ సిఫారసులపై మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ పూర్తిగా వైఫల్యంచెందిందనీ,సవరించిన వేతన స్కేళ్లు సంస్థ వర్గానికి తీరని ద్రోహం చేసే విధంగా వున్నాయని సమావేశం విమర్శించింది

ఒక క్రమపద్ధతి లేకుండా ఇష్టానుసారం కొన్ని వర్గాలకు స్కేళ్లు పెంచటం, మరికొన్ని వర్గాలకు తగ్గించారనీ, జూనియర్ క్లర్క్ గ్రేడును నామమాత్రంగా ఎల్ డి సి గ

బంద్ నాడు రాజ్యాంగ విధుల నిర్వహణ

నాలుగురాష్ట్రాల నాన్-కాంగ్రెసు ముఖ్యమంత్రుల నిర్ణయం

మద్రాసు, ఆగస్టు 27 భారత్ బంద్ రోజున తమ రాజ్యాంగ విధులను నిర్వహించాలని నాలుగు రాష్ట్రాల కాంగ్రెస్ (ఐ) యేతర ముఖ్యమంత్రులు తీర్మానం నిర్ణయం తీసుకున్నారు.

నలుగురు ముఖ్యమంత్రుల తరిపున సంయుక్త పత్రికా గోష్ఠిలో ఈ నిర్ణయాన్ని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ యం కరుణానిధి ప్రకటించారు. శాంతి, భద్రతలను కాపాడతామని, ఆస్తులకు, ప్రాణాలకు రక్షణ కల్పించగలమని వారు అన్నారు

ఈ సమావేశంలో శ్రీయుతులు జ్యోతిబాసు (పశ్చిమ బెంగాల్), యన్ టి. రామారావు (ఆంధ్రప్రదేశ్), దేవీలాల్ (హర్యానా), కరుణానిధి (తమిళనాడు)లు పాల్గొన్నారు

పత్రికా గోష్ఠిలో నేషనల్ ఫ్రంట్ కన్వీనర్ శ్రీ వి పి సింగ్, కర్నాటక మాజీ ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణ హెగ్డే, న్యాయవాది శ్రీ రాంజెఠ్మలానీలు కూడా పాల్గొన్నారు

ఈ రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు తెరిచి వుంటాయని, అయితే అవి ఏని చేయటం సిబ్బంది పోజరుపై ఆధారపడి వుంటుందని శ్రీ కరుణానిధి తెలియజేశారు

హింసను రెచ్చగొట్టే లక్ష్యంతో ఎలక్ట్రానిక్ (టివి) ప్రచార సాధనాల ద్వారా దుష్ప్రచారం జరిగిపోతే రీతిలో ప్రచారం చేస్తున్నారని ఆయన అన్నారు. తమిళనాడులో శాంతి, భద్రతల సమస్యను సృష్టించేందుకు గాను హింసాకాండను రెచ్చగొట్టే పథకం తయారైనట్లు తనకు సమాచారం అందిందని శ్రీ కరుణానిధి ఆరోపించారు

శాంతి, భద్రతలను కాపాడవలసిన బాధ్యత ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలపై వున్నదని, తప్పకుండా ఆ బాధ్యతను నెరవేర్చగలమని శ్రీ కరుణానిధి అన్నారు

తమిళనాడులో ప్రభుత్వరంగ బస్సులను నడుపుతారా అని ప్రశ్నించగా బంద్‌లో పాల్గొంటామని అత్యధిక యూనియన్లు ప్రకటించాయని శ్రీ కరుణానిధి తెలిపారు విధులకు హాజరయ్యే ఉద్యోగుల సంఖ్యపైన బస్సులు నడపటం ఆధారపడి వుంటుందని చెప్పారు

బంద్‌ల నిర్వహణ కొత్త విషయమేమీకాదని ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ (ఐ) కూడా బంద్‌ను పాటించిందని చెప్పారు. ఆ సందర్భంగా ఎవరికి వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం బెదిరింపులకు పాల్పడలేదన్నారు

కేంద్ర ప్రభుత్వ పంపిస్తున్న సర్క్యులర్ చూస్తే కేంద్ర ప్రభుత్వం యొక్క భయం స్పష్టమవుతున్నదని శ్రీ జ్యోతిబాసు అన్నారు బంద్‌లో పాల్గొనేందుకు సిద్ధమైన కార్యాలయాల వాచ్‌మెన్‌ల నుండి తాళాలు కూడ తీసివేసుకోవాలని తన ప్రభుత్వాన్ని కేంద్ర ప్రభుత్వ అధికారులు కోరారని శ్రీ బాసు చెప్పారు

ప్రతి పక్షనాయకులపై చేస్తున్న ఆరోపణలను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ యన్ టి రామారావు ప్రస్తావిస్తూ ఎటువంటి దర్యాప్తునైన ఎదుర్కొనేందుకు సిద్ధంగా వున్నామని అన్నారు

బంద్ విషయం ప్రస్తావిస్తూ వివిధ రాజకీయ పార్టీలు బంద్‌ను నిర్వహిస్తున్నాయని దీనిపై కాంగ్రెస్ (ఐ)యేతర రాష్ట్ర ప్రభుత్వాల విషయంలో కాంగ్రెస్ ఆందోళన చెందవలసిన అవసరం లేదని శ్రీ రామారావు అన్నారు రాష్ట్రాల హక్కులను కేంద్రం హరిస్తే సహించేది లేదని హెచ్చరించారు

ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్య సూత్రాలపైనా ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 'బంధి' చేశారని, ఆ 'బంధి'కి వ్యతిరేకంగానే బంద్ ఉద్దేశించబడిందని శ్రీ వి పి సింగ్ అన్నారు

కేంద్ర-రాష్ట్ర సంబంధాల వ్యవస్థను దెబ్బతీయాలని కాంగ్రెస్ (ఐ) భావిస్తున్నదని, కేంద్రంలో అధికారాలు కేంద్రీకృతమయ్యాయని శ్రీ సింగ్ అన్నారు

శ్రీ రామకృష్ణ హెగ్డే మాట్లాడుతూ స్వాతంత్ర్యానంతరం మొదటిసారిగా ప్రతిపక్ష పార్టీలు అపూర్వ సంఘీభావాన్ని ప్రదర్శిస్తున్నాయని అన్నారు

అధికారం కొరకు ప్రతిపక్షాలు తాపత్రయపడుతున్నాయని తరచుగా రాజీవ్‌గాంధీ విమర్శిస్తూ వచ్చారని, అయితే ఆయనంతగా అధికారం కొరకు అర్రులు చాస్తున్న వారు మరొకరు లేరని శ్రీ హెగ్డే అన్నారు.

బంద్‌ను ప్రతిఘటిస్తే తీవ్ర పర్యవసానాలు

జబల్పూర్, ఆగస్టు 27 ఆగస్టు 30న ప్రతిపక్షాలిచ్చిన భారత్ బంద్‌కు ఆటంకాలు కల్పించవద్దని కేంద్ర ప్రభుత్వానికి, కాంగ్రెస్ పాలిత రాష్ట్ర ప్రభుత్వాలను భారత కమ్యూనిస్టుపార్టీ హెచ్చరించింది

కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి కార్యదర్శి శ్రీ ఎ బి. చర్దన్ నేడిక్కడ పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తూ బంద్ నూటికి నూరు పాళ్ళు శాంతియుతంగా వుంటుందని అన్నారు అయితే కాంగ్రెస్ (ఐ) భయపడిపోయి బెదిరింపులకు పాల్పడటమేగాక రౌడీ మూకలను సమీకరించి హింసను రెచ్చగొట్టి ప్రతిపక్షాలను అపఖ్యాతిపాలైయాలని చూస్తున్నదని ఆయన అన్నారు.

ప్రజాస్వామ్య మనుగడకు అవసరమైన అన్ని పవిత్ర సంస్థల విలువలను కేంద్రంలోని కాంగ్రెస్ (ఐ) దిగజార్చుతున్నదని ఆయన చెప్పారు.

హైదరాబాద్‌లో చారిత్రాత్మక గోల్కొండకోటను తిలకిస్తున్న రాష్ట్రపతి శ్రీ ఆర్ వెంకట్రామన్, శ్రీమతి జానకీవెంకట్రామన్

ఇప్పటికే 10 గ్రామాలు జల దిగ్బంధనం

ఆకివీడు, ఆగస్టు 27 : (నవవార్త) ఆకివీడు మండలంలోని 10 గ్రామాలు ఇప్పటికే జల దిగ్బంధంలో వుండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికి ఆరు గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

సిద్ధాపురం, కురుపాక గ్రామాల మధ్యగల ఏటి గట్టుపై నీరు ప్రవహించటంతో గ్రామాలు జల మయమయ్యాయి

కొల్లేరు పొంగి ప్రవహిస్తున్నది. కొల్లేరు సరస్సు వద్ద నీటిమట్టం 10 అడుగులు, ఉప్పుటేరు వద్ద 20 అడుగులకు చేరుకుంది.

ఇప్పటికి 1450 కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అయితే ఎటువంటి సహాయం అందలేదని, కేవలం రెండు కిలోల బియ్యం మాత్రమే ఇచ్చారని బాధితులు తెలిపారు నేడు ఆకివీడు ఆర్థిక సమితా మండలి వారు బాధితులకు భోజన ఏర్పాట్లు చేశారు

ఎ.సి.బి. వలలో హాస్టల్ వార్డెన్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 27 · తూర్పు గోదావరి జిల్లా సంక్షేమ శాఖ బి.సి. హాస్టల్ వార్డెన్ ఇంటిపై అవినీతి నిరోధకశాఖ అధికారులు దాడి చేసి అత్యంత విలువైన ఆస్తులను కనుగొన్నట్లు ఎ సి బి డైరెక్టర్ శ్రీ రవి ఒక అధికార ప్రకటనలో తెలిపారు

'బంద్'కు ప్రజల మద్దతు కోరండి

తణుకు, ఆగస్టు 27 ·(నవవార్త) : ఈ నెల 30న జరిగే భారత్ బంద్‌కు పశ్చిమ జిల్లా ప్రజల సహకారాన్ని కోరి బంద్ జయప్రదం చేయాలని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్య కర్తల సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు శ్రీ జి రాధాకృష్ణ విజ్ఞప్తి చేశారు

సమావేశంలో మంత్రి శ్రీ విడే కానంద ప్రసంగిస్తూ, భారత్ బంద్ ప్రజలను ఇబ్బంది పెట్టడానికి కాదని శ్రీ రాజీవ్‌గాంధీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన వ్యక్తం చేసి ప్రజల చైతన్యానికి ఈ బంద్ నిదర్శనం కావాలని ఆయన అన్నారు

టి.టి.డి.కి ఆర్.వి. ప్రశంస

తిరుపతి, ఆగస్టు 27 · దేశంలో సనాతన ధర్మం, సంస్కృతి ప్రోత్సాహానికి అన్ని విధాలా కృషిచేస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానం సేవను రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్ ఆదివారంనాడు ప్రశంసించారు

యాత్రికులకు సౌకర్యాలు కల్పించడంలోను, పవిత్ర తిరుమల కొండను పరిశుభ్రంగా ఉంచడంలో టి.టి.డి కృషిని ఆయన తిరుమలలో పత్రికల వారితో మాట్లాడుతూ కొనియాడారు 'నిత్యాన్నదానం' పథకాన్ని కూడా ఆయన ప్రశంసించారు.

అంతకుముందుటి టి.డి.ఏర్పాటు చేసిన పుష్కరాల ప్రగతిని ఆయన సందర్శించారు

తిరుమల కొండపై అరుదయిన సహజశిలా తోరణాన్ని కూడా ఆయన సందర్శించారు. ఆ ప్రాంతాన్ని మరింత ఎక్కువగా పర్యాటకులను ఆకర్షించేలా చేయడం అవసరమని ఆయన రాష్ట్రపతి దంపతులు మొక్కలు నాటారు.

టి టి డి. నిర్వహిస్తున్న నర్సరీని కూడా ఆయన సందర్శించారు. తిరుమలలో తోటల అభివృద్ధికి అత్యంత ప్రశంసాపాత్రమైన కృషి జరిగిందన్నారు

సప్తగిరి బ్లాకుకు రాష్ట్రపతి ప్రారంభోత్సవం

తిరుమల, ఆగస్టు 27: తిరుమలకు వచ్చే పేద యాత్రికుల సౌకర్యార్థం సప్తగిరి మూడవ బ్లాంకుకు రాష్ట్రపతి శ్రీ ఆర్ వెంకట్రామన్ శనివారం సాయంత్రం ప్రారంభోత్సవం చేశారు

మొత్తం 1008 గదులతో ఏడు బ్లాకులు నిర్మించాలని తిరుమల తిరుపతి దేవస్థానం సంకల్పించింది ఇంతకుముందు రెండు బ్లాకులు పూర్తి చేసింది

ఆలయంవద్ద స్వాగతం

అంతకుముందు రాష్ట్రపతి దంపతులను రాష్ట్రమంత్రి శ్రీ కె. అప్పలనాయుడు. టి టి డి బోర్డు చైర్మన్ శ్రీ డి. సీతారామయ్య, ఇఒ. శ్రీ వెంకటపతిరాజు, ఎస్ ఒ శ్రీ సత్యనారాయణ, జిల్లా కలెక్టరు శ్రీ విశ్వనాథ్ తదితరులకు ఆలయ ప్రధాన అర్చకులు మహాద్వారం వద్ద స్వాగతం పలికారు.

ఎన్.ఎం.ఆర్.ల ప్రదర్శన

తిరుపతి, ఆగస్టు 27 (నవవార్త) ఇచ్చట శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంకు చెందిన ఎన్ యం ఆర్.లు, తమ కోర్కెల సాధనకై, ఇటీవల మహిళలతోసహా, పట్టణంలోని పురవీధులలో నినాదాలు చేస్తు బేనర్లతో ప్రదర్శనలు జరిపారు హైకోర్టు తీర్పుమేరకు ఎన్ ఎమ్ ఆర్ లు అందరిని శాశ్వత ఉద్యోగులుగా తీసుకోవాలని, నినాదాలు చేస్తూ, విశ్వవిద్యాలయంలోని 203 మంది ఎన్ యం ఆర్ ల ప్రదర్శనలు జరుపుతూ, డివిజన్ చెంచికి చేసిన అప్పీలును ఉపసంహరించుకోవాలని, ప్రదర్శకుల నినాదాల్లో పేర్కొన్నారు సి పి ఐ (ఎం) కార్యదర్శి శ్రీ జి మాల్యాద్రి అధ్యక్షులో ఈ ప్రదర్శనలు జరిగాయి

'భావి ప్రధాని ఎన్టీఆర్'

హైదరాబాద్, ఆగస్టు 27· రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్ టి రామారావు మరో నాలుగు నెలల తర్వాత దేశ ప్రధాని కావటం తథ్యమనీ, ఇది 80 కోట్ల మంది భారత ప్రజల కోరిక అని జంటనగరాల ఇన్‌ఛార్జి మంత్రి, గృహనిర్మాణశాఖ మంత్రి శ్రీ శ్రీపతి రాజేశ్వర్ తెలిపారు

ఆదివారం ఉదయం 7 గంటలకు విమానాశ్రయంలో మద్రాసునుండి రానున్న ముఖ్యమంత్రి శ్రీ రామారావుకు స్వాగతం పలికేందుకు వచ్చిన సందర్భంలో ఆయనను కలిసిన విలేకరులకు మంత్రి పై సంగతి చెప్పారు.

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో జాతీయ ఫ్రంట్ కేంద్ర అధికారాన్ని హస్తగతం చేసుకోవటం ఎన్ టి ఆర్ ప్రధాని కావటంలో ఎలాంటి అనుమానం లేదని ఆయన తెలిపారు 'సౌత్ ఇండియా' ప్రజలకు మా అన్న ఎన్. టి ఆర్ ఆశాజ్యోతి అని అన్నారు

'భారత్ బంద్' గురించి చర్చించేందుకు నాన్-కాంగ్రెస్ ముఖ్యమంత్రుల సమావేశానంతరం రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ రామారావు ఆదివారం ఉదయం 7 గంటలకు ఇక్కడకు తిరిగి వచ్చినపుడు ఆయనకువిమానాశ్రయంలో ఘనస్వాగతం లభించింది.

ఆయనకు స్వాగతం పలికినవారిలో శ్రీ శ్రీపతి రాజేశ్వర్, చిన్నతరహా పరిశ్రమల మంత్రి శ్రీ బషీరుద్దీన్‌బాబూఖాన్, టూరిజంసంస్థ చైర్మన్, డాక్టర్ అల్లాడి పి. రాజకుమారి, శ్రీ గుంటి కృష్ణ తదితర తెలుగు మహిళ, విద్యార్థి, పార్టీ కార్యకర్తలు పోడియ్యారు తర్వాత ముఖ్యమంత్రి నాహారం వెళ్లారు.

శివరామ్‌కు పి.హెచ్.డి.

తిరుపతి, ఆగస్టు 27 (నవవార్త)· శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని షియాలజీ శాఖ, పరిశోధక విద్యార్థి పి శివరాంకు, విశ్వవిద్యాలయం పి. హెచ్.డి. డిగ్రీని ప్రదానం చేసిందని, కంట్రోలర్ ఆఫ్ ఎక్జామ్స్ శ్రీ దయానంద గుప్త తెలిపారు

ఈ విద్యార్థి "వెనుకబడిన తరగతుల వృత్తి మార్పులు" అనే అంశంపై పరిశోధనలు జరిపి, సమర్పించిన వ్యాసాన్ని గుర్తించి డిగ్రీని ప్రదానం చేశారని ఆయన పేర్కొన్నారు

వరద నష్టాల మదింపుకు కాంగ్రెస్ కమిటీ

ఏలూరు, ఆగస్టు 27 (నవవార్త) పశ్చిమ జిల్లాలో వరదల పరిస్థితిని నష్టాలను మదింపు చేసి సమగ్రంగా అంచనా వేయడానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ 12మంది సభ్యులతో ఒక స్టీరింగ్ కమిటీని నియమించినట్లు అధ్యక్షులు శ్రీ వర్ధినీడి సత్యనారాయణ తెలిపారు

శ్రీ సత్యనారాయణ శనివారం విలేఖరులతో మాట్లాడుతూ తాడేపల్లిగూడెం ఎం ఎల్ ఎ శ్రీమతి తుంటి పరిమళ్ళి తణుకు మునిసిపల్ చైర్మన్ శ్రీ ఎలగం సేతుమాధవ సీతారాం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పి రామ తిరుపతిరెడ్డి ఇంకా చావా రామకృష్ణ, శ్రీ మంతెన జగన్నాథరాజు, మేళం మార్యారావాయణ, పి రామరాజు, రాంబాబు, వెంకటరమణ, సుంకవల్లి ప్రసాదరావు, ముందుల నాగేశ్వరరావు ఈ కమిటీలో వున్నారని చెప్పారు

కారేపల్లి కాలేజీ ఎన్నికల్లో ఘర్షణ

ఇల్లెందు, ఆగస్టు 27 సింగరేణి మండల కేంద్ర కారేపల్లి జూనియర్ కళాశాల విద్యార్థి ఎన్నికల్లో ఎ ఐ ఎస్ ఎఫ్ కు చెందిన ప్యానల్ మొత్తం గెలుపొందింది. ఈ ఎన్నికలు శనివారం జరిగాయి

శ్రీ ఎం జి ఆదంషాని అధ్యక్షులుగా, శ్రీ జి పాపుమంతరావు ఉపాధ్యక్షులుగా, శ్రీ పి రమేష్ ప్రధాన కార్యదర్శిగా, శ్రీ ఎన్ రాములు సంయుక్త కార్యదర్శిగా, బాలికలప్రతినిధిగా కుమారి జి కళావతి ఎన్నికయ్యారు

కాగా సాయంత్రం విద్యార్థులు ఇంటికి వెళ్లే సమయంలో ఎ ఐ ఎస్ ఎఫ్ కు చెందిన డి శంకర్ నాయకత్వంలో కొంతమంది కలిసి ఎస్. ఎఫ్ ఐ కి చెందిన కె రాజు అనే విద్యార్థిని, మరి కొంతమందిపై కత్తులతో దాడిచేసి గాయపర్చారు అని శ్రీ సి.పి ఐ (ఎం) ఇల్లెందు డివిజన్ కార్యదర్శి శ్రీ వై వినయ్‌కుమార్ తెలిపారు

అంతేకాక వారం రోజులుగా ఏరూరి బ్రహ్మం నాయకత్వంలో కారేపల్లిలో క్యాంపుచేసి ఎస్ ఎఫ్.ఐ.కి చెందిన చుట్టుప్రక్కల గ్రామాల విద్యార్థులను కిడ్నాప్‌చేసి ఓటింగ్‌లో పాల్గొనకుండా చేసినట్లు డి వై.ఎఫ్ కార్యదర్శి శ్రీ డి ఏకయ్య చెప్పారు

ప్రభుత్వ ఉత్తర్వుల హాయాజాలం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 27 రాష్ట్ర ప్రభుత్వం పనితీరు ఏర్పడిన ఎలామారుతుందో, ఏ నిమిషాన ఎలా వ్యవహరిస్తుందో తెలియని పరిస్థితి ప్రస్తుతం ఏర్పడిందంటున్నారు జారీ అయిన కొన్ని ఉత్తర్వులను పరిశీలిస్తే

ప్రభుత్వ సర్వీసునుంచి రిటైరయినప్పటికీ వారి పదవీ కాలాన్ని పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేయటం, పదవీకాలాన్ని పొడిగిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవటం, తిరిగి మరి కొందరికి పదవీకాలాన్ని పొడిగిస్తూ ఉత్తర్వులివ్వటం, రిటైరీకాకుండానే మరికొందరి పదవీకాలాన్ని పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేయటం, ఒక మహిళా అధికారిపై పోలీసులకు ఫిర్యాదు చేయటంలాంటి ఘటనలన్నీ ఒక రాష్ట్ర ప్రభుత్వానికే చెల్లాయి

రిటైరయినవారికి పదవీకాలాన్ని పొడిగించి, తిరిగి కొంత కాలానికి ఆ ఉత్తర్వులను ఉపసంహరించుకొని, ఆ వెంటనే ఉపసంహరించుకున్న ఉత్తర్వుల్లో చేరిపోయిన ముగ్గురు అధికారులకు తిరిగి పదవీకాలాన్ని పొడిగిస్తూ కొత్త ఉత్తర్వులు జారీచేసిన ఘనతకూడ మన రాష్ట్ర ప్రభుత్వానికే దక్కింది శ్రీయుతులు శివరామకృష్ణయ్య, వెంకటరెడ్డి, రాఘవన్ కొత్తగా జారీ అయిన ఉత్తర్వులవల్ల ప్రస్తుతం ముఖ్యమంత్రి శ్రీ ఎన్ టి రామారావు సలహాదారులుగా వ్యవహరిస్తున్నారు. కాగా వారి తోపాటే ఇదివరలో రిటైరయి పొడిగింపు పొందిన అధికారులంతా పదవీ రోడ్డున పడ్డారు దాంతో వారంతా న్యాయస్థానాన్ని ఆశ్రయించారు

వీరిలో కొందర్ని సర్వీసులో తీసుకోవాల్సిందిగా న్యాయస్థానం ప్రభుత్వాన్ని ఆదేశించినప్పటికీ ఫలితంలేకుండా పోయింది

కోర్టు ఆదేశాలిచ్చింది కదాని ఒక మహిళా ఉన్నతాధికారి తన ఆఫీసులోని తన ఛాంబర్‌కు వెళ్లి కూర్చున్నారు. అయితే సచివాలయంనుంచి అందిన ఆదేశాలమేరకు ఆ మహిళా ఉన్నతాధికారిపై సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదుమేరకు ఆ అధికారితో పోలీసులు దురుసుగా మాట్లాడారు ఇది ఒక సంఘటన మాత్రమే ఇలాంటివి మరెన్నో వెలుగులోకి రావివి!

న్యాయంకోసం అలాంటి అధికారులంతా కోర్టుద్వారా ప్రభుత్వంతో పోరాటం జరుపుతూండగానే తిరిగి కొత్తగా ప్రభుత్వ అదనపు కార్యదర్శి శ్రీ సంతారం సంతకంతో ఆర్థిక శాఖనుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి రిటైరయిన మరి కొందరికి పదవీకాలాన్ని పొడిగిస్తున్నట్లు కాగా న్యాయం కోసం కోర్టుకు ఆశ్రయించినవారిలో అవినీతినిరోధకశాఖకు చెందిన అధికారి శ్రీ యశ్వంతరావుతోపాటు ఇతరశాఖలకు చెందిన శ్రీయుతులు ముకురాల రామారెడ్డి, మురహరి రావు, మమారి వాసిరెడ్డి సీతాదేవి ప్రభృతులుకూడా ఉన్నారు

రిటైరయినప్పటికీ సర్వీసులో ప్రస్తుతం డాక్టర్ వి వి ఎల్ నరసింహారావు, డాక్టర్ జె రామకృష్ణారావు ప్రభృతులు కొనసాగుతున్నారు కొత్తగా జారీఅయిన ఉత్తర్వులమేరకు గత మే 31న రిటైరయిన చలనచిత్ర అభివృద్ధి మండలి డైరెక్టర్ శ్రీ వి సుబ్బారావు వారం రోజుల తరువాత తిరిగి అదే పదవిలో పునర్నియమితులయ్యారు

మరో విశేషమేమిటంటే ఇంకా రిటైర్ అవకుండానే శాసనసభా కార్యదర్శి శ్రీ చకిలం వెంకటేశ్వర్ పదవీ కాలాన్ని పొడిగిస్తూ గత నెల 11వ తేదీనే ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది శ్రీ వెంకటేశం వాస్తవానికి ఈ నెల 31న రిటైర్ అవుతారు అయితే 1990 మార్చి దాకా ప్రభుత్వం ఆయన పదవీకాలాన్ని పొడిగించింది

దాడివార్తకు సి.పి.ఐ. ఖండన

ఇల్లెందు, ఆగస్టు 27 సి పి ఎం వారుచేస్తున్నట్లు తమ పార్టీ వారు దాడిచేయలేదని కేవలం వాస్తవ విరుద్ధ ప్రకటనలు చేసి తమను కప్పిపుచ్చుకుంటూ ఏ ఐ ఎస్ ఎఫ్ పానల్ విజయం పొందడం ఓర్వలేని సి.పి ఎం కి చెందిన శ్రీ వై వినయ్‌కుమార్, సింగరేణి మండలాధ్యక్షుడు శ్రీ ముత్యాల సత్యనారాయణ, డి ఎఫ్ ఐ నాయకుడు శ్రీ యాకయ్యల మారణాయుధాలతో దాడి చేశారని ఏ ఐ.ఎస్ ఎఫ్ కు చెందిన శ్రీ డి శంకర్ ఖండించారు

ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా సమితి సి పి ఐ పార్టీ సింగరేణి మండల సమితి నాయకులు శ్రీ ఉల్లం జానయ్యలు ఈ దాడిని ఖండించారు

129 పాఠశాలల్లో దృశ్యశ్రవణ యంత్రాలు

[illegible]

[illegible]

వైకల్యం తెస్తున్న చదువు బరువు

న్యూఢిల్లీ, ఆగస్టు 27 : బాగా చదివి మంచి ఫలితాలు పొందాలని పిల్లలను పోరే తల్లి తండ్రులూ జాగ్రత్త అంటూ హెచ్చరిస్తున్నారు శాస్త్రవేత్తలు అతి పోరువల్ల పిల్లలలో మానసికంగా అవకతవకలు, వారి ప్రవర్తనలో అనుకోని మార్పులు వస్తాయని ఒక పశ్చిమ జర్మనీ పరిశోధకుడు తెలుపుతున్నారు. బిలిఫెల్ట్ యూనివర్శిటీకి చెందిన ప్రొఫెసర్ క్లైస్ హార్రెల్‌మాన్ పిల్లలపై జరిగిన అధ్యయనంలో ఆ విషయాలు తెలిసినవి.

తల్లిదండ్రుల వత్తిడికి గురవుతున్న పిల్లలు, ఇతరులకన్నా ఎక్కువగా తలనొప్పి, భయంగా వుందని చదువుపై మనస్సు లగ్నం చేయలేక పోతున్నామని ఫిర్యాదులు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ సమస్యలతో వీళ్ళు మత్తు పదార్థాలవైపు ఆకర్షితులవుతున్నారు. ఏడు నుండి తొమ్మిదవ తరగతి చదివే విద్యార్థులపై తాను రెండు సంవత్సరాల పాటు పరిశోధన జరిపినట్లు ప్రొఫెసర్ క్లైస్ చెప్పారు. ప్రతి ఐదుమంది బాలురలో ఇద్దరు, అలాగే ప్రతి ఐదు మంది బాలికలలో ముగ్గురు తలనొప్పి, వీపునొప్పి, అలసట, నిద్రపట్టకపోవటం, తదితర సమస్యల గురించి ఫిర్యాదు చేశారని ఆయన తెలిపారు.

తల్లితండ్రులను తమను తాము దిద్దుకొని పిల్లలను ఆదర్శప్రాయులుగా చేయాలని ప్రొఫెసర్ క్లైస్ కోరారు తమ సమస్యలు తీరడానికి మోదక ద్రవ్యాలే శరణ్యమని పిల్లలు వాటిని వాడుతున్నారని ప్రొఫెసర్ పేర్కొన్నారు. నిజానికి విద్యార్థులు తమ కోరికలను ఆశయాలను నెరవేర్చుకోవడానికి చాలా అవకాశాలు ఉన్నాయని, పెద్దలు అందుకు తోడ్పడాలని ఆయన కోరారు.

శుక్రవారంనాడు గన్నవరం సమీపంలో బుద్ధవరం ప్రాంతం బుడమేరు వరదతో మునిగి ఉన్న చిత్రం.

ఓపిఎస్‌కార్యాలు లేనందున నిరసనగా ఆటోరిక్షాలను శుభ్రంచేస్తున్న కర్నూలు యునాని కళాశాల విద్యార్థులు

డాక్టర్! డాక్టర్!.... బూట్ పాలిష్! బూట్ పాలిష్!

కర్నూలు, ఆగస్టు 27

డాక్టర్ అబ్దుల్ హక్ యునాని మెడికల్ కళాశాల విద్యార్థులు అంజమన్ ఇస్లామియా యాజమాన్యం మొండి వైఖరిపట్ల నిరసనను కర్నూలు పట్టణంలోని రాజవీధి, క్రొత్తబస్టాండు, పాతబస్టాండు వద్ద పార్కు ప్రాంతాలలో బూటు పాలిష్ చేసి, వాహనాలు శుభ్రం చేసి తమ నిరసనను వ్యక్తపరిచారు.

యునాని మెడికల్ కాలేజీలో వైద్యవృత్తి నేర్చుకోవటానికి అవసరమైన ఎక్స్‌రేప్లాంటు, పార్మసిడిపార్టుమెంటు లేవు. ఇతరత్రా ఇంకా అవసరమైన సౌకర్యాలు లేవు. అన్ని రాష్ట్రముల నుంచి వ్యయ ప్రయాసలకోర్చి వైద్యవిజ్ఞానం లేకుండా డాక్టరు పట్టా పొంది తాము ప్రజలకు ఏమాత్రం సేవలు చేయగలమని విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు. తాము భవిష్యత్తులో బూట్లు పాలిష్ చేసే వారుగా, రిక్షాగాళ్లగా, బండ్లు, వాహనాలు శుభ్రం చేసే క్లీనర్లుగా, కూలీలుగా భిక్షగాళ్లుగా తయారయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కనీస సౌకర్యాలు కల్పించకపోగా సంవత్సరానికి 1500 రూపాయల ఫీజులు ఎందుకు వసూలు చేస్తున్నారని వారు ప్రశ్నిస్తున్నారు. హాస్టలు వసతి లేని కారణంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని వారన్నారు.

బూటుపాలిష్ చేయగా లభించిన డబ్బును యాజమాన్యమువకు అప్పగించినట్లు పట్టణ ఎస్.ఎఫ్.ఐ సెక్రటరీ శ్రీ పి.మురళిమోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. లా, మెడికల్ కళాశాల విద్యార్థులు సైతం తమ సమస్యలు పరిష్కారంనకు మద్దతు నిస్తున్నట్లు వారు చెప్పారు. తమ డిమాండ్లు నెరవేరేవరకు తరగతులు బహిష్కరిస్తామన్నారు. త్వరలో న్యాయం చేయలేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటం జరుపుతామని ఎస్.ఎఫ్.ఐ అధ్యక్షుడు శ్రీ కాంతారావు హెచ్చరించారు.

"మన్నెంలో రామరాజు"గా కృష్ణ

అల్లూరి సీతారామరాజుగా నటించి నంచలనం సృష్టించిన సాహస నటుడు కృష్ణ "మన్నెంలో రామరాజు"గా నటించబోతున్నారు. నజనామూవీస్ పతాకంపై నవ నిర్మాత గట్టినేని రామయ్య దర్శకత్వ శాఖలో అనేక సంవత్సరాలుగా విశేషమైన అనుభవం సంపాదించుకున్న మన్నె రాధాకృష్ణ దర్శకత్వంలో నిర్మించే "మన్నెంలో రామరాజు" చిత్రం అతి త్వరలో ప్రారంభం అవుతుంది.

హీరో కృష్ణ, రచయిత పరుచూరి గోపాలకృష్ణ, దర్శకుడు మన్నె రాధాకృష్ణ- ఈముగ్గురు కృష్ణల కలయికలో.... "మన్నెంలో రామరాజు" ఓ అపూర్వ చిత్రంగా రూపుదిద్దుకోబోతుంది.

"మన్నెంలో రామరాజు కథ విన్నాను. మళ్లీ సీతారామరాజు పుడితే ఎలా ఉంటుంది? అన్న అంశం తీసుకొని రూపొందించిన ఈ సబ్జెక్ట్ నాకు బాగా నచ్చింది. డెఫినెట్‌గా ఓ వెరైటీ అవుతుంది" అన్నారు ప్రజానటుడు కృష్ణ.

దర్శకుడు మన్నె రాధాకృష్ణ మాట్లాడుతూ "బ్రిటిష్ దొరల అన్యాయాలను ఎదిరించి, భారత దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం సాగించాడు అల్లూరి సీతారామరాజు. ప్రస్తుతం జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను అరికట్టడానికి పుట్టిన మరో రామరాజు ఈ మన్నెంలో రామరాజు... కృష్ణగారికి ఇదో వైవిధ్యమైన చిత్రం అవుతుంది" అన్నారు.

ఈ చిత్రానికి రచన : పరుచూరి బ్రదర్స్, పాటలు : ఆత్రేయ, సంగీతం : కె.వి. మహాదేవన్, కెమెరా : వి.యస్.ఆర్. స్వామి, నిర్మాత : గట్టినేని రామయ్య, స్క్రీన్ ప్లే, దర్శకత్వం : మన్నె రాధాకృష్ణ.

-బి.ఎ. రాజు.

"కసి" చిత్రంలో సుమన్

వీరబ్రహ్మేంద్ర కంబైన్స్ చిత్రం "కసి"

సెన్సేషనల్ సుమన్ హీరోగా తాతినేని ప్రసాద్ దర్శకత్వంలో వీరబ్రహ్మేంద్ర కంబైన్స్ అందిస్తున్న తొలి చిత్రానికి 'కసి' అని పేరుపెట్టారు

జూలై 10 నుండి 19 వరకు ఈ చిత్రం షూటింగ్ రెండో షెడ్యూల్ మద్రాసులో జరిగింది. మూడో షెడ్యూల్ ఆగస్టు 10 నుండి 26 వరకు హైదరాబాద్‌లో జరిగింది. ఈ షెడ్యూల్ సారధీ స్టూడియోస్, అన్నపూర్ణాస్టూడియోస్ తదితర హైదరాబాద్ పరిసరాల్లో జరిగింది. కొన్ని ప్రధాన సన్నివేశాలు, రెండు పాటలు ఈ షెడ్యూల్‌లో చిత్రీకరించారు. దీంతో ఈ చిత్రం సగానికిపైగా పూర్తయింది

"ఈ చిత్రంలో నాది ప్రతీకారం తీర్చుకునే పాత్రే అయినా ట్రీట్‌మెంట్ చాలా భిన్నంగా ఉంటుంది" యాక్షన్ ఒక క్రొత్త ప్రయోగంలో వుంటుంది అన్నారు సుమన్.

"ఒక మహానటి ఈ చిత్రంలో నటించడం, ఈ చిత్రానికి నేను దర్శకత్వం వహించడం నా అదృష్టం" అన్నారు దర్శకులు తాతినేని ప్రసాద్. రాధ, సత్యనారాయణ, గొల్లపూడి,

సినిమా

వినోద్, మురళీమోహన్, సుధాకర్, మాడా, ప్రదీప్‌శక్తి, బ్రహ్మానందం, శ్రీలక్ష్మి, బేబి దివ్య ఈ చిత్ర ప్రధాన తారాగణం

నిర్వహణ ఎన్ వి వి సత్యనారాయణ, నిర్మాతలు బి.వి. శేఖరరెడ్డి, శ్రీమతి టి స్వరూప్, స్క్రీన్ ప్లే, దర్శకత్వం తాతినేని ప్రసాద్.

-ఉమామహేశ్వరరావు

రు.800 కోట్ల వరదసాయం

బి.జె.పి. విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 27 : రాష్ట్రంలో వరద పరిస్థితి సమీక్షించేందుకు రాష్ట్రంలో పర్యటిస్తున్న కేంద్ర కమిటీ బృందం నాయకుడు డా.శర్మను తాము ఈ రోజు ఉదయం కలసి రాష్ట్రానికి సత్వరమే 800 కోట్ల రూపాయలను వరద సహాయక చర్యల నిమిత్తం మంజూరు చెయ్యాలని కోరినట్లు శాసనసభలో బి.జె.పి.పక్ష నాయకుడు శ్రీ చెన్నమనేని విద్యాసాగరరావు, రాష్ట్ర బి.జె.పి.ప్రధాన కార్యదర్శి శ్రీ బండారు దత్తాత్రేయ చెప్పారు. నేడిక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ దేశంలోని అన్నీ రాష్ట్రాల్లో కన్నా ఆంధ్రప్రదేశ్‌లో సంభవించిన వరదలు తీవ్రమైనవని, కాని మిగతా రాష్ట్రాలకు అందిస్తున్న వరద సహాయక నిధులతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌కు మాత్రం అతి తక్కువగా ఉన్నాయని వారు పేర్కొన్నారు.

రాష్ట్రంలో వరదలను శాశ్వతంగా అరికట్టేందుకు గోదావరి, ఇచ్చంపల్లి, పోలవరం ప్రాజెక్టుల్లాగా నూతన ప్రాజెక్టుల నిర్మాణాన్ని చేపట్టాలని కేంద్రానికి సూచించాలని డా.శర్మను కోరినట్లు తెలిపారు ఈ వరదల వల్ల జరిగిన నష్టాన్ని కావలసిన సహాయాన్ని కేంద్రాన్ని కోరుతూ తమ పార్టీ తరపున ఈ బృందానికి ఒక విజ్ఞాపన పత్రాన్ని అందజేసినట్లు వారు చెప్పారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు శాశ్వత వరద నివారణకు ఉభయగోదావరి, కృష్ణా జిల్లాల్లో డ్రైనేజీ వ్యవస్థను అధునీకరించడానికి 'క్రాంతిపథం' ద్వారా పనులు చేపట్టేందుకు ప్లాన్లు రూపొందిస్తానన్నట్లు వారు తీవ్రంగా వ్యతిరేకించారు ఈ వ్యవస్థలను బాగు చేయడానికి శాశ్వత నివేదిక ద్వారా ఈ సమస్యను పరిష్కరించాలే కాని ఇలా 'క్రాంతిపథం' ద్వారా సాధించలేమని అన్నారు.

ఇటీవల రాష్ట్రంలో వరద బాధిత ప్రాంతాలను పర్యటించటానికి రాష్ట్ర పర్యటనకు వచ్చిన ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ వరద బాధితులను పదిలేసి కేవలం రాష్ట్ర ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిని విమర్శించటాన్ని వారు ఖండించారు.

రాష్ట్ర ప్రజలు వరదల్లో కొట్టుకొని పోతూ ఉంటే రాష్ట్ర కాంగ్రెస్ (ఐ) మాత్రం శ్రీ రామారావును బర్తరఫ్ చేయమనికోరటం హాస్యాస్పదంగా ఉందని శ్రీ విద్యాసాగరరావు విమర్శించారు.

గురువారంనాడు పి సి.సి. ఆమోదించిన తీర్మానంలో, రాష్ట్రంలో వరద పరిస్థితుల పట్ల ఎలాంటి సహాయక చర్యల గురించి పేర్కొనలేదని ఆయన అన్నారు.

వైభవంగా కృష్ణాష్టమి

విజయవాడ, ఆగస్టు 27 (నవవార్త) : కృష్ణాష్టమి సందర్భంగా స్థానిక బాలగోకులం సంస్థ పుష్పగిరి పీఠాధిపతుల ఆశీర్వచనములతో గోకులాష్టమి ఉత్సవం వైభవంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా 'కృష్ణలీలలు' ప్రదర్శనలు బాలబాలికలు ప్రదర్శించారు. వెలిదండ్ల గ్రంథాలయంలో జరిగిన ఈ ఉత్సవాలలో 'కృష్ణ వేష ధారణ' పోటీల్లో చిరంజీవులు మినీల (ప్రథమ), కె. సుబ్రమణ్యం(ద్వితీయ), అనురాగ్(తృతీయ) బహుమతులు గెలుచుకున్నారు. అనంతరం బాలబాలికలచే నృత్య ప్రదర్శనలు జరిగాయి.

కృష్ణానదీతీరాన వున్న శ్రీ కోదండరామస్వామి దేవాలయంలో 'సేవాభారతి' ఆధ్వర్యాన బాలబాలికలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు కృష్ణాష్టమి ప్రాశస్త్యాన్ని శ్రీ కాశీపతి వివరించారు

ముత్యాలంపాడు శ్రీ రామమందిరంలో కృష్ణాష్టమి వేడుకలు అతివైభవంగా జరిగాయి.

మృత్యువునుజయించనున్న కలియుగ బ్రహ్మలు

న్యూఢిల్లీ, ఆగస్టు 22 : మరణించిన వారికి జీవం పోసే ప్రక్రియలను శాస్త్రవేత్తలు అభివృద్ధి చేస్తున్నారు. ఇప్పటికే చనిపోయిన తర్వాత గుండె, ఊపిరితిత్తులను పనిచేయించే విధానాలను బాగా అభివృద్ధి పరిచారు. ఇలాగే మెదడు, దాని భాగాలను మరణానంతరం జీవం పోసేందుకు శాస్త్రవేత్తలు ప్రయత్నిస్తున్నారు. ఒక వ్యక్తి మరణించాడని ధృవపడిన తర్వాత అతడి వరాల కణాలకు జీవం పోసే ప్రక్రియను కనుగొనడంతో, మిగతా ప్రధాన అంగాలకు కూడా జీవం పోసేందుకు వీలవుతుందనే, ఆశ కనిపిస్తోంది.

సోవియట్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన ప్రొఫెసర్ మిలోఖిన్ తాను కనిపెట్టిన అధునిక ప్రక్రియతో వ్యక్తి మరణించిన కొద్ది నిమిషాలకు గుండెను పనిచేయించడమే కాక, వరాలను కూడా సరిచేశారు. దీనిపై ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ శ్రీ విక్టోర్ సెమెనోవ్ మాట్లాడుతూ, మరణించిన వ్యక్తి గుండె, ఊపిరితిత్తుల యంత్రాలు, ఆగిపోయిన రక్తప్రసారాన్ని పునరుద్ధరించి మెదడుకు పంపుతున్నట్లు పరిశోధనలో తేలిందని చెప్పారు. మరణించాక మెదడు వెంటనే పనిచేయడం ఆగిపోదని, నాలుగు, అయిదు నిమిషాల తర్వాత దాని జీవం పోతుందని ఆయన చెప్పారు. మృతి చెందిన వెంటనే పనిచేయించడం ప్రారంభిస్తే, మెదడులోని కొన్ని భాగాలలో రక్తం ప్రవహిస్తుంది.

ఇటీవల సోవియట్ డాక్టర్లు జీవం పోయిన మెదడుకు 'హైపర్‌బేరిక్ ఆక్సిజనేషన్' విధానం ద్వారా చలనం కలిగించి, దానికి జీవం పోశారు. మృతదేహం విషమయమవ్వడం, దానికి సంబంధించిన సమస్యలపై కూడా డాక్టర్లు తమ దృష్టిని కేంద్రీకరిస్తున్నారు. మరణించిన వ్యక్తి దేహంలో జరిగే జీవన క్రియలు సేదాగా ఉంటాయి. మామూలుగా ఆక్సిజన్ మన జీవన క్రియలో ప్రధాన పాత్ర వహిస్తుంది. మృత వ్యక్తిలో ఆక్సిజన్ కణాలలోకి ప్రవేశించదు. దీనివలన ఆక్సిజన్ లేని భాగాలన్నీ ముడుచుకుపోయి కేంద్ర నాడీ మండలంపై విషప్రభావాన్ని చూపుతాయి.

మరణించిన వెంటనే దేహంపై విషప్రభావం చూపకుండా చేయగలిగినట్లయితే మనిషిని తిరిగి బ్రతికించడం తేలిక అని పరిశోధకులు అంటున్నారు.

ప్రవాస భారతీయుల సమాగమం

న్యూఢిల్లీ, ఆగస్టు 27 ప్రపంచంలో వివిధ ప్రాంతాలలో స్థిరపడిన సుమారు వెయ్యిమంది ప్రవాస భారతీయులు సోమవారం న్యూయార్క్‌లో సమావేశమవుతున్నారు శతబ్దాల తరబడి తమ అనుభవాలు, ఎదుర్కొంటున్న సమస్యలను గురించి వీరు చర్చించుకుంటారు

ప్రపంచ ప్రవాస భారతీయులంతా ఒక జాతిగా ఏర్పడి తమ పరిస్థితులను మెరుగు పరచుకోవాలని ఆశిస్తున్నట్లు సమావేశ కన్వీనర్ తెలిపారు విదేశాలలో స్థిరపడిన భారతీయులలో చాలమంది వివిధ వృత్తులలోను వ్యాపారం, రాజకీయాలు బాగా అభివృద్ధి చెందాయి ప్రవాస భారతీయులు సుమారు కోటి ఇరవై ఇక్షల మంది 40 దేశాలలో స్థిరపడిఉంటారనిఅంచనా అక్కడి వారి పరిస్థితి బాగుండడమేకాక దేశాధినేతలు కూడా అయిన వారు ఉన్నారు అయితే జాతి వివక్షకు గురవుతూ చిన్నచూపు చూడబడుతున్నవారు కూడా చాలా మంది ఉన్నారు

వారం రోజులపాటు జరిగే ప్రవాస భారతీయుల సమావేశానికి గయానా మాజీ ప్రధాని శ్రీ చేది జగన్, గయానా డిప్యూటీ స్పీకర్ శ్రీ రిపుదమన్ ఫెర్నాండ్, శ్రీలంక పెన్షన్ పైల్స్ మంత్రి శ్రీ ఎస్ తొండమన్, ఫిజీ మాజీ అటార్నీ జనరల్ శ్రీ జయరామ్‌రెడ్డి, ట్రినిడాడ్ మాజీ విదేశాంగ మంత్రి శ్రీ బసుదేవ్ పాండే, లండన్ నుండి లార్డ్ ప్రతాప్ చిట్నీస్‌లు పాల్గొంటున్నారు.



రాష్ట్రపతి శ్రీ ఆర్ వెంకట్రామన్‌కు గురువారం ఆదిల్స్‌లోని స్వాగతంలో స్వాగతం పలుకుతున్న ముఖ్యమంత్రి శ్రీ ఎన్ టి. రామారావు

చాణక్యుడు, కౌటిల్యుడు భిన్నవ్యక్తులా!

మైసూర్, ఆగస్టు 27: చరిత్ర ప్రసిద్ధికెక్కిన అర్థశాస్త్ర గ్రంథాన్ని ఎవరు రచించారనే మీమాంస ఇటీవల మళ్ళీ తలెత్తింది.

క్రీస్తు పూర్వం 400 సంవత్సరంలో మగధరాజ్యాన్ని పరిపాలించిన చంద్రగుప్త మౌర్యుని సలహాదారుగా వ్యవహరించిన చాణక్యుడు ఈ గ్రంథాన్ని రచించలేదని చరిత్రకారులు ప్రస్తుతం అంగీకరిస్తున్నారు అర్థశాస్త్రం క్రీస్తుశకం 150 సంవత్సరంలో కౌటిల్యుని సంకలనమని వారు చెబుతున్నారు.

చాణక్యుడు అర్థశాస్త్రాన్ని రచించాడనీ, అది మౌర్యుల జీవితాన్ని ప్రభావితం చేసిందని భారతీయ విద్యార్థులకు ఇప్పటికీ బోధిస్తున్నారని ఇటీవల ఇక్కడ జరిగిన చరిత్ర పరిశోధనల భారతీయ మండలి వర్క్‌షాపునకు హాజరైన సీనియర్ చరిత్రకారులు వ్యాఖ్యానించారు.

అర్థశాస్త్రంలో నిష్ణాతునిగా పరిగణింపబడుతున్న మిచిగాన్ విశ్వవిద్యాలయానికి చెందిన పురాతన భారతీయ చరిత్ర ప్రొఫెసర్ శ్రీ థామస్ ఆర్.ట్రాట్‌మన్ యు.ఎన్ ఐ. ప్రతినిధితో ముచ్చటిస్తూ వాస్తవానికి అర్థశాస్త్రంపై అంతకుముందే ముగ్గురు కృషి సల్పారనీ, వారి పరిశోధనల ఆధారంగా కౌటిల్యుడు అర్థశాస్త్రానికి పుస్తక రూపం తీసుకు వచ్చాడన్నారు. చాణక్యునికి కౌటిల్యుడు అనే పేరు లేదని ఆయన స్పష్టం చేశారు.

1972లో ప్రచురింపబడిన 'కౌటిల్య అండ్ అర్థశాస్త్ర' అనే పుస్తకాన్ని ప్రొఫెసర్ ట్రాట్‌మన్ రచించారు

దినఫలం

28-8-1989 సోమవారం

గంటలపంచాంగం

శ్రీ శుక్లనామ సం శ్రావణ మాసం బ ద్వాదశి సోమవారం

1989వ సం ఆగస్టు 28, సోమవారం సోమ బ . ద్వాదశి ప 8-26, పుష్యమి .24-00 వర్జ్యం ప 1-32 మొదలు 3-12 వరకు

1989వ సం ఆగస్టు 29, మంగళవారం. మంగళ : బ త్రయోదశి ప. 8-55, పుష్య ఉ 6-16, వర్జ్యం సా 7-53 మొదలు 9-35 వరకు

మేషం: మీ మేలుగోరి, మీకు సహాయం చేయాలని, మీ యింటికి రానున్నారు కొందరు పెద్దలు అప్రయత్న లాభమున్నది, ధనలబ్ధి యున్నది

వృషభం: పరిస్థితులు మొండికేసిన, సమీపంవగలవారు దగ్గరకు రాకపోయినా ఒకానొక వ్యవహారం మందంగా సాగినా, దినాంతాన ఏదో మేలున్నది

మిధునం: అత్యంత శుభదాయకం వస్త్రవాహన సేకరణకు అస్కారం రాజకీయరంగానమేలు ఆరోగ్యలోపం కనిపించదు వాహానానుకూలత, గ్రహించాలి

కర్కాటకం: ఉద్యోగస్తుల సహాయమున్నది ఆరోగ్యం వృద్ధినందు గలదు ఖర్చులుకూడ అనుకొననివిధంగా అధికం కావచ్చు విద్యార్థులకు అనుకూలదినం

సింహం: క్రమంగా 'కేతు' 'గ్రహం' చేసే యిబ్బంది తగ్గుతుంది మీరు ఊహించినట్లు ఒకానొక వ్యవహారాన మేలున్నది ఆరోగ్యలోపంరాదు. అప్పులు వృతాయి

కన్య: తార్కష్టితి క్రమంగా మీకు అనుకూలం బందుమిత్రులు యింటికి రానున్నారు వ్యవహారిత్యా మేలైన దినం, వ్యాపారానుకూల్యతగల దినం.

తుల: యోగకారకులైన గ్రహాలవలన మేలున్నది ఆదాయమందు మేలున్నది. యత్నకార్యానుకూలత, ధనలబ్ధి, సభా మర్యాదయున్నది గమనించాలి.

వృశ్చికం: ఆదాయలోపంరాదు అప్పులు వసూలవుతాయి ఆదరణ యున్నది అప్రయత్నంగా ధనాదాయమున్నది. ఖర్చులు చాలవరకు తగ్గుతాయి. శ్రద్ధానక్తులతో కార్యసాధనకు దిగండి,మేలున్నది.

ధనుస్సు: సాయంకాలానికి ధనదాబడి చెప్పదగిన అంశం చలనచిత్రరంగాన అనుకూలం ప్రభుత్వపరంగా అందవలసినపైకం అందుట గమనింపదగిన ముఖ్యాంశం

మకరం: క్రమంగా 'శని' అనుకూలించనున్నాడు ప్రభుత్వపరంగా రావలసిన డబ్బు, అందుట గమనింపదగిన అంశం. శుభదాయకం, ఆరోగ్యవృద్ధి, కృషి రాణిస్తుంది

కుంభం: పంచమ గురుడు లాభదాయకుడు ఏ రంగానవైనా పెద్దగా చెప్పవలసిన యిబ్బందులుండవు అపూర్వ వస్తుసేకరణకు అస్కార గమనించాలి.

మీనం: ధైర్యంగా ఏ పని చేపట్టినా అనుకూలమవుతుంది ఖర్చులు అధికంగా ఉన్నా పెద్దగా యిబ్బందిలేదు చతుర్థరాశి స్థితుడు 'గురుడు' అనుకూలదాయకుడు

విద్వాన్ కోటసత్యరంగయ్యశాస్త్రి

గుర్తుంచుకోండి

మీ ఆదాయం పన్ను రిటర్న్‌ను దాఖలు చేయవలసిన తేదీ

1. చట్టం క్రిందుగా అస్సెసీల ఎక్కౌంట్లను ఆడిటు చేయవలసిన అవసరం ఉన్నప్పుడు లేక సహకార సంఘం విషయంలోను -1989 అక్టోబరు 31కి ముందుగా

2. వ్యాపారం లేక వృత్తి నుంచి వచ్చే ఏ ఆదాయమైనా మొత్తం ఆదాయంలో కలిసి ఉండి, పైన ఉదహరించిన కేటగిరి (1)కి చెందనప్పుడు -1989 ఆగస్టు 31కి ముందుగా

3. ఆఖరి తేదీ వరకు వేచి ఉండటమెందుకు వెంటనే దాఖలు చేసి విశ్రమించండి

4. మీ విషయంలో వర్తించే సరైన రిటర్న్ ఫారాన్ని ఉపయోగిస్తూ, సూచనలను శ్రద్ధగా చదివి, పూరించండి.

సహాయానికి, సలహాకు-

పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసరు లేక మీ అస్సెసింగ్ ఆఫీసరుని సంప్రదించండి.

ఇన్‌కమ్‌టాక్స్ డిపార్ట్‌మెంట్
డైరెక్టరేట్ ఆఫ్ ఇన్‌కమ్ టాక్స్
(ఆర్.ఎస్.పి. అండ్ పి.ఆర్.)
న్యూ ఢిల్లీ.

davp 89/535

డైలీ సీరియల్

టాప్‌స్టార్ 64

తొలి తెలుగులో ప్రచురిస్తున్న సినీల జీవితం

చల్లానుబ్రహ్మణ్యం

"చూడమ్మాయ్! నేను బ్యాంకర్ని! లాభనష్టాలూ-అసలు-వడ్డీలు లెక్కలు తప్పకుండా చూసేవాడిని. ముందు మనం మొదటి డీల్ సైనల్ చేసుకుందాం. తర్వాతే రెండోది. .."

"మొదటి డీల్ సైనల్ చేసుకోవడమంటే?" అర్థం కాలేదామెకి. పెళ్ళున నవ్వాడు శివాజీరావు.

"అదుగో... మీ ఆడాళ్ళతో అదే చిక్కు. అవసరమైన విషయాలు అవసరమైనప్పుడు మర్చిపోతారు. ఈ టాప్స్ చిక్కుల్లోంచి నిన్ను బయటపడేస్తే నేనడిగింది ఇస్తానన్నావ్ గా గుర్తుందా?"

"ఓ అదా! దానికేం భాగ్యం? అడగండి...."

"అదంత తేలికకాదు. అడిగిన తర్వాత లేదంటే?"

"నువక్కి లేదు!"

"దట్సొగుడ్! ముందు నా ఆతిథ్యం తీసుకో. తర్వాత చెప్తాను. ఏం తీసుకుంటావ్? విస్కీ-బ్రాందీ-జిన్?"

"వో థాంక్స్! నేను హాట్ డ్రింక్స్ తీసుకోను...."

ఆశ్చర్యంగా చూశాడు శివాజీరావు.

"మొహమాటమా? ఫారిన్ సరుకే ఉంది నా దగ్గర..."

"ఫారిన్‌లో ఉండి వచ్చినంత మాత్రన తాగితీరాలని లేదు... ఏదైనా కూల్ డ్రింక్ ఇవ్వండి చాలు...."

"ఓహ్ యు ఆర్ ఏ టిపికల్ గర్ల్! ఈ టైంలో జస్ట్ రెండు పెగ్గులు లెమన్ కలిపి తాగితే ఎంత మజాగా ఉంటుందో తెలుసా?ఐ విటీయు..." అని ఫ్రిజ్‌లోంచి లిమ్కా తీసి ఇచ్చాడు. విస్కీ తన గ్లాసులో పోసుకుంటూ-

"నేను తాగితే పికేమన్నా అభ్యంతరమా?" అడిగాడు.

"వాటెటాల్! హావిట్!"

"థాంక్యూ!" అని విస్కీలో సోడా కలుపుకుని గ్లాసు పైకెత్తి 'చీర్స్' అని ఓ గుటక తాగాడు.

ఆమెకెదురుగా కూర్చుని రెండు పెగ్గులు పూర్తయేదాకా తన బిజినెస్ గురించీ లాభనష్టాల గురించీ మాట్లాడాడు. మూడో పెగ్ సగం తాగాక-

"నేను నా జీవితం గురించి కొంత చెప్పాలనుకుంటున్నాను సైన్లవీ!" అన్నాడు.

"చెప్పండి!" అందామె.

"మీ అంటే పోయిన దగ్గర్నుంచీ నేను ఒంటరి జీవితం గడుపుతున్నాను. ఎ సార్ట్ ఆఫ్ లోన్లీ లైఫ్! ఎందుకో తెలుసా? మళ్ళీ పెళ్ళాడే ఇంట్రస్ట్ లేక. మళ్ళీ పెళ్ళి చేసుకోమని చాలా మంది మిత్రులు బలవంతం చేశారు. బట్... ఐ డోంట్ వాంట్ టు గెట్ మేరీడ్! త్రెడిట్లూ...డెబిట్లూ...ఇదే నా జీవితం అయిపోయింది. సాయంత్రమయితే ఒకటే దిగులు... ఈ ఒంటరితనాన్ని ఎలా జయించాలా అని! యువో...."

సైన్లవికి ఆయన్ని చూస్తే జాలేసింది. ఈ వయసులో ఒంటరితనం ఎంత భయంకరంగా ఉంటుందో తమాహించగలదు.

శివాజీరావు మెల్లగా లేచి గ్లాసు చేత్తో పట్టుకుని కిటికీ దగ్గరకి వెళ్ళాడు.

"సారీ... మళ్ళీ పెళ్ళి చేసుకోలేకపోయారా అంకుల్?" అంది సైన్లవి.

"నిన్నటి వరకూ ఆ ఐడియా లేదు నిన్నటే నా మనసులోకి వెళ్ళి ఆలోచన వచ్చింది. నేను మళ్ళీ పెళ్ళి చేసుకోవడమే మంచిదేమో అనిపిస్తుంది!" అన్నాడు శివాజీరావు.

"గుడ్! గుడ్ ఐడియా!" అంది సైన్లవి.

"నిజమే... కానీ నేను కోరుకున్న ఆ అమ్మాయి ఒప్పుకోవద్దూ?"

"ఐ....సీ... మీరో అమ్మాయిని కోరుకున్నారన్నమాట! ఎవరంకుల్?"

శివాజీరావు గ్లాసులో వున్న ద్రవాన్ని ఒక్కసారిగా తాగేసి-మెల్లగా వెనక్కి తిరిగాడు. అతని కళ్ళు ఎర్రగా వున్నాయి. ఒక్క అడుగు ముందు కేసి ఆమె కళ్ళలోకి సూటిగా చూశాడు

"ఆ అమ్మాయిని నువ్వే సైన్లవీ!" అన్నాడు అతని మాటలు బుల్లెట్‌లా పేలాయి ఆ గదిలో అతని మాటకు ఆమె అదిరిపడింది.

"ఏమిటంకుల్? మీరే ముంటున్నారు?" అంది అతను తాపీగా ఆమె కెదురుగా కూర్చుని-

"మచ్ షాక్ అవుతావని నాకు తెలుసు సైన్లవీ! ఈ విషయం చెప్పగానే ఎగిరి గంతేస్తానని నేనేం అనుకోలేదు. "

అవును ఎలా అనుకుంటాడు? ఆయన వయసెంత? తన వయసెంత? ఈ మాట అడగడానికి అతనికి ఎన్నివేల గుండెలు? ధైర్యం మాట అటుంచి సిగ్గూలజ్జా ఉండక్కర్లేదూ?

"నువ్వేం ఆలోచిస్తున్నావో నాకు తెలుసు సైన్లవీ! ఈ వయసువాడికి పెళ్ళేమిటి? సిగ్గు లేదా? అనుకుంటున్నావ్ కదూ! అయినా నిన్ను చూశాకే నాకీ ఆలోచన కలిగింది నిన్నూ- నీ అందాన్నీ చూశాక- నాకోతోడువుంటే బావుంటుందనిపించింది. కానీ ఎలా అడగ్గలను? అందుకే అవకాశం వచ్చింది గనుక అడిగాను "

"అవకాశమా? ఏమిటా అవకాశం?" కోపంగా అడిగింది

"అదే టాప్స్ గొడవలోంచి బయటపడేస్తే నేనడిగింది ఇస్తానన్నావ్‌గా? నేనాశించిన ప్రతిఫలం ఇదే!"

"మోసం! దగా! నువ్వు నా మీద ఆశతో. "

"ప్లీజ్! ఆవేశం తగ్గించుకుని ఆలోచించు సైన్లవీ! నేను నిన్నేమీ మోసం చెయ్యలేదు. మనది, బిజినెస్ డీల్! నువ్వడిగిన పని నేను చేస్తే- నే నడిగింది నువ్విస్తావ్! ఇందులో దగా ఏముంది?"

"నువ్వేం అనుకున్నా నేనిచ్చిన మాట తప్పను. నువ్వు నా మీద ఆశతో ఇలా ప్రవర్తిస్తే నేనేం చేయగలను? నువ్వు నన్ను పెళ్ళి చేసుకుంటావా?"

"ఇప్పుడు చింతించి ఏం లాభం ?

"ఇట్సాల్‌రైట్ మిస్ సైన్లవీ! నువ్వీ విషయం మర్చిపోవచ్చు.ఇలా ఒప్పందాలు చేసి మాట నిలబెట్టుకోలేని వాళ్లని చాలా మందిని చూశాను.. " అన్నాడు శివాజీరావు.

చివ్వున తలెత్తి చూసింది సైన్లవి.

"అలా మాట తప్పడం ఈ సైన్లవికి అలవాటు లేదు!"

"అంటే అంటే మిస్ నన్ను పెళ్లి చేసుకుంటావా?"

"నీ కోరిక అదే అయితే నేనసిద్ధమే !"

"ఆవేశపడకు సైన్లవీ! బాగా ఆలోచించు..." అన్నాడు శివాజీరావు. సైన్లవి అంత తేలిగ్గా ఒప్పుకుంటుందని ఊహించలేదతను!

"ఆలోచించడానికి ఇది నువ్వనుకున్న విషయం కాదు మైడియర్ బ్యాంకర్! ఇది బిజినెస్‌కి సంబంధించింది. నువ్వు కోరిన కోరిక ఎంత అసమంజసమైందో నువ్విద్దరికీ తెలుసు. అయినా వారే ఒప్పందముంటూ జరిగింది గనుక దాన్ని గౌరవించడం వాదర్మం-బాధ్యత! ఇక రెండో ఆలోచనకి తావు లేదు" అంది సైన్లవి.

"నీకు నా మీద చాలా కోపం వచ్చినట్లుంది కదూ!" అదోలా నవ్వింది సైన్లవి.

"నా మీద నాకుతప్ప మరెవరి మీదా కోపం లేదు మిస్టర్ రావ్! ఓకే ... లీవిట్! అదే సైలెన్స్ విషయం...అంటే పిస్టమ్స్ కార్పొరేషన్ విషయంలో ఏం కావాలో ముందే చెప్పు...ఇవ్వగలిగితేనే ఒప్పుకుంటాను లేకపోతే డీల్ కాన్సిల్ చేసుకుంటాను...." అంది సైన్లవి.

శివాజీరావు నవ్వి- దానికి వాకేమి అక్కర్లేదు. ఎందుకంటే ఇప్పుడు నువ్వు నాకు కాబోయే శ్రీమతివి! పో... ఆసైలన్ లాంటి వాళ్ల ముందు నువ్వు తలవంచుకోకుండా చెయ్యడం వాదర్మం!"అన్నాడు.

"ఓ! ఒక డీల్‌కి నేను 'సే' చేస్తే రెండోడీల్ ఉచితమన్నమాట! అంటే బోనస్! గుడ్! అసలైన బిజినెస్ మాన్‌లనిపించావ్!"అని లేచి నిలబడి "ఓకే మిస్టర్ రావ్! ఓ నెలగడచిన తర్వాత నీ ఇష్టమొచ్చిన డేట్ ఫిక్స్ చేసుకో! ఈలోగా నేనేదో నీ పెళ్లన్నయినట్లుగా పిచ్చి పిచ్చి వేషాలు వెయ్యకు. నన్ను కలవడానికి ప్రయత్నించకు! గుడ్‌బై!" అంది సైన్లవి.

"థాంక్స్!ఇంకో కూల్‌డ్రింక్ తాగి వెళ్ల రాదూ?" అన్నాడు.

"వో థాంక్స్! నేనిప్పుడు చాలా కూల్‌గానే ఉన్నాను-"అని లేచి విసురుగా బయటకి నడిచింది సైన్లవి.

(ఇంకా వుంది)

టాప్‌స్టార్

పాత్ర పోషణ, సన్నివేశాలు చాలా బాగున్నాయి. చల్లా వారికి, పత్రిక సంపాదకులకు అభినందనలు.

బుర్రా కనకాంబరము,
దుగ్గిరాల, గుంటూరు జిల్లా.

సామాజిక స్పృహ నుండి అనుసంధించిన అస్త్రం టాప్‌స్టార్. పాఠకులను అమితంగా ఆకర్షిస్తూ చదువుతున్నంతసేపు మనస్సును ఉత్కంఠతో ఊపేస్తూంది. రచయిత మేధాశక్తి, సమాజ విశ్లేషణ అద్భుతం.

జి. వెంకటరమణ,
జి. శేషవేణి, బున్ని.

శ్రీ చల్లా సుబ్రహ్మణ్యం గారికి,

మా దినపత్రికలో మీరు రాస్తున్న "టాప్‌స్టార్" చాలా బాగుంది. మీ కలం నుండి మరిన్ని మంచి సీరియల్స్ కోరుతున్నాం.

శ్రీ రాజ్,
చింతలూరు.

అక్షరవీథి

జీవనదర్పణం- శ్రీమద్రామాయణం

(శ్రీమద్రామాయణము-బాలకాండము, ప్రచురణ : ఆర్ష విజ్ఞాన ట్రస్ట్, ప్రతులకు : శ్రీ సమిడిమంటం శ్రీరాములు, శ్రీరామనదనమ్, ప్లాట్ నం : 1361, రోడ్ నం : 45, జుబ్లీహిల్స్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ, హైదరాబాద్-500 034, వెల : రు. 60.)

కావ్యకళా శిల్పమున రామాయణము పోలమరు రచనముల దలదన్నుచున్నది. అవాధ మత భావములు రామాయణమునందు అంతటను వ్యాప్తములై యున్నవి. ఇలియడ్, ఓడిసీలను రామాయణ మహాభారతములతో బోల్చుట అటికా, ఫీపీలీ వదులను పిందు గంగా వదులతో బోల్చుటయే" అని వర్ మోనియర్ విలియమ్స్ వాల్మీకి రచితమైన రామాయణమును ప్రస్తుతించారు.

ఆదికవి వాల్మీకి కవిత మధుర రసాలంబన పూర్ణమైనది. వాల్మీకి రచన గురించి ఒక నానుడి వుంది- బాలురకైన మలభముగా అవగతమగునవి, పండితులకైన అగమ్యమైనదని! రచనా మాధుర్యమున బాలురను తనలో ఇముడ్చుకొని విశ్లేషణ పళమున పండితులకైన అందనది అయిన ఒకానొక ఇక్షణము వాల్మీకి రచనలో వుంది. అలాటి రామాయణానికి ఎన్నో వ్యాఖ్యానాలు, టీకలు, అనువాదాలు వెలువడ్డాయి. వాటిలో హైదరాబాద్ ఆర్ష విజ్ఞాన ట్రస్ట్ వారు ప్రచురించినది ఒకటి.

ఇది శ్రీ చదలవాడ మందరరామశాస్త్రులుగారి పరమార్థ చంద్రికా వ్యాఖ్యానము 'తోడు'గా ఆచార్య పుల్లెల శ్రీరామచంద్రుడుగారు రచించిన బాలానందినీ వ్యాఖ్యతో కూడినది "ఆర్ష సంస్కృతికి మూలకందమైన గ్రంథరాశిని టీకాతాత్పర్య విశేష సహితంగా ప్రకటించాలనే ప్రధానోద్దేశంతో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులు, గౌరవనీయులు అయిన శ్రీ సమిడిమంటం కోదండరామయ్యగారి అధ్యక్షతన ఆర్ష విజ్ఞాన ట్రస్ట్ అనే పేరుతో ఒక ధర్మ సంస్థ వెలకొల్ప బడింది" అని ముందు మాటలో పెర్కొన్నారు. ఆ ప్రయత్నంలో తొలి ముద్రణ రామాయణ బాలకాండము. శుభం!

ఇక ఈ వ్యాఖ్యాన గరిమ తొలి శ్లోక వ్యాఖ్యతోనే ప్రకటితమవుతోంది. "తమః ప్రాధ్యాయ విరతం" అనే ఈ శ్లోక వ్యాఖ్యలోని విశేషాంశాలు సహృదయ రమణీయంగా వున్నాయి. వాల్మీకి బోయవాడనే కథను విరాకరిస్తూ అతడు భృగువంశమునకు చెందిన ప్రచేతసుని కుమారుడైన ఋక్షుడనే విషయాన్ని బ్రహ్మకైవర్త, విష్ణుపురాణాలలోని ఆకరాల ద్వారా విరూపించారు. వాల్మీకి అనే పేరు అతని తపస్సిద్ధతను తెలిపే పొరుష నామమని నిర్ధారించారు. ఇలాగే అవసరమైన చోటులలో నామౌచిత్యాలను, నాటి వ్యుత్పత్తులను తెలుపుతూ ఒకవంక రామాయణ వివరణను మరోవంక భాషా పాటవాన్ని పరితలకు అందించే ప్రయత్నం చాలా పరకూ సఫలీకృతమైంది.

బాలకాండములో విపుల వ్యాఖ్యానాపేక్షితములైన శ్లోకములు రెండున్నవి. ఒకటి "రామస్య దయితా భార్యా నిత్యం ప్రాణసమాహితా, జనకస్య కులజాతా దేవమాయేవ నిర్మితా" అన్నది. దీనిలో "దేవమాయేవ నిర్మితా" అనుదానికి "నుందోపసుందులను మోహింపజేయుటకై నిర్మింపబడిన దేవమాయవలె (తిలోత్తమవలె) లేదా అమృత మథనానంతరము రాక్షసులను మోహింపజేయుటకై సృజింపబడిన విష్ణువు యొక్క మాయామోహినీ రూపమువలె" అనే అర్థాలను గోవిందరాజాది సంప్రదాయక వ్యాఖ్యలను అనుసరించియే రచించారు. అయితే వాల్మీకి తన రచనలో సీతకు ఇచ్చిన స్థానాన్ని నిశితంగా పరిశీలిస్తే యీ అర్థాన్ని ఆశించలేదేమో అనిపిస్తోంది. దీనికి కారణం "రహస్యం చ ప్రకాశం చ యద్వృత్తం తస్య ధీమతః, రామస్య సహితోమిత్రే రాక్షసానాం చ సర్వశః, వైదేహ్యాశ్చ యద్వృత్తం ప్రకాశం యదిచారహః తచ్చాప్యవిదితం సర్వం విదితం తే భవిష్యతి" అనే శ్లోకాలు ఇక్ష్వాకు సహితుడైన రాముడు, సర్వ రాక్షసుల రహస్య ప్రకాశ వర్తనములు, రహస్య ప్రకాశయుక్తమైన వైదేహి యొక్క చరిత్రముకూడా నీకు తెలుస్తుంది", ఇక్కడ "వైదేహ్యాశ్చ" అంటే "సీతాదేవి యొక్కయు (అసీ శబ్దమునే భరతాదుల యొక్కయు అని గ్రహింపవలెను) అని వ్రాశారు. సీతారాముల అవినాభావాన్ని పదిలపరిచేతంగా 'వైదేహ్యాశ్చ' అని ప్రారంభించడంలో వాల్మీకి ఉద్దేశ్యం ఏమై వుంటుంది అనే ప్రశ్నకు సమాధానం కావాలి. ఆ సమాధానం వాల్మీకి దృష్టిలో సీతాస్థానాన్ని ప్రకటిస్తుంది. "ప్రజాపత ప్రసన్నా హి మైథిలీ జనకాత్మజా!"

రామాయణ వ్యాఖ్యానాలపై గోవిందరాజాదుల ప్రభావం అధికంగా కనిపిస్తుంది. దానితో వేదాంత పరమైన భావగాంభీర్యం అధికమవుతూ వుంటుంది.

ఇంత బృహత్ప్రయత్నాన్ని చేపట్టి సాధిస్తున్న ఆర్ష విజ్ఞాన ట్రస్టుకీ దాని కార్య నిర్వహణాధ్యక్షులు పీలింరాజు వెంకట శేషయ్యగారికీ మరోసారి అభినందనలు. రామాయణం మనందరిదీ- దానిని చదవటం మనని మనం చదువుకోవటం, విశ్లేషించుకోవటం కనుక కొని చదివి తీరవలసిన పుస్తకమని పాఠకులకు గుర్తు చేయవక్కర్లేదనుకుంటాను.

-వల్లభాచార్య

మేజిక్ నేర్చుకోవాలనుందా?

తెలుగులో ప్రొ. బి.వి. పట్టాభిరామ్ మాయా వినోదం రెండు భాగాలు తరువాత మేజిక్ నేర్చుకోనేవారికి బోన్ 'ఇంద్రజాలం' పుస్తకం మంచి ఆస్కారం కల్గించింది. ఇప్పుడు ఆయన రాసిన మరో పుస్తకం "మాయాబజార్" కూడా అంతే ప్రాధాన్యతను సంతరించుకుంటుంది.

గతంలో ప్రచురించబడిన అంశాలు కొన్ని ఉన్నా, మొత్తం మీద కొత్తదనం, కొత్త అంశాలు 'మాయాబజార్'లో ఉన్నాయి. కేవలం మేజిక్ ట్రిక్‌లతో సరిపెట్టకుండా వివరన మేజిక్ రంగానికి చెందిన "జనరల్ ఇన్ఫర్మేషన్" ఇవ్వడం ఈ పుస్తకం విలువను పెంచింది. ఈ వివరాలు మేజిక్ నేర్చుకోవాలనుకొనే వారు, మెజీషియన్లు తప్పనిసరిగా తెలుసుకోవలసిన అవసరం ఉంది.

చిక్కంతా ఒక్కచోటే, రెండు మేజిక్ పుస్తకాలలో, పత్రికల్లో మేజిక్ అంశాల్లోను రాసినంత మాత్రాన తాను మేజిక్ విద్యవాన్ని తీసుకొచ్చినట్లు తనకు తాను ఉపోద్ఘాతంలో ప్రకటించుకోవడం బాగోలేదు. అలాగే "పిరికలో"మా 'పంచమం'లోనూ బోస్ గురించి చెప్పటంలో ఉన్నదానికంటే, 'అతి'ని ప్రదర్శించారు. 'బోస్' మేజిక్ పరంగా చాలా రచనలు చేయవచ్చేమేగాని, విద్యవాలు, సంచలనాలు సృష్టించేంత మెజీషియన్ కాదు. తన పుస్తకంలో తన గురించి ఎక్కువగా ఉండడం వల్ల మాత్రమే: ఈ విషయం చెప్పవలసివచ్చింది మొత్తంమీద బోస్ మంచి "మేజిక్ రచయిత". "మాయాబజార్" ఉపయోగపడే పుస్తకం.

- మెజీషియన్ క్రాంతికార్

[మాయాబజార్
రచన:మెజీషియన్ 'బోస్'
ప్రచురణ:శ్రీ మహాలక్ష్మి బుక్ ఎంటర్ ప్రైజెస్
సైజు : 1/8 క్రౌన్, పేజీలు : 200,
వెల : 20 రూ.లు
దొరుకుచోటు :
శ్రీ మహాలక్ష్మి బుక్ ఎంటర్ ప్రైజెస్,
మ్యూజియంరోడ్,
విజయవాడ-520 002.]

అక్షర సూర్యుడు

ఏ సాహిత్య ప్రక్రియైన సమాజము - దాని ఆర్థిక త్వగతిని యిరుమగా కేసుకొని పరిభ్రమించాల్సిందే. ప్రగతిశీల రచయిత వున్న స్థితికంటే, వుదాత్తమైన దాన్ని మూహిస్తాడు, కాబట్టి వాస్తవ స్థితిని విమర్శిస్తాడు. "మహత్తరమైందని న్యాయంగా పిలిచిన సాహిత్యం మెన్నడుకూడా, సాంఘిక జీవిత దుర్గిన్యాయాన్ని కీర్తించలేదు - జీవితదోషాల్ని, జనుల లోటుపాట్లన్నీ, నిర్దాక్షిణ్యంగా, కళ్ళకు కట్టేటట్టు చిత్రించి, వాళ్ళు (బైరన్, షెల్లీ, స్పెన్సర్, టాల్‌స్టాయ్ మొ.వారు) వున్నతమైందానికోసం తపనని వుద్దీపింపజేశారు. బోధించారు" అని గోర్కీ వ్యాఖ్యానించారు. కాబట్టి "రెండు రెళ్ళు నాలుగన్నందుకు గూండాలు గంద్రాళ్ల విసిరేలోక" స్థితికి ప్రగతిశీలియైన యే రచయితైన తప్పనిసరిగా స్పందిస్తాడు సమాజంలోని దగా, మోసం, కుట్ర, కుయుక్తుల పీకటికోణాల్ని తన కలం ఆయుధంతో చీలుస్తున్నాడీ 'అక్షర సూర్యుడు'. 'అక్షరసూర్యుడు' అని పేరు పెట్టిన యీ కవితా సంపుటిలోని మొదటి కవిత 'అక్షర సూర్యుడు' గొప్ప కవితా ఖండిక.

అక్షరాలను క్షవరం చేయబోయి అక్షర శిల్పితే శిక్షపేస్తే చిరుచేతుల్లో బలపాలు గునపాలై వల్యమన స్కూల గుండెల్లో దిగబడతాయి.

సూర్యుడు లేకపోతే లోకానికి వెలుగులేదు అక్షర సూర్యుడు లేకపోతే అజ్ఞానమే మిగులుతుంది అక్షర శిల్పికి శిక్ష వేయాలనుకునే వ్యవస్థ తన గుండెల్లో గునపాలు గుచ్చుకున్నట్లే.

'అక్షరసూర్యుడు' కవితా సంపుటిలోని మొత్తం 37 ఖండికలలో 'కీటుకు' 'వది సంక్తుల గుణకారం' మొదలైన కొన్నిటిని మినహాయిస్తే కవి 'ఒబ్బిని' అక్షరాయుధాల్ని మిగతా ఖండికలలో చొప్పించాడనే చెప్పాలి 'ఈ ప్లాస్టిక్ ప్రపంచంలో' బతుకుని ఎక్కాల పుస్తకంగా ముద్రిస్తూ 'ప్రతిదేహం తూటాలతో ఒళ్ళు నొక్కించుకుంటూంది' 'అయినా ఇక్కడ యుద్ధవర్తమే కురవడంలేదు. అని ఆవేదన చెందుతున్నారీ కవి. బతుకుని ఎక్కాల పుస్తకం' తో పోల్చడం మంచి ఎక్స్‌ప్రెషన్. అణగారే అర్తులలో ఆక్రందనేగాక అగ్నిగోళం బ్రద్దలయ్యేంత తిరుగులాటు తత్వం రావాలని యీ కవి కోరుకుంటున్నాడు. అమాయకులైన, నిన్నపోయ ప్రజానీకం యేవిధంగా దగాకోరుతనానికి గురవుతుంది, ఉరితాళ్ళ పుచ్చుల్లో గుచ్చుకుపోతుంది చక్కగా చిత్రించాడు 'మనం' అనే ఖండికలో ఒబ్బిని

శెలవు రోజని ఆదివారంనాడు పొద్దున్నే శ్రీమతి యిచ్చిన కాఫీ సేవించి తను చెప్పిన పరుకులు తెచ్చేందుకని బజారుకి బయలుదేరాను ఇలాంటి సాధారణ వచనాలు కవిత్వంలో చోటు తేనుకోకుండా జాగ్రత్తపడాలి. ఇదే విషయాన్ని వ్యక్తం చేయటం తప్పనివారి అనుకుంటే యింకా సానబట్టి కవితాత్మకంగా చెప్పాలి.

కుందుర్తి కృషివలన వచన కవిత యీనాడు మూడు సంపుటాలు, ఆరు సంకలనాలుగా వర్ధిల్లుతుంది ధ్వనుల సమ్మేళనం సంగీతం కావాల్సే, గణాలను పేర్చి ఛందస్సులో బంధించిన ప్రతిదీ పద్యకవితగాదు అలానే వచన కవితకుకూడా ప్రతిభ సాధన, నిరంతర అధ్యయనం అవసరం.

ప్రజలను, పత్రికలను జోకొట్టి, మగతలో వుంచి రాజకీయ, అర్థ, అంగబలం వున్నవాళ్ళు ప్రజల 'గుండెలు వండి నంజుకుంటూ, రసం దానాలు' చేస్తున్నారని కసికసిగా విరుచుకుపడ్డారు. ఈ పాఠకులు "కైలవి మీకు తెలిసుకుండానే మీచుట్టూ, పొతుకున్నట్టు" చేస్తున్నారని, "నాకు తెలిసిపోయింది" కాబట్టి మీరు "ఆలోచనలు తెగిపోయినవాళ్ళు" అని "ఆలోచనలు తెగిపోయినవాళ్ళు" అనే కవితా ఖండికలో ప్రజల్ని హెచ్చరిస్తున్నారు.

ఈ కవితా ఖండికలో హెచ్చుభాగం నేటి సామాజిక అస్తవ్యస్త స్థితిని, అధికార యంత్రాంగాన్ని తిప్పే దొరల దొస్తాన్ని, 'నతి' లాంటి సాంఘిక క్రూరదురాచారాన్ని, అసమానాలకు గురవుతున్న శ్రమజీవుల నిన్నపోయతని యీ కవి చాలా తీవ్రంగా విరసించాడు. చేతేతులా రాజేసుకుంటున్న కార్మికులకి "సామూహికంగా మండిపోతున్నామనం" అని చెపుతూ కార్మికుకు కారణాలమకూడా చెప్పాడు. అనంతరం చేయవలసిన ఆచరణను కవినం మాచవా మాత్రంగా మారిస్తే యింకా బాగుంటుంది 'గ్రూప్పాటో', 'వికారపు వాంతులు', 'యుద్ధ మేఘం' వ్యంగ్యాత్మక కవితలు 'వెన్నెల యింకిన చంద్రుడు' గొప్ప స్మృతిగీతి (ఎలిజీ)

భావగాఢతని, స్పష్టతని అలవరచుకుంటే యీ కవి 'ఒబ్బిని', కవితాకాశంలో 'అక్షరసూర్యుడు'గా ప్రకాశిస్తాడని ఆశిద్దాం.

['అక్షరసూర్యుడు' 'ఒబ్బిని' వెల రూ. 10/- ప్రతులకు, ఒ. పద్మావతి, 6-5-82/1 భవానినగర్, దిల్‌సుక్‌నగర్, హైదరాబాదు-500660.]

- తాటి శ్రీకృష్ణ

కొత్తపుస్తకం

పుట్టని బిడ్డకు తల్లిఉత్తరం (నవల)- ఆంగ్లమూలం: ఒరియానా ఫాలసీ, అను: ఓల్గా.

ఫెమినిస్ట్ స్టడీ సర్కిల్ ప్రచురణ, 1/8 క్రౌన్, VI+118 పుటలు, వెల రు 8-00, ప్రతులకు. ప్రగతి బుక్ హౌస్, మ్యూజియం రోడ్, విజయవాడ-2, నవయుగ బుక్ హౌస్, సుల్తాన్‌బజార్, హైదరాబాద్; ఫెమినిస్ట్ స్టడీ సర్కిల్, 231/ఎ, రోడ్ నెం.36, జుబ్లీ హిల్స్, హైదరాబాద్-34

Corporate Social Accountability in India Dr. G.R.S.Rao.

Form of Free Enterprise Publications, 1/8 Crown 12 pages.

India's Balance of payments Problem Jiban K. Mukhopadhyay.

Forum of Free Enterprise Publication, 1/8 crown, 20 pages. Annual membership fee is Rs 50/- (entrance fee, Rs. 50/-) and Associate Membership fee, Rs. 20/- (entrance free Rs 10/-); for further patriculars, write to the Secretary, Forum of Free Enterprise, 235, Dr.Dadabhai Naoroji Road, Post Box No. 209, Bombay-400 001.

జ్యోతిష సరస్వతి (జ్యోతిష విద్యాభ్యాసమునకు అనువైన పుస్తకం)-వోలేటి రామనాథశాస్త్రి)

చంద్రకళా జ్యోతిషాలయం ప్రచురణ, 1/8 క్రౌన్, 80 పుటలు, వెల రు 5-00, ప్రతులకు: చంద్రకళా జ్యోతిషాలయం, పురిటిపెంట, విజయనగరం జిల్లా, పిన్ 531275

సంక్రాంతి (కవితాఖండం)-తుమ్మల సీతారామమూర్తి.

రచయితలకు, ప్రచురణ కర్తలకు గమనిక

'సాహితి' సమీక్షార్థం పుస్తకాలు పంపేవారు రెండు ప్రతులు 'సంపాదకుడు (సాహితి), ఆంధ్రపత్రిక దినపత్రిక, గాంధీనగర్, విజయవాడ 520 003' చిరునామాకు పంపించాలి పుస్తకం అందిన వెంటనే మరునటి సోమవారం'సాహితి'లో కొత్త పుస్తకం' శీర్షిక కింద పుస్తకం వివరాలు ప్రచురిస్తాం విపులమైన సమీక్ష అవసరమని భావించిన పుస్తకాలను 'అక్షరవీథి' శీర్షిక కింద నాలుగైదు వారాలలోపు సమీక్షింపజేస్తాం

సంపాదకుడు

1/8, 58 పుటలు, వెల రు 5-00; ప్రతులకు శ్రీ తుమ్మల సీతారామమూర్తి, అప్పికట్ల (పోస్టు), బాపట్లమండలం, గుంటూరు జిల్లా, పిన్: 522310

శ్రీమదాంధ్ర మహాభారతము (విరాటపర్వం) జనహిత వ్యాఖ్య-వ్యాఖ్యాతలు: డా. తిప్పాభట్ల రామకృష్ణమూర్తి, డా.సూరం శ్రీనివాసులు, శ్రీ మేడూరి , లక్ష్మీనారాయణమూర్తి, డా. శ్రీపాద సత్యనారాయణ, శ్రీ జన్నాభట్ల వీరేశ్వరశాస్త్రి).

1/8 డెమి, 1218 పుటలు, పూర్తి రెగ్జిన్ బైండింగ్, వెల రు 150-00 (అక్టోబర్ 15 వరకూ తగ్గింపు వెల [illegible] 90-00) ప్రతులకు [illegible]యన్ జి కుమార్, [illegible]22, విజయపురి సౌత్-522439.

భారతదేశం బాగుపడాలంటే (సామూహిక వ్యవసాయం ఒక్కటే పరిష్కార మార్గం) మొదటిభాగం-తుమ్మల గోపాలకృష్ణయ్య.

నవసమాజ పబ్లికేషన్సు, 1/8 క్రౌన్, వెల రు 4-00, ప్రతులకు నాస్తిక కేంద్రం, బెంజిలింపేటి, విజయవాడ; తుమ్మల గోపాలకృష్ణయ్య, అశోక్ నగర్, విజయ[illegible]520 007

కవిత్వమొక తీరని దాహం

సముద్రమా! నీకు సలాం

కొన్ని ప్రయోజనాల్ని ఆశించి
కొన్ని పరిస్థితులతో రాజీపడి
కొన్ని పరిధిలకు లోబడి
సుదీర్ఘ ప్రస్థానంలో
అప్పుడప్పుడు అక్కడక్కడ
నది మాత్రమే ఒదిగిపోతోంది.

ఎన్ని తుఫానులు లేచినా
ఎన్ని అగ్ని పర్వతాలు విస్ఫోటించినా
ఎన్ని క్రోధాలు అలలలుగా చెలరేగినా
సముద్రం మాత్రం ఎవరికీ తలవంచదు
నువ్వు పోరాట పుటల అలల సంపుటి కడలివైతే
సముద్రమా! నీకు సలాం.

రోజూ తినడమే కాదు
రోజూ నిద్రపోవడమే కాదు ప్రతి ఉదయం కుంటుంబం కోసమే కాదు
అది దక్షిణాఫ్రికా నైతేనేమి
అది అస్సాం అయితే నేమి
అది లావా చిమ్ముతున్న ఆంధ్రప్రదేశైతేనేమి
పోరాటం ఎక్కడ పురుడు పోసుకుంటుందో
ఎక్కడ చేవగల కొమ్మ చిగురిస్తుందో
అక్కడ నిన్ను నువ్వు అంకితం చేసుకుంటావు
గెలనిచ్చిన తరువాత నరికివేయబడే అరటిలా
నువ్వు పదఘట్టనల పోరాట ప్రతిధ్వనివైతే
ప్రతిధ్వనీ నీ కు సెల్యూట్

అది జీవితమైతేనేమి
నువ్వు జీవితావగాహన పెంపొందించే కర్మాగారానివి.
అది జైలైతేనేమి
నువ్వు అడుగడుగునా విస్తరిస్తున్న కవిత్వానివి
అది కోర్టు అయితేనేమి
నువ్వు స్వేచ్ఛకోసం బిగించిన పిడికిలి శక్తివి
నువ్వు నిరంతరపోరాట పటిమను సంతరించుకునే
సముద్ర ఘోషవి, సమర భాషవి.
నీకరస్పర్శ
ఉదయం ప్రాచీరేఖపై సూర్యుణ్ణి ఆలింగనం
చేసుకున్న అనుభూతి

- జూకంటి జగన్నాథం



నల్లకలువలు

లూనన్ కథ 'పిచ్చివాడి డైరీ' చదివితే మనుషుల్ని మనుషులు పీక్కుతినే వ్యవస్థ నగ్నస్వరూపం కళ్లకు కడుతుంది. ఒక నిస్సహాయత, వెరపు, ఆగ్రహం ఏకకాలంలో చుట్టుముడతాయి ఈ కథ చేబూడుతుంది. వెంటాడుతుంది అతలాకుతలంచేసి కుదిపి కదిపి ఇబ్బందిపెడ్తుంది అంతగొప్ప కథని చెప్పలేంగానీ, తుమ్మేటి రఘోత్తమరెడ్డి రాసిన కథ 'పెండ్లి' లో కూడా ఒక పిచ్చివాడి పాత్రవేసే ప్రశ్నలు మనల్ని, నాజూకైన, మన బతుకుల్ని కాస్త ఇబ్బంది పెడ్తుంది. "అదేరా లంజకొడుకులార రోజూ మనుషుల పీక్కతినెట్లోళ్లు ఇయ్యాల సంసార్ల తిరుగ అన్నం దింటుండ్లేందిరా" అని ఆ పిచ్చివాడు ఓ ప్రశ్న బాంబులో పేలుస్తాడు మనుషుల్ని, మనుషులు పీక్కుతినే మనందరి సమూహాన్ని వ్యవస్థను ఈ పిచ్చివాడి ప్రశ్న నవాల్ చేసినట్లుగా వుంటుంది 'పెండ్లి' కథ మొత్తంగా బిగువులేదు అది వేరే విషయం. కానీ, ఈ కథ లేవనెత్తిన కొన్ని ప్రశ్నలు బాగున్నాయి కరీంనగర్, ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాల్లో గోదావరికి 'ఆ పక్కా, ఈ పక్కా' విస్తరించివున్న బొగ్గుగనుల ప్రాంతం 'సింగరేణి' నల్లవజ్రాన్ని నాగరిక ప్రపంచానికి అందించే తాము మాత్రం చీకటి బొగ్గులా మాడిపోతున్న కార్మికుల కథలూ, వ్యథలూ ఈమధ్య వెలుగు చూస్తున్నాయి. శిన్జులేవరూ తొంగిచూడ సాహసించని చీకటి గనుల్లోకి ఇప్పుడిప్పుడే గనుల్లో పనిచేసేవాళ్లు, గనుల జీవితాలతో ఏదో రకంగా సంబంధం ఏర్పరచుకున్నవాళ్లు, నేర్చుకున్న అక్షరం నిలవనివ్వని పరిస్థితుల్లో కథలూ, గాథలుగా మలుస్తున్నారు. అచ్చంగా బొగ్గుగని కార్మికుల జీవితాల గురించిన 15 కథలు, ఇతర రెండు కథలూ కలిపి గోదావరిఖని 'అలంపి' ప్రచురణకర్తలు ఇటీవల ఒక కథా సంకలనం వేశారు. పేరు 'నల్లకలువలు' 'కోల్ బెల్ట్' అనే పత్రికను కూడా నిర్వహించిన 'అలంపి' ప్రచురణకర్తలు తమ రెండవ ముద్రణగా ఈ కథా సంకలనం వేశారు వీరి మొదటి ప్రచురణ 'నల్లవజ్రం' నవలకూడా మంచి ఆదరణ పొందింది ఉత్తమ లక్షణాలున్న నవలగా పాఠకులు స్వీకరించారు 'పెండ్లి' కథ ఈ సంకలనం లోనిదే

ప్రకాశకులు కొంచెం చొరవ తీసుకొని ఈ సంకలనంలోని కథలను మూడు రకాలుగా విభజించారు మొదటిరకం కథలు జీవితాన్ని ఉన్నదున్నట్టు చిత్రించినవని, రెండవరకం కథలు అంతర్మథనాన్ని చిత్రించినవని, మూడోరకం కథలు తమకు తోచిన రీతి పరిష్కారాలు వెదుక్కుని పెనుగులాడేవని ప్రకాశకులు అన్నారు నిజానికి కథలకి ఇలాంటి విభజన మనసులో ఆలోచనను బహిర్గతం చేస్తుంది పైన పేర్కొన్న విభజనలోనే అన్ని కథాలూ ఒదగాలని లేదు నిజానికి సంకలనంలో కథలు అలా ఎక్కడికక్కడ ఒదగనూలేదు

ఈ సంకలనంలోకల్లా ఎన్.ఆర్. నవన్‌కుమార్ (నల్లవజ్రం రచయిత) రాసిన శత్రువు కథ చాలా మంచి కథ. పల్లెటూరిలో శ్రమించి బతుకు వెళ్ల దీసుకునే సుగుణ, లింగయ్యలది ఒక జంట ఇద్దరికీ పనివున్న పరిస్థితులు దుర్భరదారిద్ర్యంలోనైనా, సున్నితమైన మానవ సంబంధాలు, ఆప్యాయతలు, నిగురించిన పరిస్థితులు. తీరా కాలరీకి వస్తే ఏముంది ఉత్త ఎండమావి ఎడారిలాంటి పరిస్థితుల్లో జీవంలో జీవజిలాడిన ఈ జంట పరిస్థితులవల్ల ఎండిపోతుంది ఒకరికేమో ఎడతెగని పనిభారం అమ్మాయికేమో అసలే పని లేనితనం చిరాకులు, పరాకులు, చివరికి ఒకరంటే ఒకరికి అసహ్యం, ద్వేషం, కొట్లాట, భర్త కన [illegible] ర్యను తంతాడు ఎందుకిలా జరుగుతున్నది. దీనికి [illegible] కారణమేమిటి ? అని సుగుణ, లింగయ్యలకు ఆలోచనైతే వస్తుంది కానీ, విడమరిచి చూసుకునే చైతన్యం ఎక్కడుంది? సుగుణ, లింగయ్యలను శత్రువులుగా చేసిన అసలు శత్రువు విశ్వతన్యరూపం వాళ్లకి ఎవరు తెలియజెప్పాలి? అదే నమస్య సుగుణ పెక్కిళ్లు వినిపించిన ఈ కథ అచ్చమైన సింగరేణి కార్మికుని జీవితానికి ప్రతీక.

'బతకనేర్చినవాడు' పి రాజేశ్వరరావు కథ ఈ కథ కూడా ఏదో యధాలాపంగా ప్రారంభమై, దోపిడి రూపాలను, ఈ వ్యవస్థలో దోపిడిదారులు చెలామణి చెల్లుబాటు (లెజిటి మైజేషన్)ను అద్భుతంగా కళ్లకు గట్టారు నిజానికి అసలు, పీనలైన పరిరక్షకులే వుంటే ఇవ్వాళ్ల వ్యాపారస్తుల్లో చాలామంది కటకటాల వెనక కటకటాల వెనకవున్న నగంమంది బయటా తిరుగాడాల్సిన పరిస్థితులు. దోపిడి పద్ధతులను వాటి చట్టబద్ధతను వివరించిన ఈ కథకూడా బావుంది. రామశంకర్ రాసిన 'అంతర్మథనం' కథ బావుంది. నాకు తెలిసినంతవరకు రామశంకర్ ఒక కార్మికుని కొడుకు, నిరుద్యోగి అయితేతప్ప ఇంత గొప్ప 'ఫీలింగ్' తో రాయడం సాధ్యంకాదేమో. అల్లం రాజయ్య రాసిన 'చెమటచుక్క' అనే కథ కూడా ఇటీవల ఇదే థీంపై వచ్చింది కార్మికుల కొడుకులు, చదువు అబ్బగానే శ్రమకు దూరమై, 'పలాయనవాదం' లోకి చిత్తగించడం, కానీ, పేగుసంబంధం వల్ల వాదిలో పశ్చాత్తాపం, తెలివిడి గురించిన ఈ కథ మంచి కథ 'ఇంటర్వ్యూ', ఇటీవల సింగరేణిలో ప్రవేశపెట్టిన 'రన్నింగ్' ఇంటర్వ్యూ'ల వ్యథ 'ఫరుదు' బండి శేరాజ కథ, కోల్‌కట్టర్ కొడుకు బదిలీఫిల్లరయ్యే విశాదం కథ. పెట్టుబడిదారీ విధానం మానవ సంబంధాలను విచ్ఛిన్నంచేసి, రాకాసులుగా మారుస్తున్నదని చెప్పే కథ ఎం ప్రదీప్ రాసిన 'రాక్షసులు'

ఈ కథలు పోతే, సంకలనంలో అనవసరంగా చోటుచేసుకున్న పేలవమైన కథలు 'ప్రమాదం', 'ప్రస్థానం', 'జీతం', 'అగ్గి', కథలు ఈ కథల్లో సమస్యలైతే వున్నాయిగానీ వాటిని కథలనేకన్నా, ఏకరువు పెట్టిన రిపోర్టులు అంటే బావుంటుందేమో. మరీ ప్రమాదం కథ అయితే ఉత్త పత్రికావార్తలా వుండి 'ప్రస్థానం', పనిగట్టుకొని సమస్యలను ఏకరువు పెట్టింది 'అగ్గి'లో తీసుకున్న సమస్య అస్పృశ్యత సమస్య అయితే దాన్ని ఇంటినుంచి మొదలేసి బాయిలోకి దిగి లైట్ తెచ్చి, హాస్పిటల్‌కుపోయి, అక్కడ బాల్ ఖానీవేసి, అస్పృశ్యతలో అన్యాయం జరుగుతున్నదని, తేల్చారు. రచయిత వేల్పుల నారాయణ. దీనికన్నా ఈ కథలో మొదటి పేజీలన్నీ నివ్వంకోవంగా తొలగించి చివరి పేజీలు చదువుకుంటే బావుంటుంది.

'భూదేవి' అల్లం రాజయ్య కథ మంచి కథ. రైతు మనవత్వం భూమితో వున్న భవబంధాలను తెంచుకోవడం గురించి హృద్యంగా చిత్రించిన కథ. ఈ కథలో పల్లెల్లో బతుకులేక, అయినకాడికి భూములను తెగనమ్ముకుని, కాలరీలు పట్టుకపోయే మొగిలి వుంటాడు కానీ అతను ప్రధానం కాదు భూమికోసం అంగలార్చి, భూమికోసం ప్రాణం పెట్టిన భూదేవి అనే మువలవ్య ప్రధానం ఈ భూదేవి కథ చదివిన తర్వాత కూడా మనల్ని వదలదు

సింగరేణి కార్మికుల జీవితాలలో నేరుగా సంబంధం లేని కథలు ఈ సంకలనంలో రెండున్నాయి ఒకటి నిరసన రెండు ధీరుడు 'ధీరుడు' కథకు, ఎన్నెస్ ప్రకాశరావు కథ 'పేపర్ టైగర్' కు మధ్య కొంచెం స్వామ్యం వున్నట్టు నాకు తోచింది. చైతన్య రాసిన ఈ కథలో ఒక మూగవాడి చైతన్యం మధ్యతరగతి పిరికి మనవత్వాన్ని బాగా చిత్రీకరించారు.

అరిచి గీపెట్టినా నవలా సాహిత్యం షోకుపల్లి, బడాబాబుల కాళ్లు నాకుతున్న వేళ, కార్లు, మేడలు, చేపాటి ఆకారాల స్థానంలో పిస్తోల్లు, పాలికాప్టర్లు, పేరుకూడా తెలియని తుపాకుల యుద్ధాలు, సెక్స్, హింస సాహిత్యంలో ఊరేగుతున్న వేళ, ఇలా శ్రమజీవుల సాహిత్య రావడం గొప్ప ఆనందాన్నిస్తుంది. 'అలంపి' ప్రచురణకర్తలు అభినందనీయులు. ఈ 'నల్లకలువలు' సాహిత్యాకాశంలో వెలుగులు విరజిమ్మే తారకలవడంలో సందేహంలేదు.

- ఎ. ఎన్.

సాహితి

దేశదేశాల కవితారహస్యం — పాలస్తీనా కవిత

నేను చనిపోలేదు

యుద్ధంలో
నాకళేళ నేను చనిపోతే
నా స్థానాన్ని భర్తీచేయ్ నేస్తం.
నీ బందూకుని గట్టిగా పట్టుకో
స్రవిస్తున్న నా రక్తాన్ని చూసి బెదరొద్దు
పోరెత్తిన గాలివల్ల
గట్టిగా మూయించబడ్డ
నా పెదవుల్ని చూశావా ?
ప్రాతఃసమయాన మూయబడ్డ
నా కళ్ళని చూశావా ?
నేను చనిపోలేదు
నా గాయాల్నిపైతం ఖాతరుచేయకుండా
నిన్ను కేకలేస్తోనేవున్నాను

మోయిన్ బెస్సిసో — అను : విద్యారణ్య కామ్లేకర్

ఆత్మాభిమానం ఆమె చిరునామా

(ఆగస్టు 21 సాహితి తరువాయి)

తొలినాటి చిట్టిపొట్టి పద్యంతోనే ఆమె గొప్ప గుర్తింపు సంపాదించుకోగలిగింది. ఆనాటి రష్యా సామ్రాజ్యానికి రాజధానిగా ఉండిన పెయింట్ పీటర్స్‌బర్గ్ అమ్మాతవకు బ్రహ్మరథం పట్టింది. దీనికి కారణం ఏమిటి? చదువూ సంస్కారాలున్న ఆకర్షణీయమైన యువతి కావడంచేతనే ఆమె కంఠ ప్రాచుర్యం, ప్రాధాన్యం లభించిందనడానికి వీల్లేదు అన్న అమ్మాతవ కావ్య శిల్పమే ఆమె కంఠ ఘనతను తెచ్చిపెట్టింది. 'పూష్కిన్ కవిత, ఆ మాదిరిగానే, అన్న అమ్మాతవ కవిత్వం కూడా అతి సామాన్యమైన పదాలతో చేసే ఇంద్రజాలం' అని ప్రసిద్ధ రష్యన్ కవయిత్రి లరిసవసీల్యేవ రాశారు ఈ ఇంద్రజాలం గురించే - అంటే తన శిల్పరహస్యం గురించి - అమ్మాతవకే అందరికన్నా బాగా తెలుసు. 1936లో ప్రారంభించి 1960లో పూర్తిచేసిన ఒక కవిత (వేగుచుక్కనైపోయి)లో ఆమె ఇలా రాశారు.

'ఇప్పటికీ నామంచి స్తుతిస్తవాలు పొందాలమకుంటున్న
సంగతులు కొన్ని ఉండనే ఉన్నాయి
వేలతల్లి గుండెల్లో, వెరియల్లో - బొరియల్లో
సిక్తిస్తమయిఉన్న నిశ్శబ్దగీతాలను వినిపించాల్సిందే
నేను- ఈ ఇంద్రజాలం ప్రారంభించగానే
వాటంతటవే తెరుచుకుంటాయి. వాకిళ్లు ఆకాశంలో ప్రకాశిస్తాను వేగుచుక్కనైపోయి.'

పూష్కిన్ సాహిత్య వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న కవయిత్రిగా గుర్తింపు పొందడం అమ్మాతవ సాహిత్య కృషికి అవతారిక లాంటిది.

1917 అక్టోబర్ (బోల్షివిక్) విప్లవం విజయం సాధించడానికి ముందే అమ్మాతవ సాహిత్యమూర్తి మత్వం నిర్దిష్టరూపాన్ని సంతరించుకుంది. ఆమె బోల్షివిక్ విప్లవాన్ని సమర్థించిన మాట నిజమేకానీ, అమ్మాతవ ఎన్నడూ మార్క్సిస్ట్ సిద్ధాంతాలపట్ల కట్టుబాటు ప్రకటించలేదు. తన జాతి మరింత మెరుగయిన జీవన పరిస్థితులు సృష్టించుకునేందుకు ఆ విప్లవం దోహదం చేస్తుందని భావించినందువల్లే ఆమె విప్లవాన్ని సమర్థించారు. అందుకే ఆమెను విప్లవ నిబద్ధకవయిత్రిగా చెప్పడంకన్నా, రష్యన్ జాతి అభ్యున్నతికి నిబద్ధమయిన రచయిత్రిగా చెప్పడం సవ్యంగా ఉంటుంది. ఈ లక్షణాన్నే వాలామంది అమ్మాతవ బలహీనతగానూ, లేదా ఆమె 'పరిమితి' గానూ అభివర్ణించారు. అయితే అదే లక్షణం అమ్మాతవ 'బలం' అనీ అదే ఆమె భావవిస్తృతికి నిదర్శనమనీ మరికొందరు భావించారు.

అమ్మాతవ నుంచి ప్రచార కవిత్వం రాబట్టాలని కొందరుపెత్తందార్లు యత్నించి విఫలమయ్యారు అటు తర్వాత నుంచి ఆమె జీవితం ఆటుపోట్లకు అలవాలమయింది. భర్త లేవ్ గుమిల్యోవ్ 'విప్లవద్రోహి'గా చిత్రించి హతమార్చారు అధికార నిరంకుశులు. అమ్మాతవకు చిరకాలమిత్రుడూ, అతి సన్నిహిత శ్రేయోభిలాషీ మహాకవి అలెక్సాండ్స్ బ్లోక్ మరణించారు. నత్తీకవ్ ష్పీదిన్ (షెడిన్), బరిస్ పస్తర్నాక్ లాంటి శ్రేయోభిలాషులు ఆమెను ఆదుకోవాలని చేసిన యత్నాలేవీ ఫలించలేదు అయినానరే, ఆమె చెక్కుచెదరలేదు. అంతర్యుద్ధకాలం నాటి ఆటుపోట్లుమా రెండు విప్లవ ప్రభంజనాలనూ ఎదుర్కొని నిలబడ్డారు ఆ రోజుల్లోనే విదేశాల నుంచి -ముఖ్యంగా పశ్చిమదేశాలనుంచి- అమ్మాతవకు అసంఖ్యాకంగా అభ్యర్థనాలు అందాయి. అయితే అవన్నీ అసంబద్ధమయినవని ఆమె భావించారు.

అసలే దుఃఖంలో ఉన్న నా ఆత్మను
ఈ అసంబద్ధ ఆహ్వానం
మరింత బాధించకూడదనేమో
నా చేతులు రెండూ, నిదానంగా -నిశ్శబ్దంగా
నా చెవుల దగ్గరికి చేరాయి'

అని 1917లో 'అసంబద్ధ ఆహ్వానం' అనే కవితలో స్పష్టం చేశారామె. దేశం వదలిన వెళ్లడానికి ఎన్నడూ ఇష్టపడలేదు. 'అప్పట్లో నేను నిస్సహాయులయిన నా అమాయక జనంతో కలిసి జీవించాను' అని ఆమె రాసుకున్నారు.

నత్తీకవ్ ష్పీదిన్, అలెక్సాండ్ర్ బ్లోక్, మెందిలేస్తామ్, దితర మహామహులు అన్న అమ్మాతవను ఆరాధించారు ఆమెకు దివ్యత్వాన్ని ఆపాదించికొలిచారు. కానీ, ఆమెను ద్వేషించి దూషించిన వాళ్లకూడా కొదవేమీ లేదు 'ఉక్కుమనిషి' స్టాలిన్‌కు ఎందుకో అన్న అమ్మాతను అంటే ద్వేషం. ఎప్పుడూ తన 'వేటకుక్కల్ని' ఆమె మీదికి ఉసిగొల్పుతూనే ఉండేవాడు స్టాలిన్‌కి నమ్మకస్తుడూ, నర్మసచివుడూ అయిన ఆంద్రెయ్ జ్దనోవ్ అన్న అమ్మాతవను వేధించడం 'ప్రత్యేక బాధ్యత'గా స్వీకరించాడు. ఈ అణచివేతకు ఆమె ఆవేదన చెందిందేకానీ ఆత్మనిబ్బరానెవ్వడూ కోల్పోలేదు.

అమ్మాతవ విశిష్ట వ్యక్తిత్వాన్ని వివరించే మాటలు కొల్లలుగా చెప్పుకోవచ్చు ఒక్కటి మచ్చుకు చూద్దాం తొలి పంచవర్ష ప్రణాళిక కాలంలో కవులందరూ కలం పట్టి 'కలగానం' ప్రారంభించినప్పుడు అమ్మాతవ ఆ బాటలో ఒక్కముక్క కూడా రాయలేదు. కానీ, కష్టకాలం దాపురించినప్పుడు అందరికన్నా ముందే ఆమె కలం పట్టారు. రెండో ప్రపంచ యుద్ధకాలంలో లెనిన్‌గ్రాడ్ ముట్టడిలో ఉన్న తరుణంలో అమ్మాతవ గొంతు విప్పారు. రష్యన్ల, లెనిన్‌గ్రాడ్ వాసుల సాహసాన్ని ఆత్మగౌరవాన్ని ఆమె తన కవితల్లో ప్రతిధ్వనించారు అన్న అమ్మాతవ కూడా ప్రభుత్వానుకూల ప్రచారానికి దిగజారిపోయిందంటూ 'స్వేచ్ఛాప్రియులు' కొందరు విలపించారు. కానీ ఆమె వాళ్లను ఖాతరు చెయ్యలేదు తన జాతిపట్ల అది తన కనీస బాధ్యతగా ఆమె పరిగణించారు.

బతికుండగా అమ్మాతవను వేధించివవాళ్లను ఈనాడు రష్యన్ జాతి ధిక్కరిస్తోంది. అంద్రెయ్ జ్దనోవ్‌ను అమ్మాతవను వేధించిన నీచుడిగానే సోవియట్ చరిత్ర గుర్తుంచుకుంటివాళ. అతగాడి పేరిట వెలసిన వీధులూ, విశ్వవిద్యాలయాలూ, నగరాలూ, కర్మాగారాలూ ఈనాడు ఆ గుర్తింపును తిరస్కరిస్తున్నాయి ఆమెనూ, అలాంటి మేధావులనూ బుద్ధి జీవులనూ వేధించిన అధికార నిరంకుశ యంత్రాంగాన్నంతటినీ సోవియట్ యూనియన్ ద్వేషిస్తోందీనాడు. వ్యక్తిగా తన ఉనికి ముగించుకున్న తర్వాతనే, అమ్మాతవ 'ఆత్మ'గా రష్యన్ జాతిని ఇంతగా ప్రభావితం చేస్తోంది. ఇదీ అసలు గొప్పతనం అంటే

ఈ వీడాది జూన్ 25న అన్న అమ్మాతవ శతజంత్యుత్సవం ప్రారంభమయింది. సోవియట్ యూనియన్‌లోనే కాక ఫ్రాన్స్, బ్రిటన్, ఇటలీ, అమెరికా, భారతదేశం తదితర దేశాల్లో అమ్మాతవ శతజయంతి వేడుకలు జరుగుతున్నాయి. అమ్మాతవ బతికుండగానే ఇటాలియన్లు ఆమెకు తావర్మినా పురస్కారాన్ని సమర్పించుకున్నారు. ఆక్స్‌ఫర్డ్ ఆమెను అభినందించి తరించింది. పశ్చిమదేశాలనేకం ఆమె కవితలను ప్రచురించాయి. ప్రచారం చేశాయి. వీటన్నిటికన్నా ముఖ్యంచి రష్యన్‌గడ్డనయితే అమ్మాతవ ప్రాణప్రదంగా ఎంచి ప్రేమించిందో అదే గడ్డ ఆమె నువెత్తిన మోస్తోందిప్పుడు.

'బ్రతికి చచ్చియు ప్రజలకెవ్వడు
ప్రతిగూర్చునో వాడెధన్యుడు'

అన్న గురజాడ వాక్కుకు నిదర్శనంగా అన్న అమ్మాతవను చెప్పుకోవచ్చు.

- కిషోర్

పేరడీ కవిత్వంలో సామాజిక దృక్పథం

(ఆగస్టు 21 సాహితి తరువాయి)

ఒక ఆధునిక పేరడిస్టు ఎంకిపాటను అనుసరిస్తూ 'అగ్నిగీతం' పేరుతో సామాజిక స్పృహతో కూడిన పేరడీ చేశాడిలా-

"పడుకుంటే నాకేదో కలవొచ్చినాదీ
కలవొచ్చి వొల్లంత పులకించినాదీ
ఎటుచూసినా జనమంట-నడుమనేనొకడంట
జనమంత గొంతెత్తి కేకలేత్తుండంట్ర
అరుపులకె నాకేమొవణుకొచ్చినాదీ
మందినో నేనే పిడికిలన్నట్టు"

దీనికి 'ఎంకి వయసు' పేరుతో వున్న అసలు రచన సాగుతుందిలా-

"పడుకుంటే నాకేటో భ్రమపుట్టినాదీ!
కడుపులో నెయ్యేసి కదివేసినాదీ!
ఎడతెగని జలమంట!
నడుమనో పడవంట!
పడవెక్కి నా యెంకి వయసమయ్యిందంట!"

ఇక్కడ అసలు రచనలో ఎంకి ప్రియుడు ఎంకిని గురించీ, తామిద్దరి భవిష్యత్తు గురించీ కలగంటే పేరడిస్టు దేశాన్ని గురించీ, దేశ భవిష్యత్తు గురించీ, ప్రజా చైతన్యాన్ని గురించీ కలగంటాడు. 'ఎంకి పాట'లోని జలాన్ని తన పేరడీలో జనంగా మార్చివేశాడు విశ్వనాథవారి 'ఆంధ్రప్రశస్తి' పద్యాల శైలిని అనుకరిస్తూ మరో పేరడిస్టు 'ఆంధ్రుల నుస్తీ' అనే పేరుతో పేరడీ చేశాడిలా-

"వ. పుడమిని పెక్కు మర్మమటులు పుట్టిరి! పెట్టిరి కొత్త పార్టీలన్
పొడివినదేమిలేదుమరి పోకిరి చేష్టతప్ప! సిగ్గులను
విడిచిన వారు, దుర్భరవిభేద స్వభావ దురాంధ ధరణిన్
నడిచెడివారు మనకిపుడు నాయకులేనటే?
తెలుగుదేశమా?"

చందస్సహితమైన ఈ పద్యం పూర్తిగా ఆధునిక రాజకీయ పరిస్థితుల్ని వ్యంగ్యాత్మకంగా ప్రతిబింబిస్తుంది. ప్రస్తుతం పేరడీలు రచించడంలో మహిళలు కూడా ఏ మాత్రం తీసిపోమని నిరూపిస్తున్నారు ఒక మహిళా పేరడిస్టు ఆధునిక సమాజంలో కొంతమంది భర్తలు తమ భార్యల పట్ల ప్రవర్తించే తీరును పేరడీ రూపంలో ఇలా చెబుతుంది-

"కొంతమంది భర్తలు
కోపానికి ప్రతినిధులు
దుర్వాసుడి వారసులు
తాము చెప్పిందే వేదము
శాసించే హిట్లర్లు
కొంతమంది భర్తలు

కలియుగ రావణాసురులు
కట్నాలకు, స్కూటర్లకు
భార్యల్ని వేధిస్తారు"

ఈ పేరడీ శ్రీశ్రీ వ్రాసిన "కొంతమంది యువకులు పుట్టుకతో వృద్ధులు" అనే పాటకు అనుకరణగా భావించవచ్చు.

ఆధునిక మహిళ అన్నిరంగాల్లోనూ పురుషులతో సమానంగా ముందంజవేస్తున్నదని పేర్కొంటూ ఒక పేరడిస్టు పేరడీ చేశాడిలా-

" ఇంటింటై, వధువింటై,గృహమునందినై
స్వయం పీఠిలో
నంటై, గ్రామ సభావిభాగమున కల్లంటై,
స్వతాలుకనై
నంటై, మండల మంతయై, మరియుతా నాంధ్ర
దేశమ్మునై
నంటై, భారతదేశమంతమయి, బ్రహ్మాండాంత
సంవర్తియై"

అసలు రచనలో విష్ణువు వామనవతారమెత్తి బలిచక్రవర్తిని అణిగించే విధానాన్ని పోతన వర్ణిస్తే ఈ పేరడిస్టు అదే శైలిని అనుకరిస్తూ ఆ పద్యాన్ని స్త్రీకి అన్వయించడు ఇక్కడ పేరడిస్టు స్త్రీని వామనునితో పోల్చడం వల్ల ఆధునిక సమాజంలో స్త్రీ ఎంతటి ప్రగతిని సాధిస్తున్నదో చెప్పడానికి బాగా వీలు కలిగింది.

ప్రస్తుతం సినిమా పాటలపై వస్తున్న పేరడీలు బాగా 'హిట్' అవుతున్నాయి. సినిమా పాటలమీద పాఠకులకున్న క్రేజ్ అందుకు కారణం అయితే ఈ సినీగీతాలనే మీడియో ద్వారా కూడా పేరడిస్టులు విమర్శలు కురిపించడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ రకమైన పేరడీల్లో కూడా పేరడిస్టుల నరికొత్త సామాజిక అవగాహన కనిపిస్తున్నది ఉదాహరణకు బాగా పాపులర్ అయిన శంకరాభరణం పాటను అనుకరిస్తూ ఒక పేరడిస్టు ఆధునిక సినిమా స్రేక్షకుని మనస్తత్వాన్ని ప్రతిబింబించే పేరడీ చేశాడిలా-

రాధ సిల్కు మాలినీ
రాధ సిల్కు మాలినీ
నా కలలోన కదలాడి మరిపించె ఆలిని
వ. పాదవరులై, జాదమూర్తులై
భోగాకీర్తులై, జ్వరార్తులై
రాధా పురంగాల శృంగార నాట్యాలు
సిల్కు స్మితాది దిగంబరీ రక్తిగీతాలు—"

ఎంతో భక్తి భావంతో ఒక సంగీతజ్ఞుని ఆరాధనకు ప్రతిరూపమై అసలు రచన సాగితే పేరడీ అందుకు విరుద్ధంగా శృంగార భావంతో రచించడం జరిగింది

పేరడిస్టు అంటే'సాహిత్య నర్కస్‌లో బఫ్యూన్ లాంటివాడు' అని దేవీప్రసాద్ నిర్వచించినట్టుగా పేరడిస్టులు అనేక 'పీట్లు' చేయువలసి వుంది. ఆధునిక పేరడిస్టులు పేరడీని కేవలం హాస్యానికే పరిమితం చేయకుండా సమగ్ర సామాజిక అవగాహనతో దానిని రూపొందించి ఆలోచింపజేసే మైనైన విమర్శక ప్రక్రియగానే భావించవలసివుంది అప్పుడే పేరడీ ప్రయోజనానికి సార్థకత చేకూరుతుంది.

- కొత్వాలు అమరేంద్ర

అన్న అమ్మాతవ గీతాలు

ముందు మాటకు బదులుగా

[యెజ్ఞోవ్‌కు గడ్డుకాలం ఎదురయిన ఆ భయానకమయిన రోజుల్లో లెనిన్‌గ్రాడ్‌లోని కారాగారం బయట క్యూలో నిలబడుకుంటూ పదిహేడు మాసాలు గడిపాను. ఓ రోజున నాతోబాటు చేరి ఉన్న వాళ్లలో ఎవరో నన్ను గుర్తుపట్టారు నా వెనకాల ఓ స్త్రీ నిలబడుకుని ఉంది చలికి ఆమె పెదాలు కమిలిపోయి ఉన్నాయి ఆమె నన్నెన్నడూ ప్రత్యక్షంగా ఎరిగిన మనిషికాదు. ఆ రోజుల్లో మాకందరికీ సామాన్య గుణంగా ఉండే నిష్టబ్దతలోంచే, ఆమె నా చెవిలో ఇలా గుసగుసలాడింది. (అప్పట్లో అక్కడ అందరూ గుసగుసగానే మాట్లాడుకునేవాళ్లు) 'ఈ పరిస్థితిని మీరు వర్ణించగలరా?' నేనన్నాను 'వర్ణించగలమ' దాంతో ఆమె ముఖం మీద నిర్నిర్వాకటి మైదిపించింది.]

పుష్కిన్ కవి ఊళ్లోనే
పుట్టిన పూబంతి-కొంటి కోణంలో
గండర గుడ్డల గుండెలుదొచిన
గజదొంగా-బంధుజనానందతరంగా
నీ కష్టకాలం నాటి ఈ దృశ్యాన్ని
నీకు చూపించాల్సిందే
గుడ్లురిమి చూసే జెయిలు గోడ నీడలు
మూడు వందలమందికి వెనగ్గా
నుంచున్నావు నువ్వు
నీదుఖ్ఖాగ్నికి
సంవత్సరాది నాటి ఈ మంచంతా
కరిగి నీరయిపోతోంది
అటు చూడు-
జెయిల్లోని పాప్లర్ మహావృక్షం
వంగిపోతోంది
నిశ్శబ్దం-అంతా నిశ్శబ్దం
కానీ-
ఎన్ని అమాయక ప్రాణాలు
హతమారి పోతున్నాయి

అనువాదం: కిషోర్.

అసహాయ

నిలువునా ముంచెత్తిన చీకటి తెర చాటున
నిల్చుని ఉన్నాను కంపిత హస్తాలతో
'ఎందుకలా నిర్జీవంగా పడుంటావ్?
ఎందుకంత నిర్జీవంగా ఉంటావ్?'
ఎందుకో చెప్పనా-
నా హృదయేశ్వరుడికి నేనే
చేజేతులా చేదు విషంలాంటి శోకరసం పట్టించాను
అందుకే ఉన్నానిలా
నేనెన్నటికీ మర్చిపోలేను-
ఆ రోజు నారాజు
తూలుతూ తూగుతూ వెళిపోయాడు
వెనకాలే ఎగిరి వెళ్లాను
వాకిలిదాకా పరిగెట్టాను
నిలువెల్లారగిలిపోతూ అరిచానిలా....
'ప్రియా! ఇదంతా నవ్వులాట మాత్రమే!
నన్నొదిలి వెళ్లకు-
ఆ బాధ భరించలేక హతమారిపోతాను'
నాకేసి చూసి నవ్వాడతను
ఆ నవ్వు ఎంత నిశ్శబ్దంగా ఉందని!
ఎంత భయంకరంగా ఉందని
అప్పుడన్నాడుకదా-
'ఈ మోహావేశంలోంచి బయటపడవే?'

ఏమయిపోతోంది?

నీకు సాటి-దీటూ వేరే
లేనే లేరన్నాడతను
అతని దృష్టిలోనయితే నేను
మర్త్యలోకానికి చెందినదాన్ని కానేకాను
అతగాడి మాతృదేశం నుంచి
శీతాకాలపు చిట్టెండ మోసుకొచ్చిన
స్వేచ్ఛాగీతాన్నట నేను
ఒకవేళ నేను కనుమూస్తే
అతను క్షోభించడు-
నేను వెంటనే పునర్జన్మ ఎత్తాలని
నిస్సహాయుడిలా విలపించడు-
కానీ-
సూర్యరశ్మి లేకుండా శరీరం
నజీవంగా ఉంటుందా?
అంతరాత్మలాంటి గీతం లేకుంటే
అంతరించి పోడా అతగాడు?
ఇంతకీ-ఏమిటీపాడు ఆలోచన
ఏమయిపోతోంది నాకు?

పర్చూరు మండల కాంగ్రెస్ కమిటీ

పర్చూరు ఆగస్టు 27 : పర్చూరు మండల కాంగ్రెస్ పార్టీ కార్యవర్గానికి అధ్యక్షుడుగా శ్రీకొల్లా సీతారామాంజనేయులు ఉపాధ్యక్షులుగా శ్రీ షేక్ సుబాని, శ్రీ ఎ.నాగేశ్వరరావు, శ్రీ జె.వెంకటేశ్వర్లు నియమితులయ్యారు

ప్రధానకార్యదర్శులుగా శ్రీ యుతులు రావి శ్రీనివాసరావు కంభం రాజారావు, పఠాన్‌సత్తార్, చిర్రాఆదిరెడ్డి, తులసి శివనాగేశ్వరరావు నియమితులయ్యారు.

కార్యదర్శులుగా శ్రీయుతులు కె. శ్రీనివాసరావు శ్రీ కె సింహాద్రి శ్రీ కట్టా మోహనరావు శ్రీ యం.లక్ష్మి నారాయణ, శ్రీ ఎస్.కె. మహబూబ్ సుబాని, కోశాధికారిగా శ్రీ కనమర్లపూడి సత్యనారాయణను నియమించారు.

కాగ మండల కాంగ్రెస్‌పార్టీ రీగల్ ఎడ్వైజర్లుగా శ్రీయుతులు గోరంట్ల సురేంద్ర, శ్రీసుబ్బరామయ్యలను నియమించినట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఆంజనేయులు తెలిపారు

రాజకీయాలే కారణం

మండలంలోని బోడవాడ మందగుంట గ్రామంలో అనియత విద్యుత్ కేంద్రం శ్రీ శారదాఎయిడెడ్ పాఠశాలలో గత సంవత్సరం నుండి నిర్వహింపబడుతుండగా అకస్మికంగా ఆ కేంద్రాన్ని మండల ప్రజాపరిషత్ పాఠశాలకు ప్రాజెక్టు అధికారి మార్చటం రాజకీయ వత్తిడులే కారణమని రాష్ట్ర ఎన్.ఎస్.యు.ఐ.ప్రధానకార్యదర్శి శ్రీ ఎ.శ్రీనివాసాచార్యులు ఆరోపించారు.

హద్దుమీరిన సింగరేణి అధికారి

ఇల్లెందు, ఆగస్టు 27 (నవవార్త) : సింగరేణి కాలరీస్‌కు చెందిన యినుప సామానును కొని దొంగ వ్యాపారం చేస్తున్నాడనే నెపంతో కాలరీస్ అధికారి ఒకరు స్థానిక నక్సలైట్ పార్టీవారి సహాయంతో ఆయింటిపై దాడిచేయటంతో సమస్య చివరికి తనకే ఎసరుపెట్టే దుదంతం వెలుగులోకి వచ్చింది.

స్థానిక కూపి బస్తలోని యినుప వ్యాపారి శ్రీ గురువారెడ్డి ఎంతోకాలంగా యినుము కొని వ్యాపారం చేస్తున్నాడు. అతని మేనల్లుడు శ్రీ రామిరెడ్డికి తనకు సరిపడక ఈ వ్యాపారాన్ని నిలిపివేయాలని నిర్లయానికొచ్చి యం.యల్ పార్టీవారి సహకారం తీసుకొని పి.డి.యల్.ఆర్వైజర్స్‌లో పట్టించే ప్రయత్నాలు జరిగాయి. కొన్నిసార్లు పట్టుకోవటం, శ్రీ గురువారెడ్డి పై కేసులు నమోదై కోర్టు కెళ్లటం జరిగింది.

అయితే కాలరీస్ విజిలెన్స్ అధికారి శ్రీ రంగప్రసాద్‌రావుకు అందిన సమాచారం మేరకు హటాహుటిన వచ్చి సి.పి.ఐ.(యం.యల్) పార్టీ, పి.డి.యల్ కార్యకర్తలను వెంట జీపులో తీసికొని శ్రీ గురువారెడ్డి యింటికి వెళ్లినట్లు సి.ఐ శ్రీవీరారెడ్డి తెలిపారు. కాని యింట్లో మగవాళ్లులేనప్పటికీ, లోపలికి ప్రవేశించి నానా దుర్భాషలాడుతూ మహిళపై చేయి చేసుకున్నారని, సి.ఐ శ్రీరెడ్డి తెలిపారు. కాగ అదేసమయంలో గురువా రెడ్డి కుటుంబసభ్యులు ఎదురుతిరిగి వీరందరినీ తరిమి కొట్టినట్లు తెలిసింది.

మహిళలపైచేయిచేసుకోవటం,తంతే గాక తన విధి నిర్వహణ, బాధ్యతలను సరచి నక్సలైట్ పార్టీ కార్యకర్తలను వెంట తీసికెళ్లటం, కనీసం పోలీసుల్నికాని, తమ సెక్యూరిటీ గార్డులను గాని తీసికెళ్లనందుకు ఉద్రేకుడైన సి.ఐ శ్రీవీరారెడ్డి ఖమ్మం అడిషనల్ యస్.పి.తో చర్చించి బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించిన కాలరీస్ విజిలెన్స్ అధికారి శ్రీ రంగప్రసాదరావు, మరియు దాడిలో పాల్గొన్న యువకులపై కేసు నమోదు చేసారు.

అన్నదాన పథకంకు విరాళాలు ఇవ్వండి

తిరుమల, ఆగస్టు 27 :

శ్రీ వెంకటేశ్వరస్వామి దర్శనార్థమై విచ్చేయు భక్తులకు నిత్య అన్నదానం పథకాన్ని 20 కోట్ల రూపాయలకు పెంచాలని స్వయంప్రతిత్తో భక్తులకు నిత్యఅన్నదాన పథకంనకు గాను అనేక ప్రముఖపారిశ్రామిక వేత్తలే కాక, సంపన్నవంతులనుండి పాండులకై కోయంబత్తూరు, బొంబాయి, ఢిల్లీ మొదలగు ప్రదేశాలల్లోని దాతలు విరాళాలు టి.టి.డి.కి అందచేయులకు గాను ప్రయత్నిస్తున్నామని, టి.టి.డి. ట్రస్టు బోర్డు చైర్మన్ శ్రీ దేవినేని సీతారామయ్య తెలిపారు.

ఇంతవరుకు అన్నదానంకుగానూ భక్తాదులు విరాళాలలో టి.టి.డి. మ్యావింగ్ గ్రాండుగా కలిసిసేకరించిన డబ్బుతో రోజుకు 10 వేలమంది భక్తులకు నిత్యంఅన్నదానం చేస్తున్నారు 20 వేల మందికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు.

కళ్యాణమంటపానికి పాండిచ్చేరిలోస్థలం

తిరుపతి, ఆగస్టు 27(నవవార్త) : తిరుమల-తిరుపతి దేవస్థానంవారు పాండిచ్చేరియందు కళ్యాణమండపం నిర్మించుటకు విలువైన ఒక ఎకరం చదునుచేసిన స్థలాన్ని విరాళంగా ఇచ్చుటకు పాండిచ్చేరి ప్రభుత్వం ముందుకొచ్చింది. అందుకుగాను, ఆ ప్రభుత్వ ఆర్థిక దేవాదాయశాఖ కార్యదర్శి శ్రీ ఆర్. ఎస్.చారి, టి.టి.డి ట్రస్టుబోర్డు ఛైర్మన్‌కు తిరుమలలో తెలిపారు.

అచ్చటవున్న శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో స్వామికి వున్న విలువైన ఆభరణాలు, స్థిరచర ఆస్థులకు కూడా తిరుమల-తిరుపతి దేవస్థానానికి అందచేయాలనే అభీష్టంను చారి, ఛైర్మన్‌కు తెలిపారు.

మహిళా సమస్యల ఫొటో ప్రదర్శన

శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ప్రతిబింబిస్తూ ఏర్పాటుచేసిన ఫొటో ప్రదర్శనను ఉపకులపతి డా కోలారాజ్యలక్ష్మి ప్రారంభించారు. ఈ ప్రదర్శన నెల్లూరుకు చెందిన మహిళా ప్రగతివేదిక ప్రజాతంత్ర విద్యార్థి సంస్థ ఏర్పాటుచేసింది.

ఆయుర్వేద వాడకంవల్ల ఇతర రోగాలురావు

తిరుపతి, ఆగస్టు 27 (నవవార్త) : కేరళరాష్ట్రంలో ఆయుర్వేదంకు చాలా ప్రాధాన్యత ఉంది. ఆయుర్వేద మందులవలన ఇతరాత్రా రోగాలురావు ప్రపంచ దేశాలు మెప్పుపొందింది ఇంగ్లీషు

ప్రభుత్వ పనులకు ప్రయివేటువ్యక్తులచేతుల్లోకి

పాలిలి, ఆగస్టు 27నవవార్త) : గత కొద్ది సంవత్సరాలుగా విద్యుత్‌బోర్డు కాంట్రాక్టు పద్ధతుల ద్వారా ఫీల్డ్ మరియు విద్యుత్ రెవిన్యూ ఆపీసు పనులను ప్రయివేటు వ్యక్తుల చేతుల్లో పెట్టిందని, ఎ.పి.పెడరేషన్ ఆఫ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పాలిలో జరిగిన ఒక బహిరంగ సభలో పేర్కొన్నారు.

ఉన్నత స్థాయిలో కోతలు పాండుతున్న విద్యుత్ ఉద్యోగుల పరిస్థితి, కొందరు నాయకుల అనాలోచిత చర్యలవల్ల ఎంతోక నష్టపోయారని, ఫెడరేషన్ ప్రాంతీయనాయకుడు శ్రీ కె. రమణారెడ్డి అన్నారు.

సెప్టెంబరు 26న యూనియన్ గుర్తింపు కోసం జరుగునున్న ఎన్నికలను పురస్కరించుకొని ఫెడరేషన్ నాయకులు నెల్లూరు, వెంకటగిరి, గూడూరు, కోవూరు, ఉదయగిరి, మార్కాపురం, పాదిలి,అద్దంకి, చీరాల, ఒంగోలులలో పర్యటించనున్నట్లు కూడా వారు తెలిపారు.

ఈ సభలో శ్రీ బి.రాదయ్య,యస్. సుబ్బారావు శ్రీ బి. శింగారయ్య, శ్రీ కె. రమణారెడ్డి, శ్రీ యం.డి. నజీర్ జాన్, శ్రీ కె. అనంత కృష్ణమూర్తి, శ్రీ పి. పెంచలయ్య ప్రసంగించారు.

సకాలంలో రుణాలు ఇవ్వని సొసైటీ

ఉప్పుగుండూరు, ఆగస్టు 27(నవవార్త) : నాగులుప్పపాడు మండలంలోని ఉప్పుగుండూరు ప్రాదమిక వ్యవసాయ సమకార పరపతి సంఘం సకాలంలో రుణాలు ఇవ్వడం లేదని రైతులు విమర్శిస్తున్నారు గతంలో ఈ సొసైటీ లాభాల దిశలో ఉండేది. ఎరువులు, పురుగుల మందులు విక్రయించేవారు. సింగిల్ విండో [illegible] ఏర్పడిన తర్వాత వ్యాపారాన్నీ ఆగిపోయాయి. ఈ వ్యాపారాన్నీ ప్రవేటు వ్యక్తులకు ఇవ్వడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు.

రైతులకు సకాలంలో రుణాలు అందేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు

నీరు రావడంలేదు

రెండు సంవత్సరాలుగా స్థానికులు నీటికోసం ఎదురుచూస్తున్నారు పైపుల్లో నీళ్లు వస్తాయని ఆశించిన వారికి నిరాశ ఎదురైంది. భూమిలో పైపులు లీక్ అయ్యి కుళాయిల్లో నీరు రావడం లేదు.తగిన చర్యలుతీసుకోవాలని ప్రజలు మనవి.

అతిసార వ్యాధికి 3 ఏళ్ల బాలికమృతి

నాగులుప్పలపాడు మండలంలో అతిసార వ్యాధి ప్రబలింది ఆరోగ్య శాఖవారు నిర్లక్ష్యం చేస్తున్నారు బమ్మెవరం గ్రామంలో ఈ వ్యాధికి 3 ఏళ్ల బాలిక మృతి చెందింది. 15 మందికి పైగా ఆసుపత్రి పాలైనారని మండల బి జె పి కన్వీనర్ శ్రీ చావా వెంకట సుబ్బయ్య చెప్పారు. బమ్మెవరం సర్పంచ్, ఉప సర్పంచ్‌లు రాజకీయాలు విడనాడి వైద్య సహాయం అందించాలని కోరారు

62 ఎకరాల్లో ఇసుకమేటలు

భద్రాచలం, ఆగస్టు 27 (నవవార్త) : ఈ ఆర్థిక సంవత్సరంకు 29 సామూహిక వ్యవసాయబావులు ంజూరుకాగా రు.1.90 లక్షల ఖర్చుతో 21 సామూహిక వ్యవసాయబావులు పూర్తి చేసినట్లుగా వర రామచంద్రాపురం మండలాధ్యక్షుడు శ్రీ జి. రాజులు మండల సర్వసభ్య సమావేశములో తెలియజేశారు. ఎం.డి.ఓ. శ్రీ జి. పెంచలయ్య గత రెండు మాసములలో జరిగిన అభివృద్ధి పనులక సమీక్షించారు.

గత మాసంలో సంభవించిన భారీ వర్షాలు, వరదల మూరంగా ఈ మండలంలోని 62 ఎకరముల భూమి యందు యిసుక మేట వేసింది. 60 ఎకరాలలో ఆకాశవాయి, వరి, 30 ఎకరాలలో మిర్చి, జొన్న మొదలగు మెట్టపంటలకునష్టముకలిగినట్లుగా మండలాధికారి తెలియజేసినారు. రెండు వేల పశువులకు నష్టము కలిగినట్లుగా మండలాధికారితెలియజేసినారు. రెండు వేల పశువులకు టీకలాలు వేసినట్లుగా మండల పశువైద్యులు శ్రీ పి. నరసింహారావు తెలిపారు.

ఎం.ఆర్.ఓ. శ్రీ పి. బాబు, సంబంధిత అధికారులుకూడా పాల్గొన్నారు.

వెలుగుకోసం పడిగాపులు

స్థానిక గోల్డ్‌స్మిత్ కాలనీకి 1987లో పంచాయితీవారు విద్యుద్దీకరణకోసం డబ్బు చెల్లించారు.ఆ కాలనీయందు 18 స్థంభములు మంజూరు చేసి ఆ స్థంభములకు రెండువైర్లు మాత్రమే వేసియున్నారు. మిగిలిన 3వలెను 18 స్థంభములకు కవేయనందున యింట్లలోనికి కరెంటు సర్వీసులు యివ్వలేదు.

తరువాత ఆ 18 స్థంభములలో కొంతమందికి 3వ లెను వేసి (3 స్థంభములకు) యింట్లలోనికి సర్వీసు ఇచ్చారు. సెక్షన్ సూపరువైజరును ఎన్నిసార్లు అభ్యర్థించినా ఇంతవరకు 3వ లైను పూర్తిగా వేయలేదని కాలనీవాసులు అంటున్నారు. ఇందుకు 87 నవంబరులో బ్యాంకుద్వారా డబ్బు కట్టారు.

కానీ యింతవరకు 3వ లైనును వేయకుండా నిర్లక్ష్యంచేస్తూ గోల్డ్‌స్మిత్ కాలనీ ప్రజలకు అశ్చర్యము కలుగచేయుచున్నారు. ఈ విషయం భద్రాచలం డివిజనల్ ఇంజనీరు, వారికి 2 నెలలక్రితం వ్రాతపూర్వకంగా తెలిపారు. పై విషయములు విచారించి వెంటనే గోల్డ్ స్మిత్ కాలనీ ప్రజలకు కనక్షన్‌లు యిప్పించవలసినదిగాప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ఎస్.వి.యూనివర్శిటీఏర్పాటు ప్రకాశం కృషే

తిరుపతి, ఆగస్టు 27 (నవవార్త) : స్వాతంత్ర్యసమరయోధుడు, ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులుగారి 117వ జన్మదినోత్సవ వేడుకలను శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయంలో జరిపారు.

ఎస్.వి. విశ్వవిద్యాలయం ఉపకులపతి ఎస్.వి.వి.లక్ష్మణ్ ఆధ్వర్యంలో, అధికార కార్యాలయం ఎదుటగా నెలకొల్పిన శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులుగారి శిలావిగ్రహానికి పూలమాలలు వేశారు.

ఈ సందర్భంగా ఉపకులపతి ప్రసంగిస్తూ వీరి ఆదరణ వలనే ఈ విశ్వవిద్యాలయం తిరుపతిలో నెలకొల్పగలిగామని, ఇందుకు అప్పట్లో టి.టి.డి. ఇ.ఓ.గా వుండిన చెలసాని అన్నారావు ఈ విశ్వవిద్యాలయంకు 1000 ఎకరాల భూమిని కేటాయించ డానికి వీరే ప్రధమకారకులని వారి శ్రేవలను, విశ్వవిద్యాలయ చరిత్రను గూర్చి ఆయన వివరించారు.

శ్రీ చెలసాని అన్నారావు ముఖ్య అతిధిగా పాల్గొని ఈ విశ్వవిద్యాలయ ప్రాంగణం ఏర్పడిన తర్వాత వివిధ కళాశాలలు,ఎలా ఏర్పడ్డాయో వివరించారు కష్టాలకోర్చి తిరుపతి చరిత్రకే వన్నె తెచ్చి, విశ్వవిద్యాలయంకు ఎన్నోపాట్లు పడి, నెలకొల్పుటకు ప్రధమవ్యవకీ శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు గారు వారుజీవితాంతం కష్టాలను ఎదుర్కొన్నారు.

కోటి సంతకాల వెనుక కుట్ర

తిరుపతి, ఆగస్టు 27 (నవవార్త) : రాష్ట్ర ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని కోటి సంతకాలతో సెప్టెంబర్ 7వ రాష్ట్రపతి శ్రీ వెంకట్రామన్‌కు విజ్ఞప్తిన పత్రం సమర్పించాలని రాష్ట్రకాంగ్రెస్ పార్టీ ప్రయత్నం వెనుక కుట్రఉందని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ ప్రాంతీయ కార్యదర్శి శ్రీ గాలిముద్దు కృష్ణమ నాయుడు ఆరోపించారు

స్వాతంత్ర దినోత్సవం నాడు ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు టి.వి., రెడియోలో మాట్లాడవలసిన ప్రసంగం చెప్పగోట్టే విధంగా ఉందని నిరాకరించడం రాజకీయమని శ్రీ గాలి అన్నారు. దానిని ఆదారంగా చేసుకొని కాంగ్రెస్ వారు రాజకీయ లబ్ధిపొందాలని అనుకొంటున్నారు. అందులో [illegible] గానే డా చెన్నారెడ్డి కోటి సంతకాలు బయలుదేరుతున్నారు. ఈ విధంగా ఎన్.టి.ఆర్‌ను ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగిస్తే ఏంజరుగు తుందో గతం గుర్తుకు తెచ్చుకుంటే తెలుస్తుందని శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు అన్నారు.

11 రోజుల్లో కోటి సంతకాల సేకరణ చేయడం ఎలాసాధ్యం అని ఆయన ప్రశ్నించారు ఒకవేళ ఒక కోటి మంది కాంగ్రెస్‌వారికి ముద్దుగ తెలిసినవచ్చే ఎన్నికలలో తెలుగుదేశం గెలుపు ఖాయమనిఅన్నారు తుప్పుపట్టిన తుపాకులా మన రక్షణ దానికి అని ఎన్.టి ఆర్. ప్రశ్నిస్తే రాజకీయం అంటారు కానీ ఎర్రకోట నుంచి రాజీవ్ గాంధీ ప్రతిపక్షాలపై విమర్శలు చేస్తే రాజకీయం కాదా అని కాంగ్రెస్ వారిని ప్రశ్నించారు.

విద్యుత్ లేకరానినీరు

ఉదయగిరి, ఆగస్టు 27 (నవవార్త) : మండల కేంద్రమైన సీతారామపురంలో నిర్మించిన రక్షిత మంచినీటి పథకం ప్రారంభించి దాదాపు 10 సంవత్సరాలు కావస్తున్నా ఇంతవరకుక నీరు సరఫరా చేయలేదని గ్రామ సర్పంచ్ శ్రీ పి.సి. అల్లా రాజు తెలిపారు. రక్షిత మంచినీటి పథకానికి గుండుపల్లి చెరువు నుండి నీరు రావాలని విద్యుత్ లేకపోవటంతో నీరుక సరఫరా కావటం లేదని ఆయన తెలిపారు గుండుపల్లి నుండి సీతారాయపురంనకు విద్యుత్ లైను ప్రత్యేకంగా ఏర్పాటుచేసి నీరు సరఫరా అయ్యేలా చూడాలని కోరారు. విద్యుత్ కోసం జిల్లా ప్రజాపరిషత్ డబ్బులు మంజూరు చేసి దాదాపు రెండు నెలలు అవుతున్నా ఇంతవరకు విద్యుత్‌శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని శ్రీ అల్లారాజు అన్నారు. విద్యుత్ అధికారులు చర్యలు గైకొని ప్రత్యేకంగా కరెంటు లైను ఏర్పాటుచేసి నీరు సరఫరా చేయాలని కోరారు.

నకిలీ అధికారుల బెడద

వెంకటగిరి, ఆగస్టు 27 (నవవార్త) : నకిలీ మందులు, నకిలీ ఆభరణాలతో పాటు నకిలీ అధికారుల బెడద అధికం అవుతోంది.

గత జూన్‌లో నెల్లూరు పి.టి.ఐ. విలేఖరి శ్రీ కోటా సీతారామయ్యని ఒక నకిలీ అధికారి మోసగించి రు. 4 వేలు అపహరించుకుపోయాడు.

బజారులో వెడుతున్న శ్రీ రామయ్యను ఆ నకిలీ సి.ఐ.డి. అధికారి ఆపి బ్యాగ్ తనిఖీ చేయాలని చెప్పి రు. 4 వేలుతో పలాయనం చిత్తగించాడు.

పోలీసులకు ఫిర్యాదుచేసిన తర్వాత నకిలీ అధికారి అని తెలిసింది.

వెంకటగిరి నవవార్త విలేఖరి శ్రీ పి. రాజయ్య, ఒక నకిలీ అధికారి దగాకు మోసపోకుండా తప్పించుకున్న సంఘటన తెలిసింది.

కడపజిల్లా బ్రహ్మంగారి మఠం నుండి తిరుపతి వెడుతున్న శ్రీ రాజయ్య ఆర్.టి.సి. బస్సులో కడపచేరారు. కడపలో మరోబస్సు ఎక్కవలసి ఉంది. క్యాంటీన్‌లో కాఫీ తాగి వస్తుండగా ఒక వ్యక్తి వచ్చి తాను సి.ఐ.డి. ఆఫీసరునని, మీ బ్యాగ్ చూడాలని అన్నారు

సి.ఐ.డి. అధికారిగా మీ గుర్తింపు కార్డు చూపించమని శ్రీ రాజయ్య కోరారు. లాడ్జిలో వుంది తెస్తానని చెప్పి వెళ్ళిన ఆ నకిలీ అధికారి తిరిగిరాలేదు. వివాహానికి వెడుతున్నందున శ్రీ రాజయ్య పోలీసులకు ఫిర్యాదు చేయలేకపోయారు.

వర్షాలకు తేరుకోనిరైతాంగం

రాజోలు, ఆగస్టు 27(నవవార్త) : ఆగస్టు 22, 23 తేదీలలో నిర్విరామంగా యెడతెరిపిలేకుండా కురిసిన భారీ వర్షాం మూలంగా రాజోలు పరిసర ప్రాంతమంతా జల మయమై అనేక చోట్ల రోడ్లపై నీరు ప్రవహించుచున్నది. పల్లపు ప్రాంతములు వరిచేలు పూర్తిగా మునిగిపోయి చేలు కుళ్ళి ఈ సంవత్సరం పంటలు పండక కరువు అనుభవించుట తప్పదని రైతాంగం వాపోవుచున్నారు. జూలై ఆఖరివారంలో కురిసిన భారీ వర్షాలకు చాలా చోట్ల వరిచేలు కుళ్ళిపోయి పాడైనందున అనేక వ్యయ ప్రయాసలకోర్చి తిరిగి వరినాట్లు వేసిన రైతాంగం ఈ భారీ వర్షములకు తిరిగి ఆ చేలు కుళ్ళిపోవటంతో వారుపడే బద వర్ణనాతీతం. తాటి ఆకుల ఇళ్ళ గోడలు నానిపోయి కూలిపోగలవనే భయంతో పూరిళ్ళవారు భయభ్రాంతులతో ఉన్నారు. భారీ వర్షాల మూలంగా ఓదావరి పొంగి పొరలిచున్నందున రేవుల దాటింపు నిలిపి వేయబడింది. రోడ్లపై నీరు, పడిపోయిన చెట్ల అవరోధంతో దూరప్రాంతాలకు పోయే బస్సులు నిలిపివేయబడుటతో ఈ ప్రాంతపు ప్రజలు ఎక్కడి వాక్కడే జలదిగ్బంధంలో నిలిచిపోయి ఉన్నారు. గోరుచుట్టుపై రోకటిపోటు వలె జూలై ఆఖరివారం అధిక వర్షాలకు సాయంగా ఈ భారీ వర్షములకు రైతాంగం బాద వర్ణాతీతం.

ఇల్లెందురోడ్లకు రు.10లక్షలుమంజూరు

ఇల్లెందు, ఆగస్టు 27 (నవవార్త) : ఇల్లెందులో మెయిన్ రోడ్ పూర్తిగా పెద్దపెద్ద గుంటలతో నీరుతో నిండి ఉంది. ఈగలు, దోమలు, దుర్గంధంగా వుండటమేకాక వాహనాం రాకపోకలు చాలా యిబ్బందికరంగా ఉంది

ఇమ్మడి జిల్లా ఇన్చార్జ్ మంత్రిగా గొల్లపల్లి సూర్యారావు జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ శ్రీ చేకూరి కాశయ్య, సంయుక్త నిర్ణయం తీసుకొని వెంటనే ఇల్లెందు మున్సిపాలిటీకి రు.10 లక్షం రోడ్లు వేయటానికి యివ్వనున్నట్లు తెలిపారని తెలుగుదేశం పార్టీ కౌన్సిల్ పక్ష నాయకుడు శ్రీ మాచెర్ల చంద్రమౌళి చెప్పారు

అయితే అంతకు ముందే రోడ్ రిపేరింగ్ నిమిత్తం ఒక లక్ష రూపాయలు మంజూరు అయ్యాయని, అవి ఏ మాత్రం సరిపోనందున ఎస్టిమేట్ చేయించి 10 లక్షలు అవసరమని కౌన్సిల్‌లో తీర్మానించింది.

RAILWAY RECRUITMENT BOARD
(IRISET Complex, Lallaguda, SECUNDERABAD-500 017)

RECRUITMENT TO NON-TECHNICAL POPULAR CATEGORIES

EMPLOYMENT NOTICE NO: 4/1989 - FOR EX-SERVICEMEN ONLY

Date of publication:26.8.89 Closing date:25.9.1989

APPLICATIONS are invited from eligible Ex-Servicemen candidates to appear for a competitive examination scheduled to be held on **SUNDAY the 10th December, 1989** for recruitment on SOUTH CENTRAL RAILWAY for the post of the following Non-Technical Popular Categories.

Code No.	Name of the post & scale	No.of vacancies
(11)	Office Clerk Rs.950-1500 (RSRP)	8
(12)	Pro.Ticket Collector Rs.950-1500 (RSRP)	3
(13)	Pro.Commercial Clerk Rs.975-1540 (RSRP)	5
	Total	16

2. The number of vacancies given above is provisional and is liable to vary.
3. **The monthly emoluments** on the minimum of the scale of pay as per the rates of Dearness Allowance obtaining at present would be Rs.1226/- (Approximately). In addition, House Rent Allowance and City Compensatory Allowance would be admissible depending on the place of posting.
4. **'EX-SERVICEMAN'** means a person, who has served in any rank (whether as a combatant or non-combatant) in the Regular Army, Navy and Air Force of the Indian Union but does not include a person who has served in the Defence Security Corps, the General Reserve Engineering Force, the Lok Sahayak Sena and the Rara Military Forces; and
   i) who has retired from such service after earning his/her pension; or
   ii) who has been released from such service on medical grounds attributable to military service or circumstances beyond his control and awarded medical or other disability pension; or
   iii) who has been released, otherwise than on his own request, from such service as a result of reduction in establishment; or
   iv) who has been released from such service after completing the specific period of engagement otherwise than at his own request or by way of dismissal or discharge on account of misconduct or inefficiency, and has been given a gratuity; and includes personnel of the Territorial Army of the following categories, namely:-
   a) Pension holders for continuous embodied service;
   b) Persons with disability attributable to military service; and
   c) Gallantry award winners.

4.1 **Explanations** The persons serving in the Armed Forces of the Union, who on retirement from service, would come under the category of 'Ex-Servicemen' may be permitted to apply for re-employment **one year** before the completion of the specified terms of engagement and avail themselves of all concessions available to ex-servicemen but shall not be permitted to leave the uniform until they complete the specified term of engagement in the Armed Forces of the Union. Service personnel who are to be discharged from military service on or before 31st August, 1990, are eligible to apply for this advertisement.

4.2 Ex-Servicemen who have already joined the Government service on Civil side after availing of the benefits given to them as Ex-Servicemen for their re-employment, cannot claim Ex-Servicemen status for the purpose of this recruitment. Such a person will be deemed to be a Civil Employee and will accordingly be entitled to only such of the benefits like relaxation of age, etc., as admissible to civil employees.

4.3 Sons/Daughters/Wards of Ex-Servicemen are not eligible to apply for the posts reserved to Ex-Servicemen.

5. **MINIMUM QUALIFICATION :** Matriculation or its equivalent.
6. **AGE:** The age will be reckoned as on 1.8.89. The upper age limit is relaxable for Ex-Servicemen upto the extent of service rendered in the Armed forces, plus 3 years. **Reservist** not employed in Government service are given age relaxation upto the age of 40 years.
7. **HOW TO APPLY:** The candidates should apply on quality plain paper of foolscap size in the Format given in the Employment Notice. The order of the pages should be followed for easy computerisation. The candidates purchasing application forms from the market should ensure that the application form conforms with the Format prescribed in the Employment Notice. The application should be filled up, in the candidate's **OWN HAND WRITING** in English or Hindi only on one side of the paper, dated and signed. The call letter for written examination should also be made out as per the Format in the Employment Notice in a separate sheet of paper and sent along with the application form. Other Formats including previous ones of Railways will not be considered.

7.1 The application should be submitted direct to Railway Recruitment Board's office, and not through Rajya/Zilla Sainik Boards.

8. **WHOM TO ADDRESS:** The application completed in all respects along with it's enclosures should be sent in a cover addressed to **THE ASSISTANT SECRETARY, RAILWAY RECRUITMENT BOARD, IRISET COMPLEX, LALLAGUDA, SECUNDERABAD-500 017**, so as to reach him on or before the closing date or submitted in the Office of the Railway Recruitment Board on or before the closing date.
9. **EMPLOYMENT NOTICE NUMBER**, and name of the post should be written on the left hand top corner of the cover on the side where address is written.
10. **ONLY ONE APPLICATION** needs to be sent duly indicating order of preference of posts.

INSTRUCTIONS (Contd)

11. **EXAMINATION FEE:** Ex-Servicemen candidates are exempted from payment of examination fee.
12. **FREE SECOND CLASS PASSES** as admissible will be issued to candidates belonging to SC/ST when they are called for written examination and for interview.
13. **ENCLOSURES:** The following enclosures mentioned in the Format should be sent along with application form duly stitched.
   1) Call Letter for written examination in the Format prescribed duly filled in with the photo affixed.
   2) Photographs (i) three latest passport size identical photographs in Uniform duly signed by candidates, one to be affixed on the application in the space provided, one to be affixed on the Call Letter, and the third to be stitched to the application form (ii) Xerox copies of the Photographs should not be used.
   3) Two self addressed envelopes of the size 28 x 13 cm., one envelope with Re.1/- stamp, and the other envelope unstamped, are to be enclosed.
   4) Attested or photostat/Xerox copies of (i) Matriculation or equivalent certificate in proof of age (ii) Certificate of higher qualifications of Academic should be attached.
   5) Caste certificate from a competent authority in case of SC/ST candidates should necessarily contain religion and sub-caste.
   6) Copy of Discharge/Anticipatory Discharge certificate or any proof of having served in the Army/Navy/Air Force should be enclosed. The discharge certificate should bear the date of enrolment, date of discharge and reasons for discharge.

   NOTE: (a) ORIGINAL CERTIFICATES SHOULD NOT BE SENT ALONG WITH APPLICATION FORM, THEY SHOULD ONLY BE PRODUCED AT THE TIME OF INTERVIEW.
   (b) Copy of any certificate received separately subsequent to the receipt of the application cannot be connected and RRB shall not have responsibility for disconnection of such copies.
14. **INVALID APPLICATIONS:**
   (a) Applications which are invalid in the opinion of the Recruitment Board due to non-compliance with the instructions given above and in the Format, are liable to be rejected and also applicant may not be intimated.
   (b) Applications which are incomplete, illegible, written in pencil and which are made in the Newspaper cuttings of format, will be rejected.
   (c) The applications which are unsigned, undated or sent without photographs and without enclosures mentioned above will be rejected.
   (d) Applications received after the closing date will not be considered.
15. **EXAMINATION CENTRES:** The written examination will be conducted at the following centres, if sufficient number of applications are forthcoming, and, if not at Secunderabad/Hyderabad only. Each candidate should select the Centre of his choice and indicate it in the application form with code No.
   (11) **SECUNDERABAD/HYDERABAD** (12) **VIJAYAWADA** (13) **RAJAHMUNDRY** (14) **TIRUPATHI** (15) **NANDED.**
16. **SELECTION PROCEDURE:** All candidates who satisfy the conditions laid down and considered eligible will be called for written examination. Merely satisfying the educational qualifications and age prescribed itself will not constitute a right to be called for the written examination, unless the candidates fullfil, other conditions or requirements given in the Employment Notice. The WRITTEN EXAMINATION WILL consist of objective type paper with 4 parts, namely English, Arithmetic, General Knowledge and General Intelligence. Each with 40 questions carrying one mark each. For each question, four or five alternative answers are suggested. The candidates are required to select the correct answer and indicate it in the answer book in the column provided for, without any correction or alteration. The maximum marks for the written examination would be 160. As regards General Knowledge and General Intelligence, the candidate will be expected to possess a broad Knowledge of current events and matters of general interest including Indian Railways. The candidates can answer either in English or Hindi.

   The candidates who qualify in Written examination would be called for interview. The Written Examination will be dispensed with, where number of candidates is less. The maximum marks for interview would normally be 25 per cent of the maximum marks of the written examination. Depending on the number of vacancies, candidates upto the required number, who satisfy the eligibility criteria will be called for interview in order to merit. Final Selection will be based on the total marks obtained in the Written Examination and Interview. Only selected/qualified candidates will be intimated about their selection by this Recruitment Board.
17. **CLOSING DATE:** for receipt of application in the office of the Railway Recruitment Board is 18.00 hours on **25.9.1989**(10.10.89 for candidates living abroad or residents of Andaman, Nicobar and Lakshadweep Islands). Application received after the closing date will not be considered under any circumstances.
18. **BOARD'S DECISION:** The decision of the Recruitment Board in all matters, relating to eligibility acceptance or rejection of the application issue of Rail Passes, penalty for false information, mode of selection, conduct of examination and Interview, Allotment of examination centres, Selection, Allotment of posts to selected candidates etc., will be final and binding on the candidates and no enquiry or correspondence will be entertained by the Recruitment Board in this connection.
19. **CONDITIONS OF SERVICE:**
   (a) Selected candidates may be required to undergo training wherever necessary with stipend for a specified period and deposit the security amount and execute indemnity bond or Agreement.
   (b) The final selection of the candidates would be subject to their being found medically fit in appropriate medical classification as applicable to railway servants.
   (c) Candidates should be prepared to serve on any division or Headquarters of South Central Railway.
   (d) All candidates appointed, are liable for active Territorial Army Service as and when called upon for such period as laid down from time to time.
20. Canvassing in any form will disqualify the candidates.

NOTE: This Advertisement is same as EMPLOYMENT NOTICE No.4/89, issued by the Railway Recruitment Board, BOMBAY and published on 26.8.89 in Employment News/Rozgar Samachar, New Delhi.

FORMAT
RAILWAY RECRUITMENT BOARD:SECUNDERABAD
(APPLICATIONS TO BE SUBMITTED BY EX-SERVICEMEN CANDIDATES ONLY)
(To be filled in

మాపై నిందకేనా ఆరోపణ సింగ్‌జీ

న్యూఢిల్లీ, ఆగస్టు 27 : జనతాదళ్ నాయకుడు శ్రీ వి. పి. సింగ్‌కి వ్యక్తిగత రక్షణకు అవసరం అయిన ఏర్పాట్లను తక్షణమే కల్పించవలసిందిగా హోం మంత్రిత్వ శాఖలోని సంబంధిత అధికారులను ఆదేశించామని హోం మంత్రి శ్రీ బూటా సింగ్ శ్రీ వి.పి. సింగ్‌కి శనివారం రాసిన లేఖలో పేర్కొన్నారు.

ప్రధానమంత్రి శ్రీ రాజీవ్‌గాంధీకి శ్రీ వి. పి. సింగ్ రాసిన ఉత్తరాన్ని గురించి వ్యాఖ్యానిస్తూ అందులో ఆరోపించబడిన అంశాలు పూర్తిగా అసందర్భమైనవని దానిపై ప్రభుత్వం ఏమీ వ్యాఖ్యానించదని శ్రీ బూటాసింగ్ అన్నారు.

ఇటీవల ప్రభుత్వం తనను తప్పించడానికి పథకాలు వేస్తోందని ఆరోపించడాన్ని ప్రస్తావిస్తూ అదొక కల్పిత కథ మాత్రమేనని ఆయన అన్నారు.

అసలు ఈ తప్పించడమనే మాటను శ్రీ వి. పి. సింగ్ తన సహచారులతో ఒకరి నుండి తీసుకుని ఉంటారనీ, ఇంతకు ముందు అమెరికాలో మీ స్నేహితులెవరో జనతాదళ్‌లో మిమ్మల్ని వ్యతిరేకించిన వారికి ఎన్ని గుండెలున్నాయి, అటువంటివారిని తప్పించడం జరుగుతుందని అన్నారని వి. పి. సింగ్‌కి రాసిన ఉత్తరంలో శ్రీ బూటా పేర్కొన్నారు.

అసలు ఇటువంటి తప్పుడు ప్రణాళికల గురించి తమరికే తెలుసు అందువల్లనే మీరు ప్రభుత్వంపైన, కాంగ్రెస్ (ఐ) పార్టీ పైనా నిందలు వేస్తున్నారని బూటా పేర్కొన్నారు.

ఢిల్లీ వార్తాపత్రికలో ఇటీవల శ్రీ వి.పి.సింగ్‌కి ఖాతాలు ఉన్నాయని వార్తలు వచ్చాయని అందువల్ల శ్రీ సింగ్ తన పదవికి రాజీనామా చెయ్యాలని 9 మంది కాంగ్రెస్ (ఐ) పార్లమెంట్ సభ్యులు శనివారం డిమాండ్ చేసారు.

నిజాలను దాచడానికి వి.పి. సింగ్ ప్రయత్నించడం క్షమించరాని విషయం అని వారు పేర్కొన్నారు.

ఫస్ట్‌ట్రస్ట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఖాతా విషయమై ధృవీకరించారని పత్రికలో వచ్చిన వార్తలను వారు ఇక్కడ ప్రస్తావించారు. పత్రికలో ఖాతా తాలూకు అగ్రిమెంటు కూడా ప్రచురించడం జరిగిందని వారు అన్నారు.

శ్రీ ఆనంద్‌శర్మ, శ్రీ అహ్మద్‌పటేల్, శ్రీ ఆర్.ఆర్. సాహూ, శ్రీ సుశీల్‌బారంగ్వ, శ్రీ నవనకుమార్, బన్‌సాల్, శ్రీమతి సుశీలా తిరియా, శ్రీ సురీందర్‌సింగ్, శ్రీ సురేష్‌పచేరి, శ్రీ బీరేందర్‌సింగ్‌లు ప్రకటనలో సంతకాలు చేసారు.

తన కొడుక్కు సెయింట్ కిట్స్‌లో ఖాతాలు ఉన్నాయన్న సంగతి అంగీకరించాలని లేని పక్షంలో విచారణకు సిద్ధంకావాలని కేంద్ర విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి శ్రీ కల్పనాథ్‌రాయ్ శ్రీ వి.పి.సింగ్‌కి సవాలు విసిరారు.

యువజన కాంగ్రెస్ (ఐ) అధ్యక్షులు శ్రీ ముకుల్ వాస్నిక్ శ్రీ వి.పి. సింగ్ బ్యాంక్ ఖాతాలపై విచారణ జరిపించాలని మరొక ప్రకటనలో డిమాండ్ చేసారు.

రక్షణ కోరలేదు

మద్రాస్, ఆగస్టు 27 : : కేంద్రాన్ని తనకు రక్షణ కల్పించాలని కోరలేదని జనతాదళ్ అధ్యక్షుడు శ్రీ వి.పి. సింగ్ అన్నారు.

కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుతున్న మరొక అబద్ధమని జనతాదళ్ దాని మిత్ర పక్షాలు ఏర్పాటు చేసిన సంయుక్త విలేకరుల సమావేశంలో ఆయన తెలిపారు.

ఎవరికీ ప్రత్యేక రక్షణ కల్పించాలని ఎవరూ అడగరనీ, ప్రతి పౌరునికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని శ్రీ సింగ్ అన్నారు.

లంక కాల్పుల్లో 20మంది మృతి

కొలంబో,ఆగస్టు 27 : మధ్య శ్రీలంక గ్రామంలో జరిగిన కాల్పులలో కనీసం 20మంది ప్రజలు మరణించారని ఎలటరీ అధికారులు తెలిపారు.

మరణించిన వారందరూ సింహాళీయులేనని, వారి శవాలను ఇళ్లల్లో పడవేసి తరువాత కాల్చివేసారని అధికారులు తెలిపారు.

కొలంబోలోని 135 కిలోమీటర్ల దూరంలోని తిరాపన్నె వద్ద కాల్పులు జరిగాయని, సింహళ ఉగ్రవాదులుగా అనుమానించబడుతున్నవారు ఒక సైనికుని తల్లిదండ్రులను కాల్చి చంపడంతో ఈ ఘోరం జరిగిందని ఆయన అన్నారు.

ఇద్దరు పోలీసులు, ఒక అడవుల అధికారి అనురాధపూర్ జిల్లాలో కాల్చి చంపబడ్డారు.

శుక్రవారం ఒక పోలీసు వాహనాన్ని మందు పాతర పెట్టి పేల్చివేయడంతో 4గురు పోలీసులు గాయపడ్డారు.

'దేవీ' భారతంలో పుత్ర సమరపర్వం

చండీఘర్,ఆగస్టు 27

హర్యానాలో పుత్రరత్నాల వరస్పరంవ భేదాలు ముఖ్యమంత్రి శ్రీ దేవీలాల్ పదవికే ఎసరు తెచ్చేస్థితికి చేరుకొంటున్నాయి. 'జాతీయస్థాయి నాయకునిగా తనకు తాను ప్రతిబింబించేసుకొంటున్న శ్రీ దేవీలాల్ పుత్రరత్నాలవల్ల ఉత్పన్నమవుతున్న సమస్యలను మింగలేక, కక్కలేక సతమవుతున్నారు. శ్రీ దేవీలాల్ మంత్రివర్గంలోని ఇద్దరు మంత్రులు రాష్ట్రపాలనా యంత్రాంగంలో జనతాదళ్ రాష్ట్రాధ్యక్షుడు, 'దేవిపుత్రుడు' అయిన శ్రీ ఓంప్రకాశ్ చౌటాలా కలుగచేసుకొంటే సహించేది లేదని ముఖ్యమంత్రికి స్పష్టం చేశారు. వారు శ్రీ దేవీలాల్ మరోకొడుకు వ్యవసాయశాఖా మంత్రి శ్రీ రంజిత్ సింగ్ వర్గానికి చెందినవారు కావడం గమనార్హం.

శ్రీ చౌటాలా తమను అవమానపరుస్తున్నారని, ఈ తోక్యం చేసుకోవడం, వేధింపు ఇలాగే కొనసాగితే తాము మంత్రివర్గంనుండి రాజీనామా చేస్తామని వారు హెచ్చరించినట్లు తెలుస్తోంది. అనేకమంది శాసనసభ్యులు, ప్రభుత్వ అధికారులు కూడా ఇదేవిధమైన ఆరోపణలుచేస్తున్నారు. పార్టీ కార్యవర్గసభ్యులకు కూడా ఈ పాట్లు తప్పడంలేదు. ఈ బెదరింపుల కారణంగా పరిశ్రమల మంత్రి శ్రీ కృపా రామ్‌పూనియా రెండురోజుల క్రితం గనులు, భూగర్భశాఖలను తిరిగిపొందగలిగారు.

శ్రీ చౌటాలా ఈ ఆరోపణలను ఖండించారు. ప్రజాప్రతినిధులుగా పనులు జరపడానికి అవసరమైతే మంత్రులను కలవడం జరుగుతోంది తప్ప ముఖ్యమంత్రితో సహా ఎవరిమీద వత్తిడి తేలేదని ఆయన స్పష్టం చేశారు.

అత్యాధునిక ఆస్పత్రి 'అపోలో'

ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 27

హైదరాబాదులోని అపోలో ఆస్పత్రిని త్వరలోనే అత్యంత ఆధునికమైన ఆస్పత్రిగా తీర్చిదిద్దినట్లు అపోలో ఆస్పత్రుల చైర్మన్ డాక్టర్ ప్రతాప్‌రెడ్డి ప్రకటించారు.

న్యూక్లియర్ వైద్యవిభాగం తప్ప అన్ని వైద్యవిభాగాలను ఇందులో నెలకొల్పినట్లు న్యూక్లియర్ వైద్యవిభాగంకూడా త్వరలో ప్రారంభమవుతున్నదని శుక్రవారంనాడు ఆయన విలేకరులకు చెప్పారు.

ప్రపంచంలో ప్రస్తుతంఉన్న అన్ని అత్యుత్తమ వైద్యపరికరాలను ఈ ఆస్పత్రిలో సమకూర్చామని

ఆస్పత్రి ప్రథమ వార్షికోత్సవం జరుగుతున్న సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఆయన చెప్పారు.

అత్యుత్తమ పరికరాలతోపాటు నిపుణులైన వైద్యుల సేవలుకూడా అపోలోలో అందుబాటులో ఉన్నాయని మొత్తం 120 మంది కన్సల్టెంట్ డాక్టర్లు చికిత్సలుచేస్తున్నారని చెప్పారు. ఇంటెన్స్‌వ్‌కేర్‌యూనిట్ నర్సులకు ఆస్ట్రేలియా డాక్టర్లచేత ప్రత్యేక శిక్షణ ఇప్పించామని, సిబ్బందిలోని ప్రతిసభ్యుడు రోగికి సేవచేయడమే ప్రథమ లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.

ఏడాదికాలంలో 60 వేలమందికి చికిత్సచేశారని గుండెకు సంబంధించిన 200 చికిత్సలను జయప్రదంగా చేశారని తెలిపారు. వంద ఆర్థోపెడిక్ ఆపరేషన్లను 70 కిడ్నీ ఆపరేషన్లను జరిపారని 15 వేల మందిని ఆరోగ్య బీమాపథకంలో చేరించారని శ్రీ ప్రతాప్‌రెడ్డి తెలిపారు.

రోగులను ఆకర్షించడంలోనూ, ఆరోగ్యరీత్యాను మద్రాస్‌లో కంటే హైదరాబాదులోని అపోలో ఆస్పత్రి ముందంజలో ఉందని ఆయన చెప్పారు ఆస్పత్రిలో ప్రబలే అంటువ్యాధుల శాతంకూడా అతితక్కువగా ఉందని ఈ విషయంలో దేశంలోనే కాదు ప్రపంచంలోకూడా రికార్డుసాధించిందని ఆయన చెప్పారు.

పురుషులలో నపుంసకత్వానికి చికిత్సచేసేందుకు దేశంలోనే మొదటిసారిగా ఈ ఆస్పత్రిలో చికిత్సా విభాగాన్ని ఏర్పాటుచేశారు.

డాక్టర్ సుధాకర్‌కృష్ణమూర్తి నాయకత్వంలో ఇటీవల రెండున్నర గంటలపాటు ఒకకేసులో జయప్రదంగా చికిత్సజరిపారని ఆయన తెలిపారు.

విలేకరుల సమావేశంలో గుండె ఆపరేషన్ల నిపుణులు, డాక్టర్ సీతారామిరెడ్డి, డాక్టర్ రామారావు, డాక్టర్ శేషగిరిరావు, ఆంధ్రాలజిస్టు డాక్టర్ సుధాకర్ కృష్ణమూర్తి, ఆస్పత్రి వైద్య సర్వీసుల డైరెక్టర్ ఎన్.ఎన్. రెడ్డి, మాట్లాడారు. ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ అనిల్ కామినేని స్వాగతం తెలిపారు.

డాక్టర్ అలాన్‌ఉడ్‌రాక

గుండెకు సంబంధించిన బైపాస్ సర్జరీలుచేయడంలో పేరెన్నికగన్న బ్రిటన్ నిపుణుడు డాక్టర్ అలాన్‌ఉడ్ త్వరలో హైదరాబాదు వస్తున్నారని శ్రీ ప్రతాపరెడ్డి తెలిపారు.

బైపాస్ సర్జరీకోసం విదేశాలకు వెళ్లాలనుకున్నవారికి ఇది మంచి అవకాశమని రెండువారాలపాటు ఆయన అపోలోలో ఈ ఆపరేషన్లు నిర్వహిస్తారని ఆయన చెప్పారు.

సీట్లసర్దుబాటు రాష్ట్రాలస్థాయిలోనే

న్యూఢిల్లీ,ఆగస్టు 27 : రాబోయే సాధారణ ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రతిపక్షాలు చీలకుండా చూడాలని నేషనల్ ఫ్రంట్ విశ్వప్రయత్నం చేస్తోంది.

బి.జె.పి., సి.పి.ఎం.లు పరస్పరం కొట్లాడుకుంటున్నప్పటికీ సాధ్యమైనన్ని ఎక్కువ నియోజక వర్గాల్లో కాంగ్రెస్‌కు ముఖాముఖి పోటీ ఇవ్వాలని ఫ్రంట్ దృఢనిశ్చయంతో ఉంది. ఇటీవల కలకత్తాలో జరిపిన విలేకర్ల సమావేశంలో ఫ్రంట్ చైర్మన్ శ్రీ ఎన్.టి. రామారావు కన్వీనర్ శ్రీ వి.పి.సింగ్ ఇటువంటి అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఫ్రంట్ భాగస్వామ్యపక్షాలను రాష్ట్ర స్థాయిలో ఇతర పార్టీలతో సీట్ల సర్దుబాటు గురించి చర్చలు జరపవలసిందిగా ఇప్పటికే కోరడం జరిగింది.

కొన్ని రాష్ట్రాలలో బలంగా ఉన్న పార్టీలు ఆ రాష్ట్రంలో సీట్ల సర్దుబాటు ఎలా ఉండాలన్న విషయంపై వ్యూహం తయారుచేయడంలో ప్రధాన పాత్ర వహిస్తాయి.

బి.జె.పిని ఒక మతతత్వ పార్టీగా పరగణిస్తారా లేదా అన్న విషయం ఫ్రంట్ స్పష్టంచేయలేదు. అయితే బి.జె.పి. అధ్యక్షుడు శ్రీ లాల్ కృష్ణ అద్వానీ మండి మాత్రం రామజన్మభూమి వివాదాన్ని ఎన్నికల అంశంగా బి.జె.పి. లేవనెత్తదన్న హామీ పొందారు. బి.జె.పి.తో ఎన్నికల విషయమై స్టేట్‌ఫ్రంట్, నేషనల్ ఫ్రంట్‌ల మధ్య విభేదాలున్నాయని శ్రీ వి.పి.సింగ్ అంగీకరించారు. అయితే బి.జె.పి. పట్ల అనుసరించబోయే వైఖరి విషయం స్పష్టం చేయలేదు.

ప్రేమే నేరమౌనే!

కొల్హాపూర్, ఆగస్టు 27

ప్రేమకు హద్దులులేవు. ముఖ్యంగా ఇతరులు ఈ ప్రేమను అంగీకరించనపుడు...!

ఇక్కడకు 30 కిలోమీటర్లదూరంలోని ఇచల్కరాంజి పట్టణానికి చెందిన రాహుల్ అనంత్ గణేశ్వాడి (20) కు అదనపు సెషన్స్‌జడ్జి ఎస్. డి. ధర్మాధికారి శుక్రవారంనాడు యావజ్జీవకారాగారశిక్ష విధించారు. అర్తె అనిల్ జెనీబా(18) అనే తన ప్రియురాలిని హత్య చేసినందుకు ఈ శిక్షను విధించారు.

ఇక్కడకు 35 కిలోమీటర్లదూరంలో షిరాల్ తహసీల్‌లోని జైసింగ్‌పూర్‌లోగల పాలిటెక్నిక్ కళాశాలలో రాహుల్, అర్తె విద్యార్థులని, వారి దీర్ఘపరిచయం ప్రేమగా పరిణమించిందని పోలీసులు తెలిపారు.

అయితే, వారిబంధాన్ని అర్తె తల్లిదండ్రులు అంగీకరించకే వారివివాహం కాదని చెప్పారు. దీంతో క్రుంగిపోయిన రాహుల్ కోసంతో ఒక పదునైన ఆయుధం తీసుకుని అర్తెని కొట్టగా ఆమె మరణించింది. గత సంవత్సరం ఏప్రిల్‌లో ఈ దుర్ఘటన జరిగింది.

నేరం చేసిన తర్వాత ఆమె మృతదేహం ప్రక్కన కూర్చుని ఉన్న రాహుల్‌ను చూసి పోలీసులు వెంటనే అరెస్టుచేశారు.

ప్రభుత్వ ఉత్తర్వుల ఉపసంహరణకై వినతి

న్యూఢిల్లీ,ఆగస్టు 27 : పెక్కు కేంద్ర కార్మిక సంఘాలు ఆగస్ట్ 30న భారత్ బంద్‌కు పిలుపునిచ్చాయని, అందువల్ల బంద్‌రోజున విధులకు హాజరు కావలసిందిగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులపై తీవ్రమైన వత్తిడి తెచ్చే విధంగా జారీ చేసిన ఆదేశాలను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమాఖ్య శనివారం ప్రభుత్వాన్ని అభ్యర్థించింది.

ఈ ఆదేశాల జారీ చేసిన ప్రభుత్వం తమ సిబ్బంది భద్రతను విస్మరించిందని సమాఖ్య ఆరోపించింది. కనుక బంద్ రోజున గైరుహాజరైన ఉద్యోగులను 'స్పెషల్ కాజువల్ లీవ్' వర్తించే విధంగా తాజా ఉత్తర్వులు జారీ చేయాలని సమాఖ్య కోరింది.

రష్డీకి జీవిత భాగస్వామి గుడ్‌బై

లండన్, ఆగస్టు 27 :వివాదాస్పద రచయిత సాల్మన్ రష్డీ ఒంటరి వాడయ్యాడు. ఏడాది క్రితం అమెరికా నవలా రచయిత్రి మెరైనీ విగ్గిన్స్‌తోగల వైవాహిక సంబంధానికి ఆమె గుడ్‌బై చెప్పిందని ఆమె ప్రచురణ కర్తలు శుక్రవారంనాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలియజేసారు.

గత ఫిబ్రవరి నెలలో మాజీ ఇరాన్ నియంత విధించిన శిక్షకు భయపడి రష్డీ ఎవరికీ కనబడకుండా పోలీసు రక్షణలో ఉంటున్నారు. రష్డీ, విగ్గిన్స్ ఇరువురూ నాలుగు వారాల క్రితం విడిపోయారని ఆ ప్రకటన తెలియజేసింది.

రష్డీకి రక్షణను పటిష్టం చేయడం వల్ల తన భర్త ఎక్కడున్నాడో తెలియరాలేదని ఆమె వాపోయింది. వారిరువురూ ఎందుకు విడిపోతున్నారో ఆమె చెప్పలేదు. కాని ఈ మధ్య ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ఫిబ్రవరి నెల నుండి తాము 130 ఇళ్లు మారామని తెలియజేసింది.

రష్డీ వ్రాసిన 'ది శాటనిక్ వర్సెస్' తమ మతంపై దాడిగా ముస్లింలు భావించడంతో ఆయన ప్రాణానికి ముప్పు ఏర్పడింది.

చండీఘర్, ఆగస్టు 26 ప్రస్తుతం అమలులో వున్న జైలు చట్టాలు మూడింటి స్థానంలో ఒక కొత్త చట్టాన్ని తీసుకురావాలని హర్యానా ముఖ్యమంత్రి శ్రీ దేవీలాల్ నేడు అన్నారు. రాష్ట్రంలోని జైళ్లను పునరుద్ధరించే ఉద్దేశంతో ఈ కొత్త చట్టాన్ని తీసుకురావలసిన అవసరం ఉన్నదని ఆయన అన్నారు.

డార్జిలింగ్ నుండి బూటాసింగ్ పోటీ?

న్యూఢిల్లీ, ఆగస్టు 27 : వచ్చే లోక్‌సభ సాధారణ ఎన్నికలలో చాలా మంది కేంద్ర మంత్రులు తమ స్థానాలను (నియోజక వర్గాలు) మార్చుకోవాలనుకుంటున్నారు. ఆ దారిలో కేంద్ర హోంశాఖ మంత్రి శ్రీ బూటాసింగ్ డార్జిలింగ్ నుండి పోటీ చేయాలని ఉబలాటపడుతున్నారు. ఈశాన్య రాష్ట్రాల నుండి పోటీ చేసి లోక్‌సభలో అడుగెట్టాలని శ్రీ బూటాసింగ్ ఆశ. స్వరాష్ట్రమయిన పంజాబ్‌లో ఎప్పుడు ఎన్నికలు జరుగుతాయో అనేది సమాధానం లేని ప్రశ్న. అందుకేనేమో దానిపై ఆశలు వదులుకున్నాడు. ప్రస్తుతం రాజస్థాన్ నుండి ప్రాతినిధ్యంవహిస్తున్న శ్రీ సింగ్‌కి దానిపై ఆసక్తి లేదు.

గూర్కా నాయకుడు శ్రీ సుభాష్ ఘీషింగ్‌కు శ్రీ బూటాసింగ్‌ల మధ్య మంచి సంబంధాలు కొనసాగుతున్నాయి. అయినా శ్రీ బూటాసింగ్ అనుకున్నంత సులభం కాదు ఇక్కడ నెగ్గడం. పేరు ప్రఖ్యాతులున్న మాజీ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకర్ రేకే ఇక్కడ ఓటమి తప్పలేదు. ఈ నియోజక వర్గంలో వున్న ఏడు ప్రాంతాల్లో శ్రీ ఘీషింగ్‌కి మూడు ప్రాంతాల్లోనే పలుకుబడి వుంది. పాపం బూటా...!

ఆయుర్వేద యం.డి. ఫలితాలు

విజయవాడ ఆగస్టు 27 ఆంధ్రప్రదేశ్ వైద్య విశ్వవిద్యాలయంవారి, 1989 జూన్‌లో జరిగిన ఎం.డి. (ఆయుర్వేద) ప్రిలిమినరీ పరీక్షా ఫలితాలు దిగువన ఇస్తున్నాం.

మొత్తం పరీక్షలలో ఉత్తీర్ణులు: 333, 334, 335, 336, 337 338, 341 నుండి 344, 346 నుండి 349

1పేపర్‌లో ఉత్తీర్ణులు (ఆయుర్వేద ఇతిహాస): పార్ట్ (ఎ) (ఆయుర్వేద ఇతిహాస): 339, 340, 345 మరియు 352.

పార్ట్ (బి 1) (మెథడ్ ఆఫ్ రిసెర్చ్): 339, 340, 345, 352, 353, 354.

పార్ట్ (బి 2) (మెడికల్ స్టాటిస్టిక్స్): 339, 340, 345, 350, 351, 352.

పేపర్ 2లో ఉత్తీర్ణులు (శరీర): 345.

పేపర్ 3లో ఉత్తీర్ణులు (ద్రవ్య గుణ రసశాస్త్ర): 339, 340, 345.

పేపర్ 4లో ఉత్తీర్ణులు (నిదాన): 339.

పేపర్ 5లో ఉత్తీర్ణులు (చికిత్స): 339, 340, 345, 352.

విజయవాడ, ఆగస్టు 27 (నవవార్త): శనివారం ఉదయం ఇద్దరు మహిళలు వేరువేరు ప్రదేశాల్లో పట్టుకారి మృతి చెందారు.

మల్లారెడ్డికి 'కొండేపూడి' సాహితీ సత్కారం

గుంటూరు ఆగస్టు 27 :(నవవార్త): అ.ర.సం. జిల్లా శాఖ అధ్యర్యాన ఏర్పాటైన అమరజీవి కొండేపూడి శ్రీనివాసరావు సాహితీ సత్కారాన్ని ఈ ఏడాది సుప్రసిద్ధ అభ్యుదయ కవి, పాత్రికేయులు శ్రీ గజ్జెల మల్లారెడ్డికి ఇవ్వ నిర్ణయించినట్లు అ.ర.సం. రాష్ట్ర శాఖ కార్యదర్శి శ్రీ వెనుగొండ లక్ష్మీనారాయణ శనివారంనాడిక్కడ విలేఖరులకు తెల్పారు.

దశరథరామ్ కుటుంబంపై కత్తి కట్టిన ప్రభుత్వం

మంగళగిరి, ఆగస్టు 27 (నవవార్త): దశరథరామ్ హత్య అనంతరం వారి కుటుంబ సభ్యులు ఇక్కడ సమీపంలో ఉన్న నౌలూరు గ్రామ శివార్లలో పోరంబోకు స్థలంలో ఇల్లు నిర్మించుకొని గత 4సంవత్సరాలుగా కాపురం ఉంటున్నా ఇప్పుడు ప్రభుత్వాధికార్లు ఆ స్థలం ఖాళీచేయుటకు తీవ్రయత్నాలు చేస్తున్నారని ఇది దశరథ్‌రామ్ కుటుంబంపై ప్రభుత్వ కక్ష సాధింపని గుంటూరు ఆర్.డి.ఓ.కి పంపిన పిటిషన్‌లో దళిత మహాసభ కన్వీనర్ శ్రీ శీలం ప్రభుదాస్, పీడిత జన చైతన్య సమితి కార్యవర్గ సభ్యుడు శ్రీ పి. వి. సుబ్బారావు పేర్కొన్నారు.

కట్టుదిట్టంచేసినకాశ్మీర్ సరిహద్దులు

జమ్ము,ఆగస్టు 27 : జమ్ము-కాశ్మీర్‌కి చెందిన పంజాబ్, పాకిస్థాన్ సరిహద్దులను దేశభద్రత దృష్ట్యా మరింత కట్టుదిట్టం చేసారు.

పాకిస్తాన్‌లో శిక్షణ పొందిన కొందరు సంఘ విద్రోహశక్తులు, శిక్కు తీవ్రవాదులు అక్రమంగా రాష్ట్రంలో చొరబడతారనే వార్తలు రావడంతో ప్రభుత్వం ఈ చర్య తీసుకుంది.

జమ్ము-శ్రీనగర్, జమ్ము-వరాన్‌కోట్ జాతీయ రహదారులపై ఉన్న చెక్‌పోస్టులకు వచ్చేపోయే వాహనాలను నిశితంగా చూడాలని జమ్ము విభాగం డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ పోలీస్ శ్రీ గోపాల్‌శర్మ పత్రికల వారికి తెలిపారు.

దుర్మార్గులను, ఉగ్రవాదులను కనిపెట్టడానికి తమ శాఖ రేయింబవళ్లు కృషిచేస్తోందని, ఉగ్రవాదుల చెదిరింపులను, ఎదుర్కొనడానికి ప్రభుత్వం పోలీసు వ్యవస్థని ఆధునీకరిస్తోందని ఆయన అన్నారు.

ఆధునికమైన ఆయుధాలతోపాటు పోలీసులకు అత్యాధునికమైన ప్రసార సాధనాలను కూడా సమకూర్చడం జరిగిందని, దీనివల్ల పోలీసులు సమర్థవంతంగా పనిచేయగలుగుతారని ఆయన అన్నారు.

6గురు సభ్యులుగల సిక్కు ఉగ్రవాదుల ముఠా, ఇద్దరు పాకిస్తాన్‌లో శిక్షణ పొందిన కాశ్మీర్ విద్రోహశక్తులు రాష్ట్రంలో ప్రవేశించారనే వార్తలపై తాము పరిశోధనలు జరుపుతున్నామని, ఇటీవల జమ్ములో జరిగిన అల్లర్లతో సంబంధంగల సిక్కు యువకుల్ని విచారించడంతో కొంతవరకు ఉగ్రవాదుల సమాచారం అందిందని ఆయన అన్నారు.

ఐక్యత విచ్ఛిన్నకులే దేశాన్ని రక్షిస్తారా

న్యూఢిల్లీ, ఆగస్టు 27 : దేశ ఐక్యత, సమగ్రతలకే ముప్పుగా తయారైనవారే భారత్ బచావో బంద్‌కు పిలుపివ్వటం విడ్డూరంగా వున్నదని విద్యుత్ శాఖ స్టేట్ మంత్రి శ్రీ కల్పనాథ్‌రాయ్ నేడిక్కడ అన్నారు.

ఆగస్ట్ 30న భారత్ బంద్‌కు పిలుపిచ్చిన ప్రతిపక్షాల కూటమి ఫ్యూడల్ మతతత్వ, అభివృద్ధి, జాతీయ వ్యతిరేక వాదులకు ప్రాతినిధ్యం వహిస్తున్నాయని ఆయన విమర్శించారు.

పంజాబ్, అస్సాం, జమ్ము, కాశ్మీర్, గూర్ఖాలాండ్, శ్రీలంక, భారత్- చైనా సంబంధాల వంటి జాతీయ సమస్యలపై గత ఐదేళ్లుగా రాజీవ్‌గాంధీ ప్రభుత్వంతో ప్రతిపక్షాల సహాయ నిరాకరణ వైఖరిని అనుసరించాయని శ్రీ రాయ్ అన్నారు. ప్రతిదాంట్లో నలుసులను వెతకటం ప్రారంభించాయని ఆయన అన్నారు.

రాజ్యాంగం ప్రకారం ఎన్నికలు జరుగుతాయని ప్రధానమంత్రి ఇప్పటికే స్పష్టం చేసి వున్నారని ఆయన అన్నారు. ఏరైన పంథాలో వరు నడుస్తున్నారు, ఎప్పుడు పంథాలో ఎవరున్నారనే అంశాన్ని నిర్ణయించేందుకు ప్రజలకు కొద్ది నెలల వ్యవధి వున్నందున అంత వరకు ప్రతిక్షాలు ఆగలేక పోవటం విడ్డూరంగా వున్నదన్నారు.

బంద్‌ను విస్మరించండి

బంద్‌ను బహిష్కరించాని ప్రజలకు కేంద్ర వ్యవసాయ శాఖమంత్రి శ్రీ భజన్‌లాల్ ఈరోజు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

హర్యానాలోని గురుగామ్ వద్ద పెద్ద బహిరంగ సభలో మాట్లాడుతూ బంద్ వల్ల జాతీయ ప్రయోజనాలకు లాభం చేకూరదని ఆయన అన్నారు.

కాశ్మీర్ ప్రెస్‌బిల్లు పరిశీలన వాయిదా

శ్రీనగర్,ఆగస్టు 27 వివాదాస్పదమైన కాశ్మీర్ ప్రెస్‌బిల్లుపై పరిశీలనను జమ్ము, కాశ్మీర్ శాసన మండలి చైర్మన్ శ్రీ హాకిం బాలి బుల్లా వాయిదా వేశారు.

భారత ప్రభుత్వం

ప్లానింగ్ కమీషన్-

నేషనల్ ఇన్‌ఫార్మేటిక్స్‌సెంటర్, హెడ్‌క్వార్టర్స్
A.బ్లాక్, సి.జి.ఓ కాంప్లెక్స్
లోడీ రోడ్, న్యూఢిల్లీ-110003

సవరణ

వివిధస్థాయిలోగల కంప్యూటర్ ప్రొఫెషనల్ ఉద్యోగాలకు దరఖాస్తులు కోరుతూ 19-8-89నాడు ఈ దినపత్రికలో అడ్వర్‌టైజ్‌మెంట్ నం. 89/SW/01 (davp 89/ 519) ప్రచురించబడింది.

దీనికి సంబంధించి దరఖాస్తులు అందుకొను ఆఖరు తేదీని 1989 ఆగస్టు 31నుండి 1989 సెప్టెంబర్ 15వ తేదికి పొడిగించబడింది.

davp 89/605.

భారత ప్రభుత్వం

ప్లానింగ్ కమీషన్

నేషనల్ ఇన్‌ఫార్మేటిక్స్‌సెంటర్, హెడ్‌క్వార్టర్స్
A.బ్లాక్, కేంద్రీయ కార్యాలయ పరిసర్,
లోడీ రోడ్, న్యూఢిల్లీ-110003

సవరణ

వివిధ స్థాయిలలోగల కంప్యూటర్ ప్రొఫెషనల్స్ యొక్క రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి యీ దిన పత్రికలో 7-8-89నాడు అడ్వర్టైజ్‌మెంట్ నం. davp 89/489 ప్రచురించబడింది.

ధరఖాస్తులు అందుకొనే ఆఖరుతేదీని 1989 ఆగస్టు 31నకు బదులు 1989 సెప్టెంబరు 15 వాటివరకు పొడిగించబడింది. ఇతర విషయాలలో మార్పులులేవు.

davp 89/606.

గ్రామపంచాయితీ కార్యాలయము, వీరవాసరం

ఠి.క.నం.200/89, తేది 25-8-89

టెండర్లు ప్రకటన

పశ్చిమగోదావరి జిల్లా, వీరవాసరం మండలములోని వీరవాసరం గ్రామ పంచాయితీలో ఈ క్రింది షెడ్యూలులో తెలిపిన పనులు చేయుటకు మరియు కావలసిన సామాన్లు సప్లయి చేయుటకుగాను ది. 7-9-1989 సం.రం. తేదీ సాయంత్రము 4 గం.ల వరకు సీల్డు వేసిన టెండర్లు సదరు కార్యాలయములో కార్యనిర్వహణాధికారి వారిచేగాని వారి అనుమతి పొందిన మరియొకరిచేగాని స్వీకరింపబడును. సదరు టెండర్లు అదేరోజు సాయంత్రము గం. 4-30 వి.లకు తెరువబడును.

షరా:యితర వివరములు కార్యాలయపు పనివేళలలో అడిగి తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు

సీ. నెం.	వివరములు	ఎస్టిమేటు మొత్తం	చెల్లించవలసిన దరావత్తు
		రు.	రు.
1.	స్పెషల్ రిపేరు టు వీరవాసరం గ్రామపంచాయితీ స్టోరురూము	10,000	250
2.	గ్రావిలింగు రోడ్డు ఆర్&బి రోడ్డు టు ఆర్&బి రోడ్డు (వయా) వాటురవర్కు	18,000	450
3.	1989-90 సం.నకు మీనియల్ సిబ్బందికి దుస్తులు సరఫరాచేయుటకు	-	100
4.	1989-90 సం.నకు మీనియల్ సిబ్బందికి పాదరక్షలు సరఫరాచేయుటకు	-	25

(సం.) పంతం సూర్యారావు,
కార్యనిర్వహణాధికారి.

దక్షిణమధ్యరైల్వే

ప్రకటన

మచిలీపట్నం, కావలి మరియు గొల్లప్రోలు రైల్వే స్టేషన్ల వద్ద యీ దిగువ చూపిన లైసెన్స్ ఫీజుపై స్టాలుఫారం కంట్రాక్టు పొందుటకు షెడ్యూలు కులములు/ షెడ్యూలు తెగలకు సంబంధించిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. లైసెన్స్ ఫీజుతోపాటు, లైసెన్స్ పొందగలవారు సెక్యూరిటి డిపాజిట్‌ను కూడా చెల్లించవలెను. షెడ్యూలు కులములు మరియు షెడ్యూలు తెగలకు చెందని యితరుల నుండి స్వీకరించిన దరఖాస్తులు పరిశీలింపబడవు.

వ. నెం.	స్టేషను పేరు	సాలుసరి లైసెన్స్‌ఫీజు రు.	సెక్యూరిటి డిపాజిట్ రు.
1.	మచిలీపట్నం	3700	1850
2.	కావలి	4924	2462
3.	గొల్లప్రోలు	826	413

దరఖాస్తులలో ఈ దిగువ సమ

ఫాలో ఆన్ దిశలో ఇంగ్లండ్

లండన్, ఆగస్టు 27 : ఇంగ్లండ్ - ఆస్ట్రేలియా జట్ల మధ్య ఓవల్‌లో జరుగుతున్న ఆరవ ఆఖరి క్రికెట్ టెస్ట్‌లో మూడవరోజు వర్షం వల్ల ఆటను నిలిపివేసే సమయానికి ఇంగ్లండ్ జట్టు తమ మొదటి ఇన్నింగ్స్‌లో 6 వికెట్ల నష్టానికి 124 పరుగులు మాత్రమే సాధించి 'ఫాలో ఆన్' ప్రమాదంలో చిక్కుకొంది. ఈ సీరీస్‌లో వేలవంగా ఆడుతున్న ఇంగ్లండ్ జట్టు శనివారంనాడు బ్యాటింగ్‌లో మరొక పర్యాయం ఘోరంగా విఫలమైంది.

ఆల్డర్‌మన్

ఇంగ్లండ్ జట్టుకు 'సింహ స్వప్నం'లా పరిణమించిన టెర్రీ ఆల్డర్‌మన్ బౌలింగ్‌లో ఇంగ్లండ్ మరోసారి కుప్పకూలి దయనీయమైన స్థితిలో వుంది. ఫాలో ఆన్ తప్పించుకోవాలంటే ఇంగ్లండ్ ఇంకా145 పరుగులు చేయవలసి ఉంది. నాలుగు వికెట్లు మాత్రమే మిగిలి వున్నాయి.

ఆల్డర్‌మన్ అతి తక్కువ వ్యవధిలో కీలకమైన 3 వికెట్లు పడగొట్టడంతో ఇంగ్లండ్‌కు కష్టాలు ప్రారంభమయ్యాయి. డేవిడ్ కేపల్ - 4, జాక్ రస్సెల్ - 12, స్టీఫెన్‌సన్ 25 పరుగులకు ఆల్డర్‌మన్ బౌలింగ్‌లో బోల్తాయ్యారు. ఆట నిలిపివేసే సమయానికి కెప్టెన్ డేవిడ్ గోవర్ 43 పరుగులతోనూ, ఫ్రంగిల్ 6 పరుగులతోనూ ఆడుతున్నారు. ఈ సీరీస్‌లో ఆల్డర్‌మన్‌కు ఇప్పటి వరకు 38 వికెట్లు లభించాయి.

స్కోరు వివరాలు :- ఆస్ట్రేలియా (మొదటి ఇన్నింగ్స్) : 468, ఇంగ్లండ్ (మొదటి ఇన్నింగ్స్) : జాన్ స్టీఫెన్‌సన్ - 25, గ్రాహంగూచ్ - 0, ఆర్థర్‌టన్ - 12, రాబిన్‌స్మిత్ - 11, డేవిడ్ గోవర్ (నాటౌట్) - 43, డేవిడ్ కేపల్ - 4, జాక్ రస్సెల్ - 12, డెరిక్ ఫ్రింగిల్ (నాటౌట్) - 6, అదనపు పరుగులు - 11.

మొత్తం స్కోరు : 124 (6 వికెట్లకు), వికెట్ల పతనం : 1-0, 2-28, 3-47, 4-80, 5-84, 6-98.

బౌలింగ్ విశ్లేషణ : ఆల్డర్‌మన్ 14-2-34-4, జేఫ్‌లాసన్ 15-3-50-1, మార్క్ హ్యూస్ 9-2-37-1

ఫైనల్స్‌లో శాంచెజ్

టోరంటో, ఆగస్టు 27 : ఇక్కడ జరుగుతున్న ప్లేయర్స్ ఛాలెంజ్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలలో ఫ్రెంచ్ ఓపెన్ విజేత అరంటా శాంచెజ్ ఫైనల్స్‌లో ప్రవేశించింది. శనివారం జరిగిన సెమీఫైనల్స్‌లో శాంచెజ్ 3-6, 7-5, 6-3 స్కోరుతో అర్జెంటైనాకు చెందిన గాబ్రియేలా సబాటినిపై అద్భుత విజయం సాధించింది.

సబాటిని, శాంచెజ్‌లు ఇంతవరకు ఎనిమిది పర్యాయాలు తలపడగా అరంటా శాంచెజ్ గెలుపొందటం ఇదే ప్రథమం. గతంలో 7 మ్యాచ్‌లలో సబాటిని శాంచెజ్‌పై విజయం సాధించింది ఫైనల్స్‌లో మార్టినా నవ్రతిలోవా - అరంటా శాంచెజ్‌లు తలపడతారు.

కార్పోవ్ విజయం

స్కెల్ఫ్‌టే (స్వీడన్), ఆగస్టు 27 : ఇక్కడ జరుగుతున్న చెస్ వరల్డ్ కప్ పోటీలలో శనివారం జరిగిన 10 వ రౌండ్‌లో మాజీ ప్రపంచ విజేత అనటోలీ కార్పోవ్ యుగోస్లావియాకు చెందిన ప్రెడ్రాగ్ నికోలిక్‌ను ఓడించారు. 10 వ రౌండ్ ముగిసే సరికి అనటోలీ కార్పోవ్, ప్రస్తుత ప్రపంచ విజేత గారీ కాస్పరోవ్ 605 పాయింట్లతో అగ్ర స్థానంలో వున్నారు.

నేటినుండియు.ఎస్ ఓపెన్ టెన్నిస్

న్యూయార్క్, ఆగస్టు 27: ప్రతిష్టాకరమైన యు. ఎస్. ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ సోమవారం ఇక్కడ ప్రారంభమవుతోంది. వివిధ దేశాలకు చెందిన అగ్రశ్రేణి టెన్నిస్ క్రీడాకారులు ఈ టోర్నమెంట్‌లో పాలు పంచుకుంటున్నారు.

ప్రపంచ నంబర్ వన్ క్రీడాకారులు ఇవాన్ లెండిల్, స్టెఫీగ్రాఫ్‌లకు అగ్రతాంబూలం లభించింది. గత 18 సంవత్సరాలుగా ఈ టోర్నమెంట్‌లో పాల్గొంటున్న క్రిస్ ఎవర్ట్, జిమ్మీ కానర్స్‌లకు ఈసారి కూడా సీడెడ్ క్రీడాకారులుగా గుర్తింపు లభించటం విశేషం.

ఇవాన్ లెండిల్ ఈ టోర్నమెంట్‌లో ఇప్పటివరకు వరుసగా ఏడు పర్యాయాలు ఫైనల్స్‌కు చేరి 3 సార్లు టైటిల్ సాధించాడు. ఈసారికూడా లెండిల్ ఫైనల్స్‌కు చేరుకోగల్గితే 1918 నుండి 1925 వరకు వరుసగా ఎనిమిది సార్లు ఫైనల్స్‌కు చేరుకున్న బిల్ టిల్డన్ రికార్డును సమంచేసే అవకాశం వుంది.

పురుషుల సింగిల్స్‌లో ఇవాన్ లెండిల్, బెకర్, ఎడ్‌బర్గ్‌ల మధ్య, మహిళల విభాగంలో స్టెఫీగ్రాఫ్, మార్టినా, సబాటినిల మధ్య ప్రధాన పోటీ వుండవచ్చునని భావిస్తున్నారు.

ఈ టోర్నమెంట్‌లో సీడింగ్ పొందినన పురుషులు: ఇవాన్ లెండిల్ (చెకోస్లవేకియా), బోరిస్ బెకర్ (పశ్చిమ జర్మనీ), స్టెఫాన్ ఎడ్‌బర్గ్ (స్వీడన్), జాన్ మెకన్రో (అమెరికా), మార్స్ విలాండర్ (స్వీడన్), ఆండ్రూ అగస్సీ (అమెరికా), మైకేల్ చాంగ్ (అమెరికా), బ్రాడ్ గిల్బర్ట్ (అమెరికా), టిమ్ మయోటి (అమెరికా), ఆల్బెర్టో మాన్సిని (అర్జెంటైనా), జే బెర్జర్ (అమెరికా), ఎమిలియో శాంచెజ్ (స్పెయిన్), జిమ్మీ కానర్స్ (అమెరికా), క్రిక్ స్టీన్, ఆరాన్ క్రిక్‌స్టీన్, ఆండ్రూ చెస్నోకోవ్.

మహిళలు: స్టెఫీగ్రాఫ్ (పశ్చిమ జర్మనీ), మార్టినా (అమెరికా), సబాటిని (అర్జెంటైనా), క్రిస్ ఎవర్ట్, జినాగారిసన్ (అమెరికా), అరంటా శాంచెజ్ (స్పెయిన్), మాన్యుయేలా మలీవా (బల్గేరియా), పౌలీనాసుకోవా (చెకోస్లవేకియా), పామ్ షివర్ (అమెరికా), మేరీటోయ్ ఫెర్నాండెజ్ (అమెరికా), జనా నొవాట్నా (చెకోస్లవేకియా), మోనికా సెల్స్ (యుగోస్లేవియా), నటాలియా జ్వెరేవా (రష్యా), కాటరినా మలీవా (బల్గేరియా), మార్టినెక్ (స్పెయిన్), హానామాండ్లికోవా (ఆస్ట్రేలియా).

పోలీసు వలలో నకిలీ నక్సల్స్

కాకినాడ, ఆగస్టు 27 : తూర్పు గోదావరి జిల్లాలో పోలీసు సూపరింటెండెంట్ డాక్టర్ డి.టి. నాయుక్ ఆదేశాల మేరకు సబ్‌డివిజనల్ పోలీసు అధికారి శ్రీ ఎ. రవిచంద్ర, రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ బి. రంగారావు తమ సిబ్బందితో వెళ్లి వానపల్లి సుబ్రమణ్యం (20), అడబాల వెంకట్రావు (36) లను అచ్యుతపురత్రయం బ్రిడ్జి వద్ద అరెస్టు చేశారు.

వారివద్ద నుండి భూస్వాములను బెదిరిస్తూ వ్రాసిన లేఖలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

వారిద్దరినీ జుడిషియల్ నిర్బంధానికి పంపడం జరిగింది.

గతనెల రోజుల నుండి భూస్వాములు శ్రీ కొంతల సుబ్బారావు, శ్రీ చావల గంగాధరరావు, శ్రీ చిలుకూరి దొరయ్యచౌదరి లకు నక్సలైట్ల పేరిట లేఖలు వస్తున్నాయనీ, లక్ష నుండి 5 లక్షల రూపాయలవరకు వారు ఆ లేఖల ద్వారా డిమాండ్ చేస్తున్నారనీ పోలీసులు చెప్పారు. ఫలానా తేదీన, ఫలానా సమయంలో అచ్యుతపురత్రయం బ్రిడ్జి సమీపంలో తాము డిమాండ్ చేసిన ధనం వుంచాలని ఒక లేఖలో సూచనలిచ్చారు. ధనం వుంచకపోతే తీవ్రపరిణామాలను ఎదుర్కోవలసి వుంటుందని కూడా వారు హెచ్చరించారు.

తమిళనాడులో మూడురోజులు విద్యా సంస్థల మూసివేత

మద్రాసు, ఆగస్టు 27: తమిళనాడులో సోమవారం నుంచి మూడు రోజులపాటు పాఠశాలలు, కళాశాలలు మూసి వేస్తారు.

ఈనెల 30న ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన భారత్ బంద్‌కు నిరసనగా పాఠశాల, కళాశాల విద్యార్థులు సోమవారం జరుపతలపెట్టిన ప్రదర్శన దృష్ట్యా ఈ నెలవు ప్రకటించినట్లు అధికార ప్రకటన తెలిపింది. శాంతి భద్రతల పరిస్థితి సమీక్షించేందుకు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకొన్నారు.

అప్పులన్నీ రాజీవ్ తప్పులచలవే

మద్రాసు, ఆగస్టు 27 : కేంద్రం తప్పుడు విధానాలవలన స్వదేశీ, విదేశీ రుణాలకు గురయి దేశం ఆర్థికంగా నాశనమయిందని జనతాదల్ అధ్యక్షుడు శ్రీ వి.పి. సింగ్ ఆరోపించారు. శనివారం రాత్రి ఇక్కడ జరిగిన ఒక ర్యాలీలో ఆయన ప్రసంగించారు.

శ్రీలంక సమస్య, నేపాల్ వ్యవహారంలో సరైన విధానాలు అనుసరించకపోవడంతోనే దేశం అప్పులపాలైందని శ్రీ సింగ్ విమర్శించారు. ఈ వ్యవహారాలవల్ల దేశం రెండు లక్షల కోట్ల స్వదేశీ అప్పు, లక్ష కోట్ల విదేశీ రుణాల పాలయినట్లు ఆయన పేర్కొన్నారు. అధిక రుణ భారం వల్ల ద్రవ్యోల్బణం రేటు పెరుగుతుందని అది ప్రజల కొనుగోలు శక్తిని దెబ్బతీస్తుందని శ్రీ సింగ్ పేర్కొన్నారు. అంతేకాక, నిరుద్యోగం, ఇతర సమస్యలకు దారితీస్తున్నదని ఆయన అన్నారు. "ఇదే ఐదేళ్ల పదవీ కాలంలో శ్రీ రాజీవ్ సాధించింది" అని ఆయన విమర్శించారు.

ఎన్నికలముందు అన్ని ప్రతిపక్ష రాష్ట్ర ప్రభుత్వాల సుస్థిరతను దెబ్బతీసేందుకు కేంద్రం కుట్ర చేస్తున్నదని శ్రీ వి.పి.సింగ్ ఆరోపించారు. కాంగ్రేసేతర రాష్ట్రాలలో శాంత భద్రతల సమస్యలను సృష్టించి, వాటిని రద్దు చేయాలని కేంద్రం పథకం వేసిందని ఆయన అన్నారు. ఆంధ్రాలో నక్సలైట్లను ప్రోత్సహించడం, తమిళనాడులో బంద్ సందర్భంగా హింసాత్మక చర్యలకు పాల్పడడానికి, హర్యానాలో ఎమ్మెల్యేలను కొనడానికి అది చూస్తున్నదని ఆయన ఆరోపించారు. ప్రజలే కాంగ్రెస్ (ఐ)కి తగిన సమాధానం ఇవ్వాలని శ్రీ సింగ్ కోరారు. తమలో భిన్నాభిప్రాయాలు ఉన్నా, దేశ సమగ్రత, ఐక్యత, రక్షణ కోసం ప్రతిపక్షాలన్నీ కలిసికట్టుగా ముందుకు వస్తున్నాయని ఆయన తెలిపారు.

బోఫోర్స్ తుపాకుల వ్యవహారంలో వాస్తవాలను ప్రజలకు తెలియకుండా తొక్కిపెట్టిన శ్రీ రాజీవ్ పాలించే నైతిక హక్కు కోల్పోయాలరని దళ్ అధ్యక్షుడు విమర్శించారు. అలాగే స్వర్గీయ శ్రీమతి ఇందిర హత్యపై ధక్కర్ నివేదికను కూడా ప్రజలకు పూర్తిగా తెలియనివ్వలేదని ఆయన అన్నారు. నివేదికలో పదవంతు మాత్రమే బయట పెట్టారని, మొత్తం నివేదికను బయట పెట్టాలని శ్రీ సింగ్ డిమాండ్ చేశారు. కమిషన్ పేర్కొన్న 'మరొక వ్యక్తి' ఎవరో తెలుసుకునే హక్కు ప్రజలకు ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రతిపక్ష నాయకులను దేశద్రోహులని ప్రధాని తమ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో పేర్కొనడం పట్ల ఆయన తీవ్ర అభ్యంతరం తెలిపారు. ఇలా అనడం ద్వారా శ్రీ గాంధీ దేశ గౌరవాన్ని, ప్రజాస్వామ్య వాదులని కించపరిచారని ఆయన అన్నారు. ప్రతిపక్షాలను భరించడమే కాక, గౌరవించడం కూడా ప్రజాస్వామ్య లక్షణమని శ్రీ సింగ్ పేర్కొన్నారు.

చెన్నారెడ్డి విమర్శ

(1వ పేజీ తరువాయి)

క్షుడు శ్రీ పి. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీని అసభ్య పదజాలంతో మాట్లాడిన శ్రీ ఎన్.టి.ఆర్.కు వ్యతిరేకంగా వచ్చే నెల 18వ తేదీన జంటనగరాలలో విద్యార్థుల ప్రదర్శనను నిర్వహిస్తున్నారని, ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీని ఎవరైనా అసభ్య పదజాలంతో మాట్లాడితే ఘోరావో చేస్తామని అన్నారు.

గత కొద్ది నెలలుగా కాంగ్రెస్ (ఐ) పార్టీ చేపట్టిన ఉద్యమాలకు జాతీయ విద్యార్థి సంఘం రాష్ట్ర శాఖ సహకరిస్తూ వస్తున్నదన్నారు.

రాష్ట్ర యువజన కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ పి. సుధీర్‌కుమార్ మాట్లాడుతూ ఎన్.ఎస్.యు.ఐ. తలపెట్టిన విద్యార్థుల ర్యాలీకి సహకరిస్తామన్నారు.

ఎన్.ఎస్.యు.ఐ. రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ పి.ఎల్. శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల ఊరేగింపును విజయవంతం చేయడానికి తమలో గల విభేదాలను మరిచి కృషి చేస్తామని అన్నారు. ఎన్.ఎస్.యు.ఐ. నాయకులు శ్రీ ఉపేంద్ర రెడ్డి, శ్రీ మంజుకుమార్ ప్రభృతులు మాట్లాడారు.

దేశాన్ని తాకట్టుపెడుతున్న రాజీవ్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 27 : దేశ రాజకీయాలను భ్రష్టు పట్టించి, దేశాన్ని పరాయి దేశాలకు తాకట్టు పెడుతున్న రాజీవ్‌గాంధీ ప్రభుత్వాన్ని గద్దె దించేంతవరకు ప్రజలు విశ్రమించకూడదని శనివారం, కర్నూల్ ఎస్.టి.బి.సి. కళాశాల గ్రౌండ్స్‌లో జరిగిన బ్రహ్మాండమైన సభనుద్దేశించి ప్రతిపక్షాల నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు. దేశంలో అధికారంలో వున్న కాంగ్రెసేతర ప్రభుత్వాలను కూలద్రోసేందుకు కేంద్రం కుట్రలు పన్నుతోందని, ప్రజలు అప్రమత్తులై ఈ కుట్రల్ని భగ్నం చేయాలని ప్రతిపక్షాల నాయకులు ఉద్బోధించారు.

ఈ సందర్భంగా బి. జె. పి. రాష్ట్ర శాఖ అధ్యక్షుడు శ్రీ ఎం. వెంకయ్యనాయుడు మాట్లాడుతూ ప్రపంచంలోకెల్లా పెద్ద అవినీతిపరుడు రాజీవ్‌గాంధీ అని, ఈయనకు పలు కుంభకోణాలతో సంబంధం వుందని అన్నారు. ఓ. ఎన్. జి. సి., బోఫోర్స్, స్విస్ బ్యాంక్ లాంటి పలుకాల కుంభకోణాలతో సంబంధం వున్న రాజీవ్‌గాంధీ దేశ ప్రధానిగా వుండటం దౌర్భాగ్యమని ఆయన అన్నారు.

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో రాజీవ్ ఓడిపోతే ఇక ఆ పార్టీకి దిక్కులేదని తమకు ఎన్. టి. ఆర్., వాజ్‌పాయ్, వి. పి. సింగ్, దేవీలాల్ వంటి ప్రముఖులున్నారని శ్రీ నాయుడు పేర్కొన్నారు. శ్రీ రాజీవ్ కేంద్ర మంత్రివర్గాన్ని చాలాసార్లు మార్చారని, పార్లమెంటును భజన మండలిగా తయారుచేశారని శ్రీ నాయుడు విమర్శించారు. అవినీతి మయమైన కాంగ్రెస్ (ఐ) ప్రభుత్వాన్ని వోడించే బృహత్తర కార్యక్రమాన్ని ప్రతిపక్షాలు తమ భుజస్కంధాలపై వేసుకొని పార్లమెంటులో తమ సభ్యత్వాలకు రాజీనామా చేసి ప్రజా పార్లమెంటులో కొచ్చారని, వీరిని దీవించి, కంకణబద్ధుల్ని చేయాల్సిన కర్తవ్యం ప్రజానీకంపై వుందని, శ్రీ వెంకయ్య నాయుడు వ్యాఖ్యానించారు.

లోక్‌సభకు రాజీనామా చేసిన జనతాదల్ నాయకుడు శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి మాట్లాడుతూ, శ్రీ రాజీవ్ గాంధీ దేశాన్ని తాకట్టు పెట్టేందుకు కూడా వెనుకాడడని, దేశ భద్రత, దేశ సార్వభౌమత్వానికి భంగం కలిగించే చర్యలకు పాల్పడుతున్నాడని ఆయన ఆరోపించారు.

ఫిలిప్పీన్స్ రాజు మార్కోస్‌కన్నా అవినీతిపరుడు మన రాజీవ్ అని ఆయన వ్యంగ్యంగా అన్నారు.

పాపులర్ ఘామార్టు
గ్రూపు సంస్థలు
రాయితీగావున్న జోళ్ళు కొనండి
ఉచిత లాటరీ కూపన్ పొందండి
50 టెలివిజన్ల బహుమతులు
లాటరీ డ్రా లో T.V. పొందండి

సోమవారం 28-8-89

ఉదయం

7-00 ఉదయం ప్రసారాలు
9-00 శాలస్కూల్
12-45 యు.జి.సి. కార్యక్రమాలు

మధ్యాహ్నం

1-45 మధ్యాహ్న ప్రసారాలు
4-00 యు.జి.సి. కార్యక్రమాలు

సాయంత్రం

5-35 ఎ.హెచ్.ఆంజనీ కూచిపూడి నృత్యం
6-00 పంపాజుతిరాత్ ఎండెలవ్య పద్య
6-30 పరివోజన విద్యా కార్యక్రమం 'శాంతి పోరాటం'
6-45 వ్యవసాయదారుల కార్యక్రమం
7-00 చెప్పో ఇండియా
7-30 తెలుగులో వార్తలు
7-45 ఒక్క క్షణం ఆగండి-1వ భాగం
8-10 చిత్రమాల

జాతీయ కార్యక్రమాలు

8-40 సమాచార్
9-00 లోక్ లోక్‌కి బాత్
9-30 ఆంగ్లంలో వార్తలు
9-50 ఎడ్యుకేటింగ్ వెన్నా
10-20 జాతీయ సంగీత కార్యక్రమం
10-50 నైవేలీ ఫుల్ ఫీల్స్ ది ప్రామిస్-నైవేలీ లిగ్నైట్ సంస్థపై డాక్యుమెంటరీ

ఆకాశవాణి 28-8-89 సోమవారం

ఉదయం

6-10 భక్తిరంజని
7-00 సూక్తిసుధ
7-15 రమణియ
8-30 శ్రీ ఎం.వెంకటరాజు, శ్రీ మల్లి భూర్జునుడు: నాదస్వరం
11-40 ఉన్నత పాఠశాలలకి

మధ్యాహ్నం

12-05 శ్రీ చల్లాది సూరిబాబు: గాత్రకచేరి
12-40 శ్రీ వి.నాగరత్నం. వీణ

సాయంత్రం

5-30 యువవాణి
6-25 పల్లె సీమలు
7-15 పంట సీమలు
8-00 వీధినాటకం: శ్రీ డి.నాగభూషణం బృందం
8-15 హిందీ కార్యక్రమం
9-15 సంస్కృత పరిచయం
9-30 లలిత సంగీతం: శ్రీ సిహెచ్ గోపాలకృష్ణమూర్తి
9-45 వెలుగులు
10-00 శ్రీ పి.సూర్యారావు: గాత్రకచేరి